జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | శుక్రవారం, 02 మే 2025 | సంపుటి: 18 | సంచిక: 55 | పేజీలు: 12 | వెల: రూ.5

RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , వైశాఖ మాసము , ఉత్తరాయణము ,వసంత రుతువు , సూర్యోదయం : 05:57 AM , సూర్యాస్తమయం : 06:35 PM. దిన ఆనందాది యోగము : పద్మ యోగము , ఫలితము: ఐశ్వర్య ప్రాప్తి

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## కేంద్ర ఎన్నికల సంఘం కీలక నిర్ణయం

**జనన, మరణ ధ్రువీకరణ రికార్డులతో ఓటర్ అనుసంధానం**

న్యూఢిల్లీ,మే1(ప్రజాజ్యోతి): ఓటర్ల జాబితాను నవీకరించేందుకు కేంద్ర ఎన్నికల సంఘం కీలక నిర్ణయం తీసుకుంది. ఓటర్ల జాబితాను జనన, మరణ ధ్రువీకరణ రికార్డులతో అనుసంధానం

మిగతా1 2లో..

## కేటీఆర్‌కు లండన్ ఆహ్వానం

**ఆక్స్‌ఫర్డ్ ఇండియా ఫోరమ్ నుంచి పిలుపు**

హైదరాబాద్,మే1(ప్రజాజ్యోతి): బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.తారక రామారావు మరో ప్రతిష్టాత్మక సమావేశానికి హాజరుకానున్నారు. జూన్ 20, 21 తేదీల్లో ఇంగ్లాండ్‌లో జరిగే ఆక్స్‌ఫర్డ్ ఇండియా ఫోరమ్ సదస్సుకు ముఖ్యవక్తగా పిలుస్తూ ఆ సంస్థ ప్రత్యేకంగా కేటీఆర్‌ను ఆహ్వానించింది. 'భారత అభివృద్ధికి అత్యాధునిక సాంకేతికతలు' అనే థీమ్‌తో

మిగతా 2లో..

# కులగణనలో తెలంగాణ రోల్ మోడల్

## మా అనుభవాన్ని ఉపయోగించుకోండి

- మేం అనేక రకాలుగా కసరత్తు చేసి అనుభవం పొందాం
- రాహుల్ డిమాండ్‌కు కేంద్రం తలొగ్గక తప్పలేదు
- రాష్ట్రం యూనిట్‌గా కులగణన చేపట్టాలి
- పలు రకాల కమిటీలు వేసి స్పష్టంగా ముందుకు వెళ్లాలి
- ఏడాది కాలపరిమితిలో గణనను పూర్తి చేయాలి
- మీడియా సమావేశంలో కేంద్రానికి సీఎం రేవంత్ సూచనలు

**కులగణనలో తెలంగాణ రోల్ మోడల్‌గా నిలిచిందని, రాహుల్ డిమాండ్‌కు కేంద్రం తలొగ్గక తప్పలేదని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. రాహుల్ గాంధీ మార్గనిర్దేశర ప్రకారం, తెలంగాణలో కుల గణనను సక్రమంగా నిర్వహించి, దేశానికి ఒక మోడల్‌గా నిలిపింది. గురువారం సిఎం మీడియాతో మాట్లాడారు. కేశవరావు, మధుయాష్కీలు కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రాన్ని యూనిట్‌గా కుల గణన చేయడం అత్యంత అవసరం అని చెప్పారు. ఒక్కో రాష్ట్రంలో ఒక్కో కులం, వర్గం ఉందని ఆయన వివరించారు. ఆయన చేసిన సర్వే 8 పేజీల ప్రశ్నావళి ద్వారా రూపొందించబడింది. ఈ సర్వేలో ప్రైవసీ యాక్ట్‌ను కూడా అనుసరించామని, 95 వేల మంది ఎన్యూమరేటర్లను నియమించి, సర్వే మానిటరింగ్ కోసం సూపర్ వైజర్లు నియమించామని తెలిపారు. సర్వేలో 3 శాతం మంది పాల్గొనకపోవడం వల్ల తిరిగి వారికి అవకాశం ఇచ్చామనీ, తెలంగాణ మోడల్ దేశానికి ఆదర్శంగా నిలిచిందని ఆయన పేర్కొన్నారు.**

హైదరాబాద్,మే1(ప్రజాజ్యోతి): కేంద్రమంత్రి మోడీకి రేవంత్ రెడ్డి సలహా ఇస్తూ...కేబినెట్ మంత్రులతో ఒక కమిటీ ఏర్పాటు చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వాలతో చర్చించి, టర్మ్ ఆఫ్ రిఫరెన్స్‌ను రూపొందించండని ఆయన పేర్కొన్నారు. అలాగే, కుల గణనను సమాజానికి ఎక్స్-రే లాంటిదిగా భావించారు, దీనికి సంబంధించిన ఎక్స్‌పర్ట్ కమిటీని ఏర్పాటు చేయాలని రాహుల్ గాంధీ సూచించారు. మేము 57 ప్రశ్నలు 8 పేజీల ప్రశ్నావళిలో రూపొందించాం. ప్రజల సమాచారాన్ని గోప్యంగా ఉంచాము. కేవలం ఆయా కులాల పర్సంటేజ్ మాత్రమే ఇచ్చామని రేవంత్ రెడ్డి అన్నారు. కేంద్రం దీనికి మద్దతు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని, కుల గణనకు ముందు వచ్చిన కేంద్రానికి అభినందనలు తెలిపారు. జనగణనతో పాటు- కులగణన చేస్తామని కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామన్నారు. కేంద్రం నిర్ణయంపై రాజకీయాలు మాట్లాడదల్చుకోలేదని వెల్లడించారు.కుల గణనపై తెలంగాణ రాష్ట్రానికి అవగాహన ఉందన్నారు. కుల గణన కోసం దేశ వ్యాప్తంగా ఒక కమిటీ- ఏర్పాటు- చేయాలన్నారు. ఒక్కో రాష్ట్రంలో ఒక్కో కులం ఒక్కో జాబితాలో ఉందని తెలిపారు.

మిగతా 2లో..




## ఉగ్రవాదులను వెంటాడి వేటాడి పట్టుకుంటాం

**కేంద్రమంత్రి అమిత్ షా హెచ్చరిక**

న్యూఢిల్లీ,మే1(ప్రజాజ్యోతి): ఉగ్రవాదులు ఎక్కడున్నా వెతికి పట్టుకొని శిక్షిస్తామని వేటాడి వెంటాడి పట్టుకుంటామని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా అన్నారు. ఉగ్రదాడిపై తొలిసారి

మిగతా 12లో..

## రాజ్‌నాథ్‌తో అమెరికా రక్షణమంత్రి సంభాషణ

**భారత్‌కు సంఘీభావం ప్రకటించిన మంత్రి**

న్యూఢిల్లీ,మే1(ప్రజాజ్యోతి): భారత రక్షణమంత్రి రాజ్ నాథ్ సింగ్ కు అమెరికా డిఫెన్స్ సెక్రటరీ పీట్ హెగ్సేత్ ఫోన్ ద్వారా మాట్లాడారు. జమ్మూ, కశ్మీర్ పహల్గాంలో అమాయక పౌరులను చంపడంపై ఆయన తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. భారత పౌరులకు జరిగిన నష్టానికి ఆయన తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. అమెరికా భారతదేశంతో సంఘీభావంగా నిలుస్తుందని చెప్పారు. భారతదేశం

మిగతా 12లో..




## ఎంటర్‌టైన్‌మెంట్ హబ్‌గా భారత్

**వేవ్స్ సదస్సు ప్రారంభంలో ప్రధాని మోడీ హాజరైన చిత్రరంగ ప్రముఖులు**

ముంబయి,మే1(ప్రజాజ్యోతి): భారత్ ఎంటర్‌టైన్ మెంట్ హబ్‌గా మారుతుందని భారత్ ప్రధాని నరేంద్ర మోడీ తెలిపారు. ముంబయిలో జరుగుతున్న వేవ్స్ సమ్మిట్ ను మోడీ ప్రారంభించారు. వేవ్స్ సదస్సుకు సినీ ప్రముఖులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...సృజనాత్మక హబ్ గా తయారై కొత్త అవకాశాలు అందిపుచ్చుకోవాలన్నారు. సంప్రదాయ, నవతరాలను సమన్వయం చేయాలని సూచించారు. మనదేశంలో 1913 లో తొలి చిత్రం రాజా హరిశ్చంద్ర విడుదలైందన్నారు. గేమింగ్ రంగంలో యువతకు అనేక అవకాశాలు ఉన్నాయని చెప్పారు. 50 దేశాల గాయకులు కలిసి వైష్ణవ జనతో గీతం ఆలపించారని పేర్కొన్నారు. ప్రతిభ, సృజనాత్మకతల ఎకో సిస్టమ్ ను అభివృద్ధి చేయాలని నరేంద్ర మోడీ స్పష్టం చేశారు.నాలుగు రోజులపాటు- ప్రతిష్ఠాత్మకంగా వరల్డ్ ఆడియో విజువల్ అండ్ ఎంట్టంల్గ÷న్మెంట్ సమ్మిట్ -వేవ్స్ జరగనుండగా, ముంబై వేదికగా జియో వరల్డ్ కన్వెన్షన్ సెంటర్‌లో అట్టహాసంగా ప్రారంభమైంది. 'కనెక్టింగ్ క్రియేటర్స్.. కనెక్టింగ్ కంట్రీ-స్' అనే ట్యాగ్ లైన్ తో ఈ వేవ్స్ సమ్మిట్ ను నిర్వహిస్తుంది. ఇది మీడియా, వినోద పరిశ్రమలను ఒకచోట చేర్చే నాలుగు రోజుల కార్యక్రమం కాగా, ఆ కార్యక్రమానికి మీడియా, వినోద

మిగతా 2లో..

## ఇది చాలా క్లిష్ట సమయం

**బలగాల ఆత్మస్థయిర్యం దెబ్బతీస్తారా?**

**ఉగ్రవాదంపై పోరులో ప్రతిపౌరుడు చేతులు కలపాలి**

**పహల్గామ్ ఘటనా వ్యాజ్యంపై సుప్రీం ఆగ్రహం**



న్యూఢిల్లీ,మే1(ప్రజాజ్యోతి): వ్యాజ్యాలతో మన భద్రతా బలగాల స్థయిర్యాన్ని దెబ్బతీయాలనుకుంటున్నారా అని సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇది చాలా క్లిష్ట సమయం. ఉగ్రవాదంపై పోరులో ప్రతి పౌరుడు చేతులు కలపాలి. ఇలాంటి పిటిషన్లు దాఖలు చేసేటప్పుడు కాస్త బాధ్యతతో వ్యవహరించండి. అందులో సున్నితత్వాన్ని అర్థం చేసుకోండి. ఇలాంటి చర్యలతో మన బలగాల ఆత్మస్థయిస్థైర్యాన్ని దెబ్బతీయాలను కుంటున్నారా? మీక్కూడా దేశంపై బాధ్యత ఉందన్న విషయాన్ని మర్చిపోవద్దని ధర్మాసనం సూచించింది. జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో ఇటీవల ముష్కరులు జరిపిన పాశవిక దాడితో యావత్ దేశం ఉలిక్కి పడింది. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా సమైక్యంగా పోరాడాలని దేశమంతా ఒక్కటైంది. ఈ నేపథ్యంలో పహల్గాం దాడి పై సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. దీనిపై అత్యున్నత న్యాయస్థానం తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేసింది. ఇలాంటి వ్యాజ్యాలతో మన భద్రతా బలగాల స్థైర్యాన్ని దెబ్బతీయాలనుకుంటున్నారా అని కోర్టు పిటిషనర్‌పై తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేసింది. ఇలాంటి అంశాలను న్యాయ పరిధిలోకి తీసుకొచ్చేందుకు

మిగతా 2లో..

## సమ్మె ఆలోచన విరమించుకోండి

- ఆర్టీసీ ఇప్పుడిప్పుడే గట్టెక్కుతోంది
- సంస్థను కాపాడుకునే బాధ్యత మనదే
- గత అప్పులకు వడ్డీలకోసం అప్పులు చేస్తున్నాం
- మేడే ఉత్సవాల్లో సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్,మే1 : ఆర్టీసీ కార్మికులు సమ్మె ఆలోచన వీడండని మే డే వేడుకల్లో పాల్గొన్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆర్టీసీ కార్మికులకు విజ్ఞప్తి చేశారు. ఇప్పుడిప్పుడే ఆర్టీసీ లాభాల బాటలో పయనిస్తోంది.. ఇది మీ సంస్థ.. దీన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ఆర్టీసీ కార్మికులపైనే ఉంది అన్నారు. గత పదేళ్లలో విధ్వంసం జరిగింది.. రాష్ట్రంలో ఆర్థిక దోపిడీ కొనసాగిందన్నారు. ఆర్టీసీ కార్మికులు పంతాలు, పట్టింపులకు పోకండి.. ఏదైనా సమస్య ఉంటే మంత్రిగారితో చర్చించండి.. వచ్చే ఆదాయమంతా మీ చేతిలో పెడతాం.. ఎలా ఖర్చు చేద్దామో మీరే సూచన చేయండి అన్నారు. అణాపైసా కూడా నేను ఇంటికి తీసుకెళ్లేది లేదు.. మీ కోసమే ఖర్చు చేస్తాం.. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేదు.. అందుకే ఒకసారి ఆలోచించండి అని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. రవీంద్రభారతిలో నిర్వహించిన మేడే వేడుకల్లో సిఎం పాల్గొని ప్రసంగించారు. కష్టమైనా, నిష్ఠూరమైన ఉన్నది ఉన్నట్టు- చెప్పాల్సిన బాధ్యత నాపై ఉందని రేవంత్ రెడ్డి తెలిపారు. సమ్మె పోటు- రాష్ట్రానికి నష్టం చేస్తుంది.. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ ఇప్పుడిప్పుడే పట్టాలెక్కు తోంది.. మరో ఏడాదిలో కొంత కుదురుకుంటుంది.. పదేళ్లు ఏం చేయని వాళ్లు వచ్చి చెబితే వాళ్ల వలలో పడొద్దు.. వారి విషపు చూపుల్లో చిక్కుకోవద్దు అని సూచించారు. ఆర్టీసీ కార్మికులు నన్ను నమ్మండి.. నమ్ముకున్న మీకు అండగా ఉంటాను అని చెప్పుకొచ్చారు. వారానికి ఒకరోజు సెలవు.. కార్మికుల పోరాట ఫలితమే

మిగతా 2లో..

## కులగణనను ఏనాడూ పట్టించుకోని కాంగ్రెస్

**తెలంగాణలోనూ తూతూ మంత్రంగా సర్వే**

**ఎవరో డిమాండ్ చేస్తే తీసుకున్న నిర్ణయం కాదు**

**కాంగ్రెస్ తీరుపై మండిపడ్డ మంత్రి కిషన్ రెడ్డి**



హైదరాబాద్,మే1 : బీసీలకు న్యాయం చేయడానికి భాజపా ప్రభుత్వం కృషి చేస్తోందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. స్వతంత్ర భారతదేశంలో ఇప్పటి వరకు కులగణన జరగలేదని, దేశాన్ని దశాబ్దాల పాటు పాలించిన కాంగ్రెస్ పార్టీ ఆ ఊసే ఎత్తలేదని అన్నారు. హైదరాబాద్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. మండల్ కమిషన్ నివేదికను కూడా కాంగ్రెస్ ప్రభుత్వం పక్కకు పెట్టిందన్నారు. హస్తం పార్టీ బీసీలను పక్కకుపెట్టి ముస్లింలకు ప్రాధాన్యత ఇస్తోందని దుయ్యబట్టారు.

మిగతా 12లో..

## భూభారతిపై విస్తృత అవగాహన

**పోర్టల్‌ను ప్రజల్లోకి తీసుకెళ్లామన్న పొంగులేటి**

హైదరాబాద్,మే1(ప్రజాజ్యోతి): భూ భారతి పోర్టల్ విస్తృత స్థాయిలో ప్రజల్లోకి వెళ్లిందని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. భూ భారతికి అనూహ్య స్పందన లభిస్తుంది. నాలుగు పైలట్ మండలాల్లోని 72 రెవెన్యూ గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు పూర్తి అయ్యాయి. 555 మండలాల్లో అవగాహన

మిగతా 12లో..

## తెలుగులో రాసిన వారికి మార్కులెలా కేటాయించారు

**టీజీపీఎస్సీని ప్రశ్నించిన న్యాయస్థానం**

హైదరాబాద్,మే1(ప్రజాజ్యోతి): తెలుగులో జవాబులు రాసిన వాళ్లకు మార్కులు ఏవిధంగా కేటాయించారని టీజీపీఎస్సీని న్యాయస్థానం ప్రశ్నించింది. ఆయా సబ్జెక్టుల నిపుణులు మూల్యాంకనం చేసి మార్కులు కేటాయించారని సర్వీస్ కమిషన్ తరఫున లాయర్ తెలిపారు. ఇదే కేసులో బుధవారం కూడా విచారణ జరగగా

మిగతా 12లో..

**ప్రతికూల పరిస్థితులతో రెస్క్యూ ఆపరేషన్**

## నిలిపివేత

- వచ్చే మార్చినాటికి పెండింగ్ ప్రాజెక్టులు పూర్తిచేస్తాం
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి



మహబూబ్‌నగర్,మే1(ప్రజాజ్యోతి): ఎస్ఎల్బీసీ టన్నెల్ సంఘటన దురదృష్టకరం అని మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అన్నారు. బాధ్యతగా ఆ కుటుంబ సభ్యులను ఆదుకుంటాం.. దొరకని ఆరు మృతదేహాలు బాధిత కుటుంబాలకు ప్రగాఢ సంతాపం తెలుపుతున్నట్లు వెల్లడించారు. ప్రభుత్వపరంగా ఒక్కో కుటుంబానికి 25 లక్షల నష్ట పరిహారం చెల్లించాం.. జియో లాజికల్ సర్వే సూచన మేరకే రెస్క్యూ ఆపరేషన్ నిలిపివేశాం.. ఆరు మృతదేహాల ఘటన స్థలంలో క్రిటికల్ కండిషన్ ఉంది, రెస్క్యూ సిబ్బంది ప్రాణాలకు ముప్పు పొంచి ఉండటంతో పనులు ఆపేశామని అన్నారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ పనుల పూర్తి కోసం హై లెవెల్ టెక్నికల్ ఎక్స్‌పర్ట్స్ కమిటీ వేశామన్నారు. 2026 మార్చి 31వ తేదీ వరకు ఉమ్మడి పాలమూరు జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ హామీ ఇచ్చారు. అయితే, పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు పనులు వేగవంతానికి చర్యలు చేపట్టి 2027 మార్చి నాటికి ఉదండాపూర్ వరకు నీరు అందిస్తామని మంత్రి ఉత్తమ్ తెలిపారు. వనపర్తి, నాగర్ కర్నూల్ జిల్లాలో ప్రాజెక్టుల కోసం భూ సేకరణకు

మిగతా 12లో..

# సంపాదకీయం

## కుడితిలో పడ్డ ఎలుకలా కాంగ్రెస్ !

కులగణనపై కేంద్రం అనూహ్య నిర్ణయం తీసుకోవడంలో రాజకీయ ఎత్తుగడ ఉండే ఉంటుంది. పహల్గాం సంఘటనకు ప్రతీకారంగా కేంద్ర ప్రభుత్వం అసాధారణ రీతిలో ప్రతిస్పందించే అవకాశాలు ఉన్నాయని అందరూ భావిస్తున్న తరుణంలో అనూహ్యంగా కేబినేట్ కులగణన నిర్ణయం తీసుకుంటుందని ఎవ్వరూ ఊహించలేదు. ఓ రకంగా కులగణనతో మోడీని ఇరుకున పెట్టాలని చూసిన రాహుల్‌ను గట్టి దెబ్బే కొట్టారని అనుకోవాలి. తెలంగాణ రోల్ మోడల్ అంటూ రాహుల్ ఎంతగా వగచినా...ఇక్కడ చేసిన కులగణనతో ఒరింగేమీ లేదు. కులగణన చేపట్టామని చెబుతున్న సిఎం రేవంత్ రెడ్డి ముందుగా సిఎం సీటును బిసిలకు ఇవ్వలేరు. ఇవ్వాలని రాహుల్ కూడా పట్టుబట్టలేరు. అలాగే కులగణన కావాలంటూ గొంతుచించుకుంటున్న రాహుల్ తమ కుటుంబంలోని మూడు పార్లమెంట్ సీట్లను ముగ్గురు బిసిలకు ఇవ్వలేరు. కేవలం రాజకీయ డ్రామాల కోసం ఏదో ఒక సమస్యను తెరపైకి తేవడం, వాదులాడడం, గొంతు చించుకోవడం తప్ప..నిజంగా పేదలకు మంచి చేయాలన్న ధృఢసంకల్పం రాజకీయ నాయకుల్లో కొరవడుతోంది. దళితులు, ఆదివాసీలు, బిసిల పేర్లు చెప్పి ఓట్లు దండుకునే యత్నం తప్ప మరోటి కాదు. దేశంలో స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి మధ్యలో కొన్నేళ్లు తప్ప కాంగ్రెస్ అధికారంలో ఉన్నా..కులగణనపై నోరు మెదపలేదు. పదేళ్ల యూపిఎ పాలనలో కూడా రాహుల్‌కు ఈ ధ్యాస రాలేదు. మోడీ అధికారంలో రావడం...పాతుకు పోగానే రాజ్యాంగం, కులగణన గుర్తుకు వచ్చి ఊరూవాడా ప్రచారం చేసుకుంటున్నారు. తెలంగాణలో కూడా అనేకానేక సమస్యలు ఉన్నాయి. వాటిని పరిష్కరించే ప్రయత్నాలు చేయడం లేదు. ఎన్నికల ముందు ప్రస్తావించిన సమస్యలపై పట్టింపు లేదు. అవినీతిలో కెసిఆర్ మునిగాడని, పదిలక్షల కోట్లు సంపాదించారని పదేపదే పాటపాడుతున్న అధికార కాంగ్రెస్ అవినీతిని రుజువు చేయలేక చతికిల పడింది. అందుకే రాజకీయాల్లో ఎవరి ఎజెండాలు వారివే. వాటిని తిప్పికొట్టేందుకు సహజంగానే ఎత్తులు వేస్తుంటారు. కాంగ్రెస్‌ను మరింత దెబ్బకొట్టే ఉద్దేశ్యంతో ఇక వారికి ఈ అంశంపై మాట్లాడే అవకాశం లేకుండా చేయడమే మోడీ ఎత్తుగడగా కనిపిస్తోంది. కులగణన చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ఇలాగే చూడాలి. కులగణనకు నెహ్రూ వ్యతిరేకమంటూ, రిజర్వేషన్లను రాజీవ్‌గాంధీ లోక్‌సభలోనే వ్యతిరేకిం చారంటూ బిజెపి నుంచి విమర్శలు వచ్చాయి. మండల్ కమిషన్ సిఫార్సులను ఇందిరాగాంధీయే తొక్కిపట్టారని ఆరోపణలూ ఎక్కుపెట్టారు. సుదీర్ఘకాలం అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ కులగణన గురించి ఆలోచన చేయలేదన్నారు. అధికారంలో ఉన్నప్పుడు ఎందుకు చేయలేదన్న బిజెపి ప్రశ్నలకు కాంగ్రెస్ వద్ద సమాధానం లేదు. కాంగ్రెస్ తన విధానాలకు భిన్నంగా కులగణనను ప్రధాన రాజకీయ అజెండాగా మలచుకుని దానిచుట్టే కార్యాచరణను రూపొందించుకుంది. మొన్నటి లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ సొంతంగా 400 సీట్ల ఆధిక్యతను సాధించకుండా చేయటంలో కాంగ్రెస్ రాజ్యాంగం, కులగణన ప్రచారం బాగానే అడ్డుపడింది. మోదీ కోరినట్లుగా 400 లోక్‌సభ స్థానాలను కట్టబెడితే రిజర్వేషన్లను బీజేపీ రద్దుచేస్తుందని కాంగ్రెస్ ముమ్మరంగా ప్రచారం చేసింది. దేశంలోనే మొట్టమొదటి సారిగా, ఎంతో పకడ్బందీగా తెలంగాణలో కులగణనను విజయవంతంగా పూర్తిచేశామనీ, దీనికి తామే రోల్ మోడల్ అని రేవంత్‌రెడ్డి ఇప్పటికీ పదేపదే ప్రచారం చేస్తున్నారు. అందుకే బిజెపి ఓ రకంగా ఎత్తుకు పైఎత్తు వేసిందనే చెప్పాలి. కాంగ్రెస్ ఎక్కుపెట్టిన కులగణన అస్త్రంను దెబ్బతీసే ఆలోచనలో భాగంగానే బిజెపి జనగణన-కులగణను ఆమోదించి ఉంటుంది. ఓ రకంగా రాజకీయంగా కాంగ్రెస్‌ను దెబ్బకొట్టే ప్రయత్నం గానే చూడాలి. ఇది కాంగ్రెస్ చంకలు గుద్దుకుని ఎగిరే సందర్భం కూడా కాదు. బిజెపిని తక్కువ అంచనా వేసిన రాహుల్ తను తీసుకున్న గోతిలో తానే పడ్డారు. బిజెపి ఇలా చేస్తుందని ఊహించవుండరు. కులగణనపై కాంగ్రెస్ రాజకీయంగా మరింత విజృంభించకుండా బీజేపీ పావులు కదిపిందని చెప్పాల్సిందే. కులంతో పాటు ఉద్యోగ, విద్య, ఆస్తుల వివరాలను పక్కాగా సేకరించి వాటిని బహిరంగపరిస్తే అసలు రంగు బయటపడుతుంది. ఒక్క కులంతోనే సరిపుచ్చకుండా సామాజికంగా వారి ఆర్థిక స్థిగతులను కూడా వెలికి తీస్తే మంచిది. అప్పుడు కుల జనాభాను బట్టి ఉద్యోగాలు, పదవులు ఉండాలని కాంగ్రెస్ పార్టీ చేస్తున్న డిమాండ్‌కు అర్థం లేకుండా పోతుంది. ఎందుకంటే మారిన ప్రపంచ పరిస్థితుల్లో కులాల ఆధారంగా వారి ఆర్థిక సామాజిక పరిస్థితిని నిర్వచించలేని రోజులు ఇవి. కుల రిజర్వేషన్లు వచ్చినా అవి కేవలం..ప్రభుత్వ ఉద్యోగాలకూ, ప్రభుత్వ విద్యాసంస్థలకూ మాత్రమే పరిమితం అయ్యే అవకాశాలే ఎక్కువ. ప్రైవేటు రంగానికి కూడా రిజర్వేషన్లను వర్తింపచేయాలనే డిమాండు ఉధృతమైనా ఆచరించడానికి ఆయా సంస్థలు సిద్ధంగా లేవు. అలా చేస్తే వారు బిచాణా ఎత్తేస్తారు. నిజానికి కులాలకు ఎంతవరకూ రిజర్వేషన్లు ఉండాలన్న విషయంపై రాజకీయంగా ఇప్పటివరకూ ఏకాభిప్రాయం లేదు. కులజనాభాను బట్టి వాటాలు నిర్ణయించి, ఉద్యోగావకాశాలు ఇవ్వాలనే డిమాండ్ వస్తే..అది రాజకీయాల్లో ప్రకంపనలు సృష్టిస్తుంది. ముందుగా రాజకీయంగా పదవులను ఇవ్వాలని కోరుతారు. సిఎంలు మొదలు మంత్రుల వరకు ఇప్పుడు పదవులు అనుభవిస్తున్న వారు చాపచుట్టేసి ఇంట్లో కూర్చోవాల్సి వస్తుంది. రాజకీయ రిజర్వేషన్లు లేకుండా మిగతా చోట్ల డిమాండ్ అన్నది సాధ్యం కాదు. అందుకే కేవలం కులాల లెక్కలు సేకరించడంతో పాటు, ఆర్థిక స్థితిగతులను కూడా పక్కాగా తేలిస్తేనే ఏయే కులాల్లో ఎంతమంది పేదలు ఉన్నారో తేలుతుంది. జనాభా సేకరణలో కులలెక్కలు చేపట్టం మొదలయితే ఇక ప్రతిసారీ ఇది కొనసాగించాల్సి ఉంటుంది. కర్ణాటకలో సిద్ధరామయ్య ప్రభుత్వ హయాంలో పదేళ్లక్రితం వందకోట్లకు పైగా ఖర్చుపెట్టి చేసిన కులగణనపై ఏకాభిప్రాయాన్ని సాధించలేకపోయారు. ఇప్పటికీ ఆ కుల నివేదికను బయటపెట్టలేక పోతున్నారు. కర్ణాటకలో రెండు ప్రధాన కులాలైన వక్కలిగలు, లింగాయతులు తమ జనాభాను తక్కువగా చూపించారని బహిరంగంగానే ఆరోపిస్తున్నారు. తెలంగాణ కులగణనపైనా విమర్శలు ఉన్నాయి. చాలాందిని లెక్కల్లోకి తీసుకోలేదన్న విమర్శలు ఉన్నాయి. ఈ క్రమంలో కులగణన ద్వారా ఏం సాధిస్తారో కాంగ్రెస్ చెప్పగలగాలి. పార్టీపరంగా అమలుచేయగలగాలి. అప్పుడే డిమాండ్‌కు అర్థం ఉంటుంది. మొత్తంగా కులగణన చేపట్టాలన్ననిర్ణయంతో కాంగ్రెస్ పరిస్థితి కుడితిలో పడ్డ ఎలుకలా తయారయ్యిందనే చెప్పాలి.

# కులగణనలో తెలంగాణ రోల్ మోడల్

మొదటిపేజీ తరువాయి..

కుల గణన కోసం మంత్రులతో ఒక కమిటీ ఏర్పడి చేయాలని.. అధికారులతో, నిపుణులతో ఒక కమిటీ వేసి అధ్యయనం చేయాలని సూచించారు. కులగణన కోసం తెలంగాణ మోడల్‌ను ఆదర్శంగా తీసుకోవాలని కేంద్రానికి తెలిపారు. మంత్రుల కమిటీ- వెంటనే నియమించాలన్నారు. మంత్రుల కమిటీకి తోడుగా నిపుణుల కమిటీని వేయాలన్నారు. ఈ రెండు కమిటీలతో దేశవ్యాప్తంగా అధ్యయనం చేయించాలని తెలిపారు. అలాగే ఈ వ్యవహారమంతా ఏడాదిలోగా పూర్తి మోదీ చెప్పాలన్నారు. ఎప్పటి లోగా కుల గణన చేస్తారని ప్రశ్నించారు. కుల గణన సీక్రెట్ డాక్యుమెంట్ కాదని.. కుల గణన విధివిధానాలు బయట పెట్టాలన్నారు. 50 శాతం పరిధి పెంచి రిజర్వేషన్లు ఇవ్వాలని బిల్లు పెట్టి ఆమోదించామన్నారు. తెలంగాణ బలహీన వర్గాల తరపున రాహుల్ గాంధీకి ధన్యవాదాలు తెలియజేశారు. రాహుల్ సూచనల మేరకు కుల గణన నిర్వహించామని.. కుల గణన క్రెడిట్ రాహుల్ గాంధీదే అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడించారు. తాము కులగణనపై దేశానికి మార్గదర్శకంగా నిలిచామని స్పష్టం చేశారు. దేశంలోని అనేక పార్టీలు




చేయించాలన్నారు. తాము ప్రజల నుంచి, ప్రజా సంఘాల నుంచి అనేక విషయాలు, సూచనలు తీసుకొని కులగణన చేశామన్నారు. కుల గణన కోసం 95,000 ఎన్యూమరేటర్లను నియమించామని.. పది మంది ఎన్యూమరేటర్లకు ఒక సూపర్ వైజర్‌ను నియమించినట్లు- చెప్పారు. మంత్రుల కమిటీ- ఎప్పటికప్పుడు పర్యవేక్షించిందన్నారు. కుల గణన చేసిన తర్వాత పబ్లిక్ డొమైన్‌లో పెట్టామని.. కుల గణనలో పాల్గొనని వాళ్ళకి మరోసారి అవకాశం ఇచ్చామన్నారు. మూడు నెలల్లోనే ఎలాంటి ఇబ్బందులు రాకుండా కుల గణన చేశామని తెలిపారు. కుల గణన విషయంలో కేంద్రంతో కలిసి నడవడానికి తాము సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. కుల గణన విషయంలో కేంద్రానికి వచ్చే సందేహాలకు సమాధానం ఇవ్వడానికి తాము సిద్ధంగా ఉన్నట్లు- తెలిపారు. 1931 తర్వాత కుల గణన చేసింది తెలంగాణ ప్రభుత్వమే అని అన్నారు. కుల గణన విషయంలో రాష్ట్ర ప్రభుత్వం తరపున కేంద్రానికి అన్ని రకాలుగా మద్దతు ఇస్తామని పేర్కొన్నారు. కుల గణన ఎప్పుడూ మొదలు పెడతారో కులగణన కోరుతున్నాయని, కులగణన చేయాలని ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద ధర్నా నిర్వహించాయని అన్నారు. తెలంగాణలో బీసీలుగా ఉన్న బోయలు.. కర్ణాటకలో మరో వర్గంలో ఉన్నారు. రాష్ట్రంలో 8వేల పేజీల్లో 57 ప్రశ్నల ద్వారా మేం వివరాలు సేకరించాం. కులగణన విషయంలో తెలంగాణ అనుభవం కేంద్రానికి ఉపయోగపడుతుంది. ఎన్యుమరేటర్ నుంచి సీఎస్ వరకు పలుమార్లు సమీక్ష నిర్వహించాం. అనేక సలహాలు, సూచనలు వచ్చాయి. టోల్‌ఫ్రీ నంబర్ ఇవ్వడంతో పాటు ఆన్‌లైన్‌లో నమోదుకు అవకాశం కల్పించాం. రాజకీయ పార్టీల ప్రమేయం లేకుండా కులగణన చేపట్టాం. తెలంగాణ మోడల్ తీసుకోవాలని కేంద్రానికి విజ్ఞప్తి చేస్తున్నాం. అన్ని రాష్ట్రాలకు నిపుణుల కమిటీని పంపాలి. ప్రతి రాష్ట్రంతో మాట్లాడి ఆయా ప్రభుత్వాల సూచనలు తీసుకోవాలి. ఈ విషయంలో కేంద్రం, రాష్ట్రాలు కలిసి పనిచేయాలి. స్పష్టమైన మార్గదర్శకాలు రూపొందించాలి. కులగణన పూర్తయ్యాక ఏం చేస్తారో స్పష్టంగా చెప్పాలని కేంద్ర ప్రభుత్వానికి రేవంత్ సూచించారు.

## కేటీఆర్‌కు లండన్ ఆహ్వానం

మొదటిపేజీ తరువాయి..

ఈ సంవత్సరం ఈ సదస్సును నిర్వహిస్తున్నట్టు- ఆక్స్‌ఫర్డ్ ఇండియా ఫోరం వ్యవస్థాపకులు సిద్ధార్థ్ సేఠ్ తెలిపారు. కెటిఆర్ తన అనుభవాలను, ఆలోచనలను అంతర్జాతీయ విద్యార్థులు, వివిధ దేశాల నిపుణులతో పంచుకుంటే చర్చలు మరింత ఆసక్తికరంగా ఉంటడంతో పాటు- భారతదేశ అభివృద్ధి ప్రస్థానంలో భాగం అవ్వడానికి వారందరికీ స్ఫూర్తిగా ఉంటు-ందని సిద్ధార్థ్ సేఠ ప్రత్యేకంగా ప్రస్తావించారు. ప్రపంచ సమస్యలను పరిష్కరించడంతో పాటు భారత్‌లోని స్థిరమైన అభివృద్ధికి అత్యాధునిక సాంకేతికతలు ఎలా ఉపయోగపడతాయన్న అంశంపై ఈ సదస్సులో ప్రధానంగా వక్తలు చర్చిస్తారు. వివిధ దేశాలకు చెందిన విద్యార్థులు, అధ్యాపకులు, నిపుణుల సమక్షంలో భారతదేశ ప్రగతిపథాన్ని, తెలంగాణలో అమలు చేసిన వినూత్న విధానాలను, టెక్నాలజీ ఆధారిత అభివృద్ధి మోడల్‌ను కేటీ-ఆర్ వివరించనున్నారు. ఈ సదస్సులో కేటీఆర్ పాల్గొంటే రాబోయే రోజుల్లో ప్రపంచంపై ఇండియా చూపే సానుకూల ప్రభావాన్ని, నాయకత్వ లక్షణాలను ప్రపంచానికి బలంగా చా-టొ-చ్చని సిద్ధార్థ్ సేఠ తెలిపారు. ఈ ఆహ్వానాన్ని స్వీకరించి, సదస్సుకు రావాలని సిద్ధార్థ్ కోరారు. ఆక్స్‌ఫర్డ్ ఇండియా ఫోరమ్ సమావేశం యూరప్‌లో భారత్‌కు సంబంధించిన అతి పెద్ద కార్యక్రమం. భారతదేశ పురోగతి, ఆవిష్కరణలను ప్రపంచానికి చూపే వేదిక. మనదేశ అభివృద్ధి, సాంకేతిక రంగాల్లో జరుగుతున్న మార్పులు, గ్లోబల్ సహకార అవకాశాలపై ఈ సమావేశంలో చర్చలు జరగనున్నాయి. భారత్‌ను ప్రపంచానికి దగ్గర చేయడం, పరిశోధన, సాంకేతికత, విధానాల్లో ఇతర దేశాల భాగస్వామ్యాన్ని పెంచడం ఈ ఫోరమ్ ప్రధాన లక్ష్యం.

## కేంద్ర ఎన్నికల సంఘం కీలక నిర్ణయం

మొదటిపేజీ తరువాయి..

చేయనున్నట్లు ఇసి గురువారం ప్రకటించింది. ఓటర్ల జాబితాలో పవిత్రతను నిర్ధారించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. భారత రిజిస్ట్రార్ జనరల్ నుండి ఎలక్ట్రానిక్‌గా ఎప్పటికప్పుడు మరణ నమోదు డేటాను సేకరించి, ఓటర్ల జాబితాను నవీకరిస్తామని వెల్లడించింది. ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారులు మరణాల గురించి సకాలంలో సమాచారం అందుకుంటారని, మరణించిన వారి బంధువుల నుండి అభ్యర్థన వచ్చే వరకు వేచి చూడకుండా బూత్‌స్థాయి అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి సమాచారాన్ని ధృవీకరించడానికి వీలు కలుగుతుందని పేర్కొంది. 1960 ఓటర్ల నమోదు నిబంధనలు, 1969 జనన మరణాల నమోదు చట్టం ప్రకారం ఇటు-వంటి సేకరించే అధికారం ఇసికి ఉంది. ఓటరు సమాచార స్లిప్‌లను ఓటర్లకు నచ్చేలా మార్చేందుకు కొత్త డిజైన్‌లను రూపొందించాలని కూడా నిర్ణయించినట్లు- తెలిపింది. ఓటర్ సీరియల్ నెంబర్, పార్ట్ నెంబర్‌లను మరింత స్పష్టంగా కనిపించేలా ఫాంట్ సైజ్‌ను పెంచనున్నామని, దీంతో ఓటర్లు తమ పోలింగ్ స్టేషన్‌ను సులభంగా గుర్తించవచ్చని, పోలింగ్ అధికారులు ఓటర్ల జాబితాలో వారి పేర్లను సమర్థవంతంగా గుర్తించవచ్చని పేర్కొంది. ఎన్నికల నిబంధనలు-1960, జనన, మరణాల నమోదు చట్టం-1969 ప్రకారం ఎన్నికల సంఘానికి ఈ సమాచారాన్ని తీసుకునే అధికారం ఉంది. ఓటరు సమాచార చీటీ మరింత స్పష్టంగా కనిపించేందుకు వీలుగా దాని డిజైన్‌ను మార్చాలని ఎన్నికల సంఘం నిర్ణయించింది. సీరియల్ నంబర్, పార్టు నంబర్ల సైజును పెంచనున్నట్లు- తెలిపింది. తద్వారా ఓటర్లు తమ పోలింగ్ స్టేషన్లను తేలికగా గుర్తించడంతోపాటు- అటు- పోలింగ్ అధికారులకు కూడా జాబితాలోని పేర్లను సులభంగా సరిచూసుకునే వీలుంటు-ంది. దీంతోపాటు- బూత్ స్థాయి అధికారులకు కూడా ఫొటో ఐడీ కార్డులను జారీ చేయనున్నట్లు ఈసీ వెల్లడించింది.

## ఎంటర్‌టైన్‌మెంట్ హబ్‌గా భారత్

మొదటిపేజీ తరువాయి..

రంగానికి చెందిన సీఈఓలు, పరిశ్రమలకి చెందిన ప్రముఖులు హాజరు కానున్నారు. ఈ సదస్సును ప్రధాని మోదీ గురువారం ప్రారంభించగా, కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. వేవ్స్ అనేది కేవలం ఒక పదం కాదని.. ఇది సంస్కృతి, సృజనాత్మకత, చలనచిత్ర సంగీతం, గేమింగ్, కథ చెప్పడం.. లాంటి కలయిక అంటూ వివరించారు. గత వందేళ్లలో భారతీయ సినిమా ఉన్నత శిఖరాలకి కూడా చేరుకుందని ప్రధాని స్పష్టం చేశారు. ఈ సమ్మిట్‌లో బాలీవుడ్ నటు-లు అమితాబ్ బచ్చన్ , రణ్‌బీర్ కపూర్ , దీపికా పదుకొనే, ప్రియాంక చోప్రా, రజనీకాంత్, చిరంజీవి, మోహన్ లాల్ సహా ఇతర ప్రపంచ తారలు పాల్గొన్నారు. అయితే రజనీకాంత్, మోహన్ లాల్, హేమ మాలిని, చిరంజీవి, అక్షయ్ కుమార్, మిథున్ చక్రవర్తి, మోహన్ లాల్ కలిసి ఓ గ్రూప్ ఫొటో దిగారు. ఈ పిక్ ఎంతగానో ఆకట్టు-కుంది. చాలా రోజుల తర్వాత ఆ నాటి సీనియర్ హీరోలు అందరు కలిసి ఇలా ఫొటో దిగగా, ఇప్పుడు ఈ పిక్ నెట్టింట వైరల్ అవుతుంది. అలనాటి స్టార్స్ ఇలా ఒకే గ్రూప్ పిక్‌లో చూడడం చాలా ఆనందంగా ఉందని నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. బుధవారమే చిరంజీవి ఈ కార్యక్రమం కోసం హైదరాబాద్ నుంచి ముంబయి చేరుకున్నారు. ఆయనకి నిర్వాహకులు ఘన స్వాగతం పలికారు.

# సమ్మె ఆలోచన విరమించుకోండి




అన్నారు. ఇక, తెలంగాణలో ఆర్థిక మాంద్యం తక్కువ ఉందన్నారు. సింగరేణిలో ఔట్ సోర్సింగ్ కార్మికులకు మొదటి సారి మనమే బోనస్ ఇచ్చాం.. సింగరేణిని పదేళ్లు నిర్వీర్యం చేశారు .. కారుణ్య నియామకాలు సరళీకృతం చేశాం.. ఒక కుటుంబమే 7 లక్షల కోట్లు అప్పు చేసిందని ఆరోపించారు. కార్మికుల పట్ల ఎప్పుడైనా అనుకూలంగా మాట్లాడారా వాళ్ళు.. లక్ష రెండు వేల కోట్లు కాళేశ్వరం కాంట్రాక్టర్లకు ఇచ్చాడు.. కానీ కట్టిన ముడేళ్లకే కూలి పోయింది అని మండిపడ్డారు. కేసీఆర్ చేసిన అప్పులు కట్టడానికి లక్ష రెండు వేల కోట్లు- అప్పు తెచ్చిన.. వడ్డీలు కట్టడానికే సరిపోతుంది.. ఏ పథకం అయినా ఆగిందా?.. అని ముఖ్యమంత్రి రేవంత్ ప్రశ్నించారు. ఇక, ఖజానా అంతా లూటీ చేసినా ఏ పథకం ఆగలేదని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. పేద ప్రజల ఇండ్లో సన్న బియ్యం ఇస్తున్నాం.. గుజరాత్ లో కూడా ఏడాదిలో 58 వేల ఉద్యోగాలు ఇచ్చారా?.. నేను ఇచ్చిన.. మనం దివాలా తీశాం.. కేసీఆర్ కుటు-ంబం మాత్రం కోట్లు- వెనకేసుకున్నారు అని ఆరోపించారు. గతంలో మీ ఫోన్ లు స్వేచ్ఛగా మాట్లాడుకున్నారా.. ఇప్పుడు స్వేచ్ఛగా మాట్లాడుకుంటు-న్నారు.. స్వేచ్ఛ, సంక్షేమం ఇచ్చినం మేమని ఆయన పేర్కొన్నారు. అయితే, ఆర్టీసీ కార్మికులు పంథానికి పోకండని సూచించారు. మిమ్మల్ని ఆదుకుంటాం.. మీ సమస్యలు మంత్రితో మాట్లాడండి.. లేదంటే నా దగ్గర ఉన్న ఖజానా మీకు ఇస్తా.. మీరే చూసి చెప్పండి అన్నారు. బడ్జెట్ పద్మనాభం లాగా తయారైంది నా పరిస్థితి అని రేవంత్ రెడ్డి చెప్పుకొచ్చారు.

## ఇది చాలా క్లిష్ట సమయం

మొదటిపేజీ తరువాయి..

ప్రయత్నించొద్దని, ఉగ్రవాద ఘటనల విచారణకు జడ్జీలు నిపుణులు కారని ధర్మాసనం వెల్లడించింది. అయితే, ఇతర రాష్ట్రాల్లో కశ్మీరీ విద్యార్థుల భద్రత కోసమే తాను ఈ వ్యాజ్యాన్ని దాఖలు చేసినట్లు- పిటిషనర్ కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై ధర్మాసనం స్పందిస్తూ.. విద్యార్థుల కోసమే అయితే హైకోర్టులకు వెళ్లొచ్చని తెలిపింది. కోర్టు సూచనలతో పిటిషనర్ తన వ్యాజ్యాన్ని ఉపసంహరించుకున్నారు.ఏప్రిల్ 22న జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంకు దగ్గర్లో ఉన్న ప్రముఖ పర్యాటక ప్రాంతం బైసరన్ లోయలో ఉగ్రవాదులు మారణహోమానికి పాల్పడిన సంగతి తెలిసిందే. సైనిక దుస్తుల్లో వచ్చిన వారు పర్యాటకులను అతి సమీపం నుంచి కాల్చి చంపారు. ఈ ఘటనలో ఓ కశ్మీరీ సహా 26 మంది ప్రాణలు కోల్పోయారు. ఈ దాడితో భారత్-పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు నెలకొన్నాయి. ఉగ్రవాదులకు, వారికి మద్దతిస్తున్న వారికి గట్టిగా బదులిస్తామని భారత్ స్పష్టంగా చెప్పింది.



# రాహుల్ గాంధీ ముందుచూపున్న నేత

### కులగణన డిమాండ్‌తో రాహుల్ సత్తాతేలింది
### మోడీకి ఈ ఐడియా ముందే ఎందుకు రాలే?: కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి

హైదరాబాద్,మే1(ప్రజాజ్యోతి): రాహుల్ గాంధీ జోడో యాత్రలో దేశ ప్రజల సమస్యలకు పరిష్కారం చేసే దిశగా అడుగులు వేశారని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి అన్నారు. భారత్ జోడో యాత్రలో ప్రధాన అంశం కుల గణన.. కుల గణన చేయాలని రాహుల్ గాంధీ పదే పదే చెప్పారు.. ఇప్పుడున్న కేంద్రం కుల గణన చేస్తామని ప్రకటన చేయడం స్వాగతిస్తున్నాం.. రాహుల్ గాంధీ ముందు చూపుతో ఉన్నాడు అనడానికి కుల గణన ఒకటి.. దేశ రాజకీయాల్లో రాహుల్ గాంధీ హీరో.. రాష్ట్రంలో కుల గణన చేసినందుకు రేవంత్ రెడ్డి హీరో అని కొనియాడారు. ఇప్పుడు బీజేపీ వాళ్లు సంకలు గుద్దుకున్న లాభం లేదు.. రాహుల్ గాంధీకి ఎంత ముందు చూపు ఉందో అర్థం అవుతుంది.. మోడీ చేయకపోతే.. రాహుల్ గాంధీ ప్రధాని కాగానే ఆయనే చేసే వాడు అని జగ్గారెడ్డి తెలిపారు. అయితే, రాష్ట్రంలో కుల గణన లెక్కలోకి రాని వారు.. కేంద్ర కులగణనలో



లెక్కకు వస్తారు అని జగ్గారెడ్డి పేర్కొన్నారు. రెండేళ్ల క్రితమే మోడీ చెప్తే బాగుండేది అనుకుంటున్నారు.. రాహుల్ గాంధీకి క్రెడిట్ వస్తుందని బీజేపీ నేతలకు మింగుడు పడటం లేదు.. రాహుల్ గాంధీ అనే వరకు మోడీ ఎందుకు ఎదురు చూశాడని ప్రశ్నించారు. రాహుల్ గాంధీకి వచ్చిన ఐడియా మోడీకి ఎందుకు రాలేదంటూ సెటైర్లు వేశాడు. బీజేపీ వాళ్ళ లెక్క పదవుల కోసం ఎదురు చూసే రకం కాదు రాహుల్ కుటుంబం.. వాళ్ళే ప్రధాన మంత్రులను చేస్తారు.. కొందరికి భయం ఉంటది.. రేవంత్ కుల గణన చేసి మార్కులు కొట్టి పడేశాడన్నారు. రేవంత్ కూడా అదృష్టవంతుడు.. రాహుల్ గాంధీ లైన్ లో వెళ్లి జాక్ పాట్ కొట్టేశాడు అని టీ-పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి తెలిపారు. ఇక, కిషన్ రెడ్డి ఇప్పుడు ఏం అన్నా లాభం లేదు అని మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి చెప్పారు. సుష్మ స్వరాజ్ 2010లో అంటే.. ఇప్పటి వరకు ఎందుకు చేయలేదు మీరు.. మీరేం చెప్పినా కుల గణన హీరో రాహుల్ గాంధీ.. కుల గణనలో ఇతర మతాల వారు ఉండరని కిషన్ రెడ్డి కాదు మోడీ చెప్పాలన్నారు. కిషన్ రెడ్డికి ఇష్టం లేదు కదా అని వదిలేస్తారా..?.. ప్రధాని ఏం చెప్తారో చూసి మాట్లాడదాం.. ముస్లింలు భారత దేశ పౌరులు కదా..? అని ప్రశ్నించారు. దేశంలో పుట్టిన హిందూ, ముస్లిం, క్రిస్టియన్లు అంతా భారత దేశ బిడ్డలే కదా అని జగ్గారెడ్డి పేర్కొన్నారు.

# జాతీయ పతకాలు సాధించిన ఆటో డ్రైవర్ దంపతులకు సన్మానం



**కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి, మే 01( ప్రజా జ్యోతి) :** సమతా భారత్ ఐక్య వేదిక వారి ఆధ్వర్యంలో ఆసిఫాబాద్ కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో అంబేద్కర్ విగ్రహం వద్ద ఆసిఫాబాద్ మండలంలోని బూరుగుడ గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ వైరగడే ఆనంద్ రావు -శకుంతల దంపతులు ఇటీవల జాతీయ స్థాయిలో హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రంలోని ధర్మశాలలో జరిగిన నేషనల్ మాస్టర్ ఫెడరేషన్ గేమ్స్ 2025లో పాల్గొని పరుగు పందెంలో 10 కి.మీ. ప్రథమ స్థానంలో నిలిచి బంగారు పతకం సాధించిన శకుంతల, అదేవిధంగా 5కి.మీ.రేస్ వాక్‌లో ద్వితీయ స్థానంలో నిలిచి రజత పతకం సాధించిన ఆనంద్ రావు గార్లకు పుష్ప మాల వేసి, శాలువాతో సన్మానించి, మిఠాయిలు తినిపించి అభినందనలు తెలపడం జరిగింది. ఈ సందర్భంగా సమతా భారత్ ఐక్య వేదిక ప్రతినిధి, బేగంపేట్ ఎయిర్పోర్ట్ సీనియర్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ జాడి. ఆనంద్ రావు మాట్లాడుతూ వ్యవసాయ కూలీగా, ఆటో డ్రైవర్‌గా పేద కుటుంబానికి చెందిన ఇరువురు దంపతులు జాతీయస్థాయిలో పతకాలు సాధించడం మన జాతికి గర్వకారణమని, యువత అందరూ వీరిని ఆదర్శంగా తీసుకొని జీవితంలో ఏదైనా సాధించాలనే తపన ఉంటే వయస్సుతో పని లేదని నిరూపించిన ఆదర్శ దంపతులు కృషి అభినందనీయం అని కొనియాడారు.

ఈ కార్యక్రమంలో సమత భారత్ ఐక్య వేదిక కార్యనిర్వహణ



కార్యదర్శి డోంగ్రి. ప్రవీణ్ కుమార్, భారతీయ బౌద్ధ మహా సభ సీనియర్ నాయకులు దుర్గం.యశ్వంత్ రావు, చునర్కర్. తుకారాం, గేడం.రతన్, జై భీం సేన అధ్యక్షులు జాడి.వినోద్, గౌరవ అధ్యక్షుడు జాడి.అశోక్, కట్కర్. భీం రావ్, శ్రీకాంత్, నానాజీ, తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ ఉద్యోగం సమాజంలో విలువైంది

– జిల్లాలోని పోలీస్ సిబ్బందితో సెట్ కాన్ఫరెన్స్ – ఎస్పీ డాక్టర్ జి జానకి షర్మిల



**నిర్మల్ జిల్లా ప్రతినిధి మే 1 (ప్రజా జ్యోతి) :** అన్ని ప్రభుత్వ ఉద్యోగాల కన్నా పోలీసు ఉద్యోగం సమాజంలో విలువతో పాటు గౌరప్రధమైనదని నిర్మల్ జిల్లా ఎస్పీ డాక్టర్ జి జానకి షర్మిల అన్నారు గురువారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం నుండి వివిధ పోలీస్ స్టేషన్ల సిబ్బందితో సెట్ కాన్ఫరెన్స్ నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ సమాజంలో విలువ ఉన్న మన బాధ్యతలను గుర్తించి శాంతి భద్రతలు నేరాల్లో ప్రజలకు సహకరించి ఆ గౌరవాన్ని నిలబెట్టుకోవాలని కోరారు. జిల్లాల్లో ని వివిధ పోలీస్ స్టేషన్ లకు ఇదివరలో పంపిన పరికరాల ఉపయోగ గురించి కొత్తగా ఏర్పాటుచేసిన నారిశక్తి పోలీస్ అక్క ప్రోగ్రాంలో పైఆరా తీశారు మైనార్, డ్రైవింగ్ డ్రంక్ అండ్ డ్రైవ్ మీద శ్రద్ధ వహించి ఆయా పోలీస్ స్టేషన్ల ప్రాంతాలలో రోడ్డు ప్రమాదాలను నివారించాలన్నారు వివిధ కేసులకు సంబంధించిన సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టే ముందు వారికి అన్ని విధాల నేరం నిరూపన చేసే విధంగా అన్ని సాక్షాదారా లను కోర్టులో ఉంచి నేరస్థులకు శిక్ష పడేలా చూడాలని ఆదేశించారు ఈ సెట్ కాన్ఫరెన్స్ కార్యక్రమంలో ఎ.ఎస్.పి అవినాష్ కుమార్,రాజేష్ మీనా జిల్లాలోని ఇన్స్పెక్టర్లు ఆర్ఐలు ఎస్సైలు ఆర్ఎస్ఐలు ఐ టి,డి సి ఆర్ పి తో పాటు జిల్లా పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అగ్నికి ఆహుతీ అయినా జొన్న పంట పరిశీలన

- జొన్న పంట. పరికరాలు పరిస్థితి చూస్తున్న మండల్ తహసిల్దార్ కే శ్యామ్ సుందర్, ఆర్ ఐ నూర్ సింగ్ .రైతులు.
- అగ్ని ఆహుతీ అయిన జొన్న పంట చెల్లను పరిస్థితి అంచనా వేసిన రెవిన్యూ అధికారులు



**బజార్ హత్నూర్ ప్రజా జ్యోతి మే 1 :** బజార్ హత్నూర్ మండలంలోని దెగావ్, చింతల్ సాంగ్విశివారంలో బుధవారం రోజు రాత్రి ఆకస్మాత్తుగా అగ్ని ప్రమాదము సంబవించి జొన్న పంట చేళ్ళు అగ్నికి అహుతీ అయిన విషయం తెల్సుకొన్న బజార్ హత్నూర్ తహసీల్దార్ కే.శ్యామ్ సుందర్, మండల ఆర్ ఐ రాథోడ్ నూర్ సింగ్ ను గురువారం రోజు వెంట బెట్టుకొని కాలిన పంట చేళ్లకు వెళ్లి పరిస్థితి చూసి పరిశీలన చేసి అంచనా వేశారు.ఈ సమాచారం మేరకు మొఖ పై వెళ్ల విస్తీర్ణం 9.30 ఎకరముల భూమి లో 11 మంది రైతులకు పంట నష్టంతో పాటు వ్యవసాయం సామాగ్రి కాలిపోయిందని నిర్ధారణ చేశారు.పారీలు -2,స్పింక్లర్స్ -40, స్పింక్లర్స్ పైపులు -85, నౌజల్స్ -27,సోలార్-01,ఉన్నాయి.జొన్న పంట కాలిపోయినది సుమారు అంచనా విలువ 8,83,000/- ఆస్థి నష్టం జరిగిందని మండలరెవిన్యూ అధికారులు తెలిపారు.

# గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో మరమ్మత్తు పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్త



**ఆదిలాబాద్ బ్యూరో మే 1, (ప్రజా జ్యోతి) :** ఆశ్రమ పాఠశాలల్లో వివిధ అ భివృద్ధి పనులకు జరుగుతున్న మరమ్మతు పనులను త్వరిత గతిన పూర్తి చేయాలని ఐటిడి ఏ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా ఆదేశించారు. గురువారము సాయంత్రం ఆశ్రమ పాఠశాలలో జరుగుతున్న మరమత్తుల పై ఐటిడిఎ ప్రాజెక్ట్ -అధికారి ఖుష్బు గుప్తా ఉమ్మడి జిల్లాల డిఈలు,ఏఈ లతో' సమిక్ష సమావేశం నిర్వహించారు. ముందుగా డిఈ లకు, ఏఈ'లకు ఆశ్రమ పాఠశాలలో, ఏజెన్సి గ్రామలలో చెపడుతున్న మర మ్మత్తుల గురించి ఎంత వరకు పూర్తి చేశారని అడిగి తెలుసు కున్నారు.ఆశ్రమ పాఠశాల గేట్ల మరమత్తుల గురించి తెలుసు కొని అసంపూర్తిగా ఉన్న గేట్ల ను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. పని చేయని ఆర్ ఓ ప్లాంట్లను రిపేరు చేయించా లని సూచించారు. అంతే కా కుండా భోజన శాలల భవనాల (షెడ్లు%% నిర్మాణాలను వెంటనే పూర్తి చేయాలని తెలిపారు. మిగిలిన నిధులతో అవసరమై న ఆశ్రమ పాఠశాలలో వాచ్మెన్ గదులను నిర్మించా లని తెలిపా రు. వసతి గదులు, తరగతి గదుల మరమ్మత్తులు త్వరగా పూర్తిచెయించి అప్పగించాలని సూచించారు. కిటికీలు, విద్యు త్ తలుప్పులు రిపేరు చెయించాలని డిఈ, ఏఈలను ఆదే శించారు. అదనపు తరగతి గదులను నిర్మించాలని అన్నారు. అంగన్వాడీ, మోడల్ స్కూల్, మరుగుదొడ్లు, సెప్టిక్ ట్యాంక్‌లు, డార్మెట్రి గదుల నిర్మాణ



మరమ్మత్తు వెంటేనె పూర్తి చేయాలని ఇంజనీరు అధికారులకి సూచించారు. ప్రాథమిక ఆ రోగ్య కేంద్రలలో బర్త్ వెయిటిం గ్ గదుల నిర్మాణాలని మొద లు పెట్టాలని అధికారులకి తెలి పారు. పాఠశాలలో సెలవులు ముగియక ముందే అసంపూ ర్తిగా ఉన్న మరమ్మతులను ని ర్మాణాలను త్వరగా పూర్తి చేయాలనీ ఇంజనీర్ అధికారులకి ఆదేశించారు. ఈ కార్యక్ర మంలో ఈఈ తానాజీ, డిఈ శివ ప్రసాద్, డిఈసతీష్, ఉమ్మడి జిల్లా ఏఈలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విజయం సాధించాలంటే పట్టుదల అవసరం

పదవ తరగతి టాపర్లకు జిల్లా కలెక్టర్ అభినందన









**నిర్మల్ జిల్లా ప్రతినిధి, మే 1, (ప్రజాజ్యోతి) :** కష్టపడితే ఏదైనా సాధ్యం. విజయానికి పట్టుదలే పునాది అని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పేర్కొన్నారు. పదో తరగతి ఫలితాల్లో నిర్మల్ జిల్లా విద్యార్థులు ప్రతిభ కనబర్చారు. ప్రభుత్వ బాలుర గిరిజన ఆశ్రమ పాఠశాల, ఖానాపూర్‌కు చెందిన జాదవ్ ఈశ్వర్ 561 మార్కులతో జిల్లా టాపర్‌గా నిలవగా, భుక్యా గౌతమ్ 558 మార్కులు సాధించి ప్రతిభను చాటాడు. గురువారం జిల్లా కలెక్టర్ విద్యార్థులను స్వయంగా కలెక్టరేట్ లోని తన ఛాంబరులో శాలువాలతో సత్కరించి, మిఠాయిలు తినిపిస్తూ అభినందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పదో తరగతి ఫలితాల్లో జిల్లా విద్యార్థుల విజయం గర్వించదగిన విషయమన్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల కృషికి ఇది నిదర్శనమని వారికి శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న నాణ్యమైన విద్యా విధానం వల్లే ఈ ప్రతిభ వెలుగులోకి వచ్చింది అని వివరించారు. ఈ ఫలితాలు జిల్లా యంత్రాంగానికి నూతన ఉత్తేజానిస్తాయని పేర్కొన్నారు. కష్టపడితే ఎలాంటి లక్ష్యానికైనా చేరుకోవచ్చని, జీవితంలో ఉన్నత స్థానాల్లో నిలవాలంటే పట్టుదలతో చదవాలంటూ విద్యార్థులను ఉత్సాహపరిచారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతిభావంతులైన విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించేందుకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు నిరంతరం ప్రోత్సహించాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి అంబాజీ, సీపీఓ జీవరత్నం, వ్యాయామ ఉపాధ్యాయులు భుక్యా రమేష్, ఇతర ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# పల్లె పల్లెలో కార్మిక దినోత్సవ జెండా ఆవిష్కరణలు

- వేరువేరుగా వివిధ వామపక్షాల కార్యక్రమాలు పాల్గొన్న
- సీపీఐ,సిపిఐ ఎంఎల్ మాస్ లైన్
- సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ
- ఐఎఫ్‌టియు పార్టీలు



**ఖానాపూర్ మే 1(ప్రజా జ్యోతి) :** ప్రపంచ మే డే సందర్భంగా నిర్మల్ జిల్లా ఖానాపూర్ పాత తాలూకాలోని ఖానాపూర్ పట్టణం మండలంలోని పల్లె పల్లెల్లో తండాల్లో గ్రామ గ్రామన ఎర్రజెండాలు గురువారం రెవరపలాడాయి కార్మికుల శ్రమ కార్మిక పోరాటాలను స్పూర్తిగా తీసుకొని కార్మిక చట్టాలు పటిష్టంగా అమలు అయ్యేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూనుకోవాలని వామపక్షాలకు చెందిన సిపిఐ సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఐ ఎఫ్ టు



యు ప్రజాపంతా పార్టీలకు చెందిన జిల్లా స్థాయి నాయకులు వేరువేరుగా వివిధ గ్రామాల్లో కార్మిక జెండాలను ఎగరవే సారు ఈ



కార్యక్రమంలో మోటార్ సైకిల్ ర్యాలీ ఎల్ ఆర్ ఉపాలి ఆధ్వర్యంలో నిర్వహించగా నందిరామయ్య సునారికారి రాజేష్ నాగలి నరసయ్య సురేందర్ ఆడపు రాజేష్ అంకుష్ రావు జక్కుల రాజన్న గోనే స్వామి జక్కు మల్లక్క లింగు లతోపాటు ఇతర మండల గ్రామాల స్థాయి నాయకులు కార్యకర్తలతో కార్మిక జెండాలు ఎగరవేసి వెట్టి చాకిరి నుండి కార్మిక వ్యవస్థను వేరుచేసి పటిష్టంగా మార్చి చట్టాలు అమలు చేయాలని వివిధ కార్యక్రమాల్లో డిమాండ్ చేశారు.

## ఉపాధి హామీ కార్మికులతో కలిసి మేడే కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్



**బెజ్జూర్ మే01(ప్రజా జ్యోతి) :** మండల కేంద్రంలో గురువారం ఉపాధి హామీ పనులు జరుగుతున్న ప్రదేశాన్ని సందర్శించి కార్మికులతో మేటిలతో మాట్లాడుతూ పని ప్రదేశంలో ఖచ్చితంగా మాస్టర్ అందుబాటులో ఉంచాలని, కార్మికులకు టెంటు, మంచినీళ్ల సౌకర్యం కల్పించాలని వివరించారు. అంతర్జాతీయ కార్మిక దినోత్సవం. కార్మికుల దినోత్సవం సందర్భంగా ఉపాధి హామీ కార్మికులతో కలసి కేక్ కట్ చేసి మేడే శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ టిఏ రవీందర్,గ్రామ పంచాయతీ కార్యదర్శి తుకారం, మెటీలు రంగు సురేష్ గౌడ్, గుమ్ముల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో జైనూర్ ఏస్ ఐ రవికుమార్‌కి సన్మానం



**జైనూర్ మే 01 (ప్రజా జ్యోతి) :** కొమురం భీం అసిఫాబాద్ జిల్లా జైనూర్ పోలీస్ స్టేషన్ యాందూ నూతనంగా భాద్యతలు స్వీకరించిన రవి కుమార్ ఏస్ ఐ కి బిజెపి పార్టీ మండల ఆద్యక్షుడు మెశ్రం జ్ఞానేశ్వర్ ఆధ్వర్యంలో గురువారం రోజున సన్మానం చేశారు అనంతరం వారితో మాట్లాడుతూ ప్రతి ఒక్కరు పోలీస్ వారికి సహకరించాలి ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉంటాం అని ఏస్ఐ రవికుమార్ తెల్పారు. శాంతి భద్రతలకు అందరూ సహకరించాలని తెల్పారు ఈ కార్యక్రమంలో అర్జున్ దిలీప్ రూప్ దేవ్ గోపాల్ రూప్ దేవ్ సుదర్శన్ నాగోరావు సింగు చందు తదితరులు ఉన్నారు.

## ఖానాపూర్ మున్సిపాలిటీలో ఘనంగా కార్మిక దినోత్సవం





**ఖానాపూర్ మే 1(ప్రజా జ్యోతి) :** నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణ మున్సిపాలిటీ కార్యాలయంలో ప్రపంచ మే డే సందర్భంగా ఘనంగా కార్మికులు సిబ్బంది కార్మిక దినోత్సవం గురువారం నిర్వహించారు మొదట కార్మిక జెండాను ఆవిష్కరించి కార్మిక ఐక్యత వర్ధిల్లాలి అంటు నినాదాలు చేశారు ఈ కార్యక్రమంలో పరిశుద్ధ కార్మిక సిబ్బందితోపాటు ఇతర సిబ్బంది పాల్గొన్నారు. తదనంతరం ఇటీవల మహాల్గాం పాక్ ఉగ్రవాదుల దాడిలో మరణించిన కుటుంబాలకు ఆత్మశాంతి కలగాలని పట్టణ మున్సిపల్ కార్మిక సిబ్బంది రెండు నిమిషాలు మౌనం పాటించారు.

## వెడ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇరువురికి ఆర్థిక సాయం



**ఖానాపూర్ మే 1(ప్రజా జ్యోతి) :** ఖానాపూర్ నియోజకవర్గంలో స్థానిక ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ వ్యవస్థాపకులుగా ఏర్పాటైన వెడ్మ ఫౌండేషన్ ద్వారా ప్రజలకు ఆపత్కాలంలో అప్పన్న హస్తం అందిస్తున్నారు ఈ సందర్భంగా పెళ్లిళ్ల దహన సంస్కారాలు లాంటి కార్యక్రమాలకు ధన వస్తురుపేన అండగా నిలుస్తుంది ఈ సందర్భంగా గురువారం మేడే రోజు ఉట్నూరు మండల కేంద్రంలోని మేమేం పుర కాలనీకి చెందిన సయ్యద్ సలీం ప్రమాదవశాత్తు గాయపడ్డారు. ఈ మేరకు ఆయనకు 10వెల రూపాయల నగదు ఉట్నూర్ మండల కేంద్రంలోని శాంతినగర్ కాలనీకి చెందిన సలాది అనిత క్యాన్సర్ వ్యాధిగ్రస్తురాలకి 5వేలు రూపాయల నగదు ఫౌండేషన్ ద్వారా వైస్ చైర్మన్ కోరంగ అక్షయ్ తదితరులతో కలిసి ఇరువురికి ఆర్థిక సహాయం అందజేశారు.

## క్యాన్సర్ వ్యాధిగ్రస్తురాలి పరామర్శ ఆర్థిక సహాయం

ఇందిరమ్మ ఇల్లు హామీ ఇచ్చిన ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు పటేల్



**ఖానాపూర్ మే 1(ప్రజా జ్యోతి) :** ఖానాపూర్ నియోజకవర్గం లోని ఉట్నూర్ మండలం బిర్సాయిపెట్ గ్రామానికి చెందిన ముడుగు లక్ష్మీ గత కొంత కాలంగా క్యాన్సర్ వ్యాధి బారిన పడి బాధపడుతున్నారు. విషయం తెలుసుకున్నఎంఎల్ఏ.వెడ్మ బొజ్జు పటేల్ ఆమె ఇంటికి వెళ్లి గురువారం పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్నారు పూరి గుడిసెల్లో నివాసముంటున్న ఆమె కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ పథకంలో మొదటి విడతలో ఇండ్లు ఇస్తామని హామీ ఇచ్చారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే తనవంతుగా బాధితురాలికి ఆర్థిక సహాయాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 139వ మే డే కార్మికుల దినోత్సవం

గ్రామ గ్రామాల్లో ఘనంగా కార్మికుల దినోత్సవ జండా ఆవిష్కరణలు





**బజార్ రత్నూర్ ప్రజాజ్యోతి మే 1 :** బజార్రత్నూర్ కేంద్రంలో మే డే సందర్భంగా. భవన నిర్మాణ కార్మికులు. అంగన్వాడి టీచర్లు ఆయలు ఆశా వర్కర్లు తపి మేస్త్రీలు లేబర్లు అందరూ కలిసి ఐక్యమత్యంతో 139 వ మేడే కార్మిక దినోత్సవం గురువారం నిర్వహించారు మొదట కార్మిక జెండాను ఆవిష్కరించి కార్మిక ఐక్యత వర్ధిల్లాలి అంటు నినాదాలు చేశారు. మరియు బజార్రత్నూర్ మండలంలోని ఆయా పల్లెల్లో తండాల్లో గ్రామ గ్రామాన ఎర్రజెండలు రెపరెపలాడాయి కార్మికులు శ్రమ కార్మిక పోరాటాలను స్పూర్తిగా తీసుకొని కార్మిక చట్టాలు పటిష్టంగా అమలు అయ్యేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూనుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కీర్తి రమణ. మండల కార్యదర్శి రవీందర్. రఘునాథ్ . రాజు పిట్ల లక్ష్మణ్. సూరి. రోహిదాస్. ప్రేమ్ దాస్. మల్లేష్. కైలాస్. రాంచందర్. ఆయా గ్రామాల కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## ఉరి వేసుకొని యువకుడి మృతి

– శివాజీ నగర్‌లో విషాదం



**ఖానాపూర్ మే 1 (ప్రజా జ్యోతి) :** ఖానాపూర్ పట్టణంలోని శివాజీ నగర్ వీధికి చెందిన జక్కుల తరుణ్ (సిద్దు) అనే 24 సంవత్సరాలు గలయువకుడు శనికావేశంలో ఆత్మహత్య చేసుకున్నాడు. గురువారం తెల్లవారుజామున విషయం తెలియడంతో కుటుంబ సభ్యులతో పాటు శివాజీ నగర్ వీధిలో విషాదఛాయలు అలముకున్నాయి దీనికి ప్రేమ విషయమే కారణమని ఖానాపూర్ పోలీస్ స్టేషన్ ఎసెచ్ఓ ఏ లక్ష్మీనారాయణ తెలిపారు. జీవితంపై విరక్తి చెంది. ఇంట్లో ఎవరు లేని సమయంలో చీరతో దూలానికి ఉరి వేసుకొని ఆత్మ హత్య చేసుకున్నాడని మృతుని తండ్రి ఇందూర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని, లక్ష్మి నారాయణ ఏఎస్ఐ ఒక ప్రకటనలో తెలిపారు.

# అక్షర స్కూల్లో విజయకేతనం

– పదవ తరగతిలో మంచి మార్కులు సాధించిన విద్యార్థులు
– విద్యార్థులను అభినందించిన స్కూల్ కరస్పాండెంట్, ప్రిన్సిపాల్



**గద్వాల (ప్రజా జ్యోతి) మే 01:** జోగులంబ గద్వాల జిల్లా కేంద్రంలో ఉన్నటువంటి విశ్వం అక్షర కాన్సెప్ట్ స్కూల్10వ తరగతి పరీక్షా ఫలితాలలో అసాధారణ ఫలితాలు అందించిన విశ్వం అక్షర కాన్సెప్ట్ స్కూల్ ఏప్రిల్ 30 తేదీన పదవ తరగతి ఫలితాలను విడుదల చేసిన అనంతరం గద్వాల జిల్లా కేంద్రంలో ఉన్నటువంటి విశ్వం అక్షర కాన్సెప్ట్ స్కూల్లో విద్యార్థులకు మంచి విద్యను అందించి 10వ తరగతిలో తనదైన శైలిలో విద్యార్థుల్ల ద్వారా మంచి మార్కులతో విజయం పొందించడం జరిగింది. కరస్పాండెంట్,ప్రిన్సిపాల్ మాట్లాడుతూ..లక్షల్లో ఫీజులు ఉండి,వందల్లో విద్యార్థులు ఉంటే వచ్చే ఫలితాల కన్నా కేవలం 18 మంది సాధారణ విద్యార్థులతో విజయ దుందుభి మోగించిన విశ్వం అక్షర 1,)565,562,534,509, 2)505,500 తో పాటు 500 పైన మార్కులు సాధించిన విద్యార్థులు -063)400 పైన మార్కులు సాధించిన విద్యార్థులు-13100% ఫలితాలుఏంటి అక్షర గొప్పతనం అంటే ఐఐటి ఉచిత శిక్షణ బేసిక్ కంప్యూటర్ ఉచిత శిక్షణ సాధారణ ఫీజులు అనుభవం గల అధ్యపక బృందం,ఇంటర్ ఫలితాల్లో కూడా మన విద్యార్థుల విజయదుందుభి.ఇంతటి ఘన విజయాన్ని సాధించిన విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ పత్తి శ్రీధర్,డైరెక్టర్ పత్తి హరిత ప్రిన్సిపల్ రత్నం, ప్రత్యేకంగా అభినందించారు.

# కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్ల రద్దుకై పోరాడుదాం: బీరెల్లి దానయ్య








**గద్వాల (ప్రజా జ్యోతి) మే 01:** గద్వాల జిల్లా వెంకటోని పల్లి గ్రామంలో, మే డే సందర్భంగా పి వై ఎల్,జిల్లా అధ్యక్షుడు.బీరెల్లిదానయ్య అధ్యక్షతన ఐఎఫ్టియు జిల్లా కమిటీ సభ్యుడు రంగస్వామి జండా ఆవిష్కరణ నిర్వహించారు.అనంతరం కార్మికులను ఉద్దేశించి పి వై ఎల్,జిల్లా అధ్యక్షుడు.బీరెల్లి దానయ్య మాట్లాడుతూ.. కార్మికులు పోరాడి సాధించుకున్న 44 చట్టాలను అమలు చేసి దేశంలో ఉన్న 50 కోట్ల మంది కార్మికుల సమస్యలను పరిష్కరించవలసిన బాధ్యత నరేంద్ర మోడీ ప్రభుత్వం విస్మరించడం శోచనీయమని అన్నారు. మోడీ ప్రభుత్వం కార్పోరేట్ అధిపతులు అంబానీ,ఆదానీ లకు ప్రజా సంపదను కట్టబెట్టెందుకే కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను తెచ్చి కార్మిక వర్గానికి మరణశాసనం విధించారని వారు అన్నారు.అన్నదాత రైతన్న అంటూ భారత వ్యవసాయ రంగాన్ని బలిపీఠం ఎక్కిస్తున్న నరేంద్ర మోడీ రైతు వ్యతిరేక విధానాలను నిరసించాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వ కార్మిక రైతు వ్యతిరేక విధానాలను, అన్యాయాన్ని ప్రశ్నిస్తే, కార్మికుల్ని,నిర్బంధిస్తుందని వారు తెలిపారు.కేంద్ర సర్కార్ ఫాసిస్ట్ పాలన కొనసాగిస్తూ,ఎమర్జెన్సీని మరిపిస్తోందని వారు అన్నారు.కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులందరినీ వెంటనే పర్మినెంట్ చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మి వేయడం ఆపి, రక్షించాలని,వారు డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు 2016 అక్టోబర్ 26 తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం వెంటనే అమలు చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.139,వ మేడే సందర్భంగా, సిపిఐ,ఎంఎల్,న్యూ డెమోక్రసీ పార్టీ,జాతీయ కమిటీ ప్రత్యేకంగా పిలుపునిచ్చిందని వారు తెలిపారు.ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టి ఐక్యతను విచ్ఛిన్నం చేస్తూ,లౌకిక విలువలను పాతరేస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.8 గంటల పని విధానాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. దేశంలోని కార్మికులందరికీ పీఎఫ్,ఈఎస్ఐ చట్టాలను అమలు చేయాలని నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.స్వేచ్ఛ భారత్ లో అగ్ర భాగాన ఉన్న గ్రామపంచాయతీ, మున్సిపల్ కార్మికులకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక నిధి కేటాయించి, ఉద్యోగాలు పర్మినెంట్ చేయాలని,సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులను పర్మనెంట్ చేయాలని, డిమాండ్ చేశారు. చికాగో అమరవీరుల అమరత్వం స్ఫూర్తితో మేడే సభలు నిర్వహించి, కార్మిక ఉద్యమానికి సమర శంఖం పూరించాలని కార్మిక లోకానికి పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో. పరుశరాముడు,ఆటో శీను,శివ,చిన్న పరుశరాముడు, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులకు మే డే శుభాకాంక్షలు రంగారావు

– మన హక్కులను కాపాడుకోవడానికి మనం ఐక్యతతో పోరాడాలి – లేబర్ కోడ్ల పట్ల కార్మికులు అప్రమత్తంగా ఉండాలి



**గద్వాల (ప్రజా జ్యోతి) మే 01:** గద్వాల ఎల్ఐసి బ్రాంచ్ ఆవరణలో మే డే సందర్భంగా గద్వాల ఎల్ఐసి బ్రాంచ్ ప్రధాన కార్యదర్శి బి,రంగారావు మే డే జెండాను ఆవిష్కరించిన అనంతరం కార్మికులకు శుభాకాంక్షలు తెలిపిరు.బి రంగారావు మాట్లాడుతూ..మే డే స్ఫూర్తితో హక్కులు నిలబెట్టుకోవడం కోసం అదనపు సౌకర్యాల కోసం మరింత ఉధృతంగా ఐక్య పోరాటాలు చేయడమే మన ముందున్న కర్తవ్యం. భారత రాజ్యాంగం కల్పిస్తున్న ప్రాథమిక హక్కులు ప్రజాస్వామ్యం లౌకిక తత్వం స్ఫూర్తిని దెబ్బతీస్తున్నాయి. ప్రధానంగా రాజ్యాంగం కల్పించిన జీవించే హక్కు పని హక్కు సమిష్టి తత్వం నీరుగారుస్తున్నది కార్మిక వర్గంలో చీలుకలు తీసుకువచ్చి పెట్టుబడిదారులకు ప్రయోజనం కల్పిస్తున్నాయి కేంద్ర ప్రభుత్వాలు.ఆనాడు 1986 మే 1 నుండి 4వ తారీఖు వరకు చికాగో నగరాన ఎనిమిది గంటల పని కోసం కార్మికులు పోరాడుతుంటే పోలీసు కాల్పులు బాంబు దాడులు నాయకుల ఉరితీతలతో ఎరుపెక్కిన ఎర్రజెండా విశ్వవ్యాప్తంగా ప్రతిఘటన పోరాటాలు తీవ్రం చేసింది.ఎనిమిది గంటల పని దినం సాధించుకున్నది.పని గంటలు తగ్గింపు కోసం చేసే పోరాటం నిజమైన వర్గ పోరాటం అని ఆనాడు కారల్ మార్క్స్ నొక్కి చెప్పారు.అందుకే పెట్టుబడి దారి వర్గం ఆనాటి నుండి ఈనాటి వరకు పని గంటలు పెంచి కార్మికుల శ్రమను దోచుకొని దోచుకుని లాభాలు గడించాలని ఆశపడుతున్నారు అభివృద్ధి చెందిన దేశాల్లో వారానికి ఐదు రోజులు పని గంటలు.రోజుకు 7 గంటల పని అమలులో ఉంది.దీనికి భిన్నంగా మన దేశంలో 12 గంటల పని దినం ఉండాలని డిమాండ్ ముందుకు తెస్తున్నారు.కాబట్టి కార్మిక లోకమంతా ఏకం కావాలని కోరుచున్నాను. బ్రాంచ్ మేనేజర్ చండీశ్వర్ గారు మాట్లాడుతూ ఎంతో మంది రక్తం చిందిస్తే గాని ఈరోజు ఈ మేడే జరుపుకుంటున్నాం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సూరజ్,రాఘవేంద్ర, శివశంకర్,కృష్ణ చైతన్య, సుదర్శన్ శెట్టి, తదితరులు పాల్గొన్నారు.

# కులగణన చేస్తున్నందుకు భారత ప్రధానికి పాలాభిషేకం





**మహబూబ్నగర్ బ్యూరో( ప్రజా జ్యోతి) మే.1** గత 90 సంవత్సరాల బీసీల కులగనన కలని మన ప్రియతమ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ సహకారం చేస్తున్నందుకు వారికి కృతజ్ఞతలు తెలుపుతూ పాలాభిషేకం చేయాలని రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు గురువారం నాడు ఉమ్మడి గండీడ్ మహమ్మదాబాద్ మండలాలలో దేశ పల్లి ఎక్స్ రోడ్ (నంచర్ల గేట్)లో మన ప్రియతమా ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ గారికి పాలాభిషేకం చేయడం జరిగింది. అనంతరం మండల అధ్యక్షులు మూస నరసింహ ఇన్ని రోజులు జనాభా లెక్కలు చేశారు తప్ప తగిన రిజర్వేషన్లకు నోచుకోలేని బీసీలను మభ్యపెట్టడతూ వచ్చారు కులగణన వలన అన్ని కులాలకు తగిన న్యాయం జరుగుతుంది అని అన్నారు పేదల పక్షం ఆలోచించేది కేవలం మోదీ బిజెపి మాత్రమే అని తెలియజేశారు కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కాశీనాథ. ఉపాధ్యక్షులు చౌదరి శ్రీనివాసులు , ఓబిసి మోర్చా కొత్తపల్లి కృష్ణయ్య, లక్ష్మయ్య,చాకలి హనుమయ్య ,హరి ప్రసాద్, భూత్అధ్యక్షులురాజు, తిరుమలేష్ ఆంజనేయులు ,నవీన్ అంజయ్య,మండల నాయకులు కార్యకర్తలు బీసీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని హర్షం వ్యక్తం చేశారు

# కులగణన విషయంలో కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకమైంది

– బీజేపీ రాష్ట్ర కోశాధికారి భండారి శాంతికుమార్



**మహబూబ్నగర్ బ్యూరో.( ప్రజా జ్యోతి) మే1** భారతదేశ ప్రగతికి కులగణన పునాది వంటిదని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కోశాధికారి భండారి శాంతికుమార్ అన్నారు. మహబూబ్ నగర్ లోని బీజేపీ కార్యాలయంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఫోటోకు భండారి శాంతికుమార్ పూలాభిషేకం చేసిన అనంతరం విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కులగణనతో పాటు జనగణనను అత్యంత పారదర్శకంగా నిర్వహిస్తామని కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకోవడం హర్షించదగ్గ విషయమని ఆయన పేర్కొన్నారు. అభివృద్ధి అంటే ఆర్థిక అసమానతలను తొలగించడమే అభివృద్ధి అని ఆయన వివరించారు. 1931 కంటే ముందు వరకు అంటే 1881 నుండి 1931 మధ్య కాలంలో బ్రిటిష్ ప్రభుత్వం జనగణనతో పాటు కులగణనను కూడా చేసి జనాభా లెక్కలతో మహిళలు ఎంత మంది, పురుషులు ఎంత మంది, వెనకబడిన వారు ఎంతమంది అని తెలుసుకున్నారని శాంతికుమార్ పేర్కొన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం దిక్కుమాలిన రాజకీయాలు చేస్తూ కులగణన గురించి ఆలోచించలేదని ఆయన ఘాటుగా ఆరోపించారు. మతపరమైన రిజర్వేషన్లు వద్దని చెప్పినా ముస్లింలను కూడా బీసీల కింద గుర్తించి కులగణన యొక్క లక్ష్యాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం తారుమారు చేసిందని శాంతికుమార్ విమర్శించారు. రాజ్యాంగంలోని అధికరణ 246 ప్రకారం " గణన " అనేది కేంద్ర జాబితాలో 69 వ అంశంగా ఉందని, అందువల్లన జనగణన, కులగణన బాధ్యతను పూర్తిగా కేంద్రం పరిధిలోనిదని కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ స్పష్టం చేసిన విషయాన్ని ఆయన వివరించారు. భారతదేశం మరింత అభివృద్ధి పథంలో నడిచేందుకు ఈ కులగణన కీలకమైనదని శాంతికుమార్ వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పద్మాకుల బాలరాజూ, మాజీ కౌన్

## ప్రభుత్వ కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలి

– దళారులను నమ్మి మోసపోవద్దు
– ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి







**నాగర్ కర్నూల్, మే 01 ప్రజా జ్యోతి** బిజినపల్లి మండలం ఖానాపూర్ గ్రామంలో PACS ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం ఎమ్మెల్యే Dr.కూచుకుళ్ల రాజేష్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం గ్రామాల్లోనే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి సకాలంలో ధాన్యం కొంటున్నామని, సన్నరకం వడ్లకు క్వింటాకు 500 రూపాయల బోనస్ ఇచ్చి ప్రభుత్వం ప్రోత్సహిస్తోందన్నారు.రైతులు ప్రభుత్వ కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలని, దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు. ఈ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు, రైతులు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సీఐటీయు ఆధ్వర్యంలో మే డే వేడుకలు



**మహబూబ్నగర్ బ్యూరో.( ప్రజా జ్యోతి) మే1** గండీడ్: మండల కేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో ఘనంగా మేడే వేడుకలు నిర్వహించారు.అనంతరం మండల సిఐటియు నాయకులు భీమయ్య మేడే జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమం గుమ్మడల చెన్నయ్య అధ్యక్షతన జరిగింది. ముందుగా అమరుడు, కార్మిక నాయకుడు, రాజు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా అధ్యక్షులు నర్సింలు, కాంగ్రెస్ మండలాధ్యక్షులు జితేందర్ రెడ్డి, మాట్లాడుతూ మే డే అమరవీరుల స్ఫూర్తితో, మే 20న జరిగే సార్వత్రిక సమ్మెను కార్మికులు రైతులు కూలీలు, అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్మికులు పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేస్తూ, నాలుగు లేబర్ కోడలు తీసుకొచ్చి కార్మిక కర్షక, కూలీల, వ్యతిరేకి , అయినటువంటి మోడీ ప్రభుత్వంపై ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. లేబర్ కోడులు రద్దు అయ్యే వరకు, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్, కార్మికులకు కనీస వేతనం దక్కేవరకు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. కార్మికులను శ్రమను దోచి, పెట్టుబడిదారులకు కోట్ల ఆదాయాన్ని సమకూరుస్తున్న మోడీ ప్రభుత్వంపై కార్మికులంతా గర్జించాలని కోరారు. ఈ మేడే, కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి, ఎండి సలీం, ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ లక్ష్మీనారాయణ, కాంగ్రెస్ నాయకులు టి గోపాల్ రెడ్డి, శ్రీనివాసరెడ్డి సిఐటియు, జూలపల్లి రాజు, నాయకులు మహేందర్ , హెచ్ వెంకటయ్య పాల్గొన్నారు. సల్కరిపేట గ్రామంలో సిఐటియు నాయకులు పకీరప్ప జెండా ఎగురవేసి మాట్లాడారు. రంగారెడ్డి పల్లి గ్రామంలో సిఐటియు నాయకులు వివేక్ , వెన్నచెడు గ్రామంలో బసప్ప, జెండాలు ఎగురవేసి ప్రసంగించారు.

# ఘనంగా ప్రపంచ కార్మికుల దినోత్సవం



**గద్వాల మే 01(ప్రజాజ్యోతి ప్రతినిధి):** ప్రపంచ కార్మికుల దినోత్సవ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సీనియర్ జడ్జి వి.శ్రీనివాస్ పాల్గొన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని కార్మికుల దినోత్సవం సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వి.శ్రీనివాసులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కార్మికుల యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్మికుల యొక్క చట్టాల గురించి వివరించారు.కార్మికులందరూ లేబర్ కార్డు,ఇస్రం కార్డు ప్రతి ఒక్క కార్మికుడు కలిగి ఉండాలని అన్నారు. ఈ కార్డుల వల్ల ప్రభుత్వం యొక్క సదుపాయాలని వినియోగించుకోవచ్చు అన్నారు.దళారులను నమ్మి మోసపోవద్దని మీసేవ కేంద్రం ఉపయోగించుకోవాలన్నారు.వారి యొక్క సమస్యలను దరఖాస్తు రూపంలో జిల్లా న్యాయ విజ్ఞాన సదస్సుకు అందచేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ వేణుగోపాల్, మోయిన్ పాషా అడ్వకేట్లు వి.రాజేందర్, బి.శ్రీనివాసులు, లక్ష్మణ స్వామి, తదితరులు పాల్గొన్నారు.

# మేడే చరిత్ర ఒక శ్రమ గాధ

– సీపీఐ కార్యదర్శి వర్గసభ్యుడు ఎం బాలనరసింహ





**నాగర్ కర్నూల్ (టౌన్) మే 02 ప్రజా జ్యోతి** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని బస్టాండ్ సెంటర్లో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో మరియు కుమ్మెర ఆటో స్టాండ్ దగ్గర ఏఐటియుసి ఆధ్వర్యంలో మే డే సందర్బంగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు ఎం.బాలనరసింహ హాజరై జెండా ఆవిష్కరించగా కార్యక్రమానికి ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మారేడు శివశంకర్ అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా బాలనరసింహ గారు మాట్లాడుతూ..మే 1 మేడే అంటే ఇది కేవలం ఒక తేదీ కాదని కార్మికుల రక్తంతోరాసిన చరిత్ర అని శ్రమ గౌరవం కోసం నిలిచిన రోజని అన్నారు.19వ శతాబ్దంలో చికాగో వీధుల్లో ప్రారంభమైన ఈ పోరాటం, ఫ్యాక్టరీ గోడల మధ్య నలిగిన కార్మిక గుండెల చప్పుడుగా ప్రపంచవ్యాప్తంగా గుండెల్లో చోటు సంపాదించిందని, అంతర్జాతీయ కార్మిక దినోత్సవంగా జరుపుకునే మేడే కార్మికుల త్యాగాలను, ఐక్యతను, సామాజిక న్యాయం కోసం నిరంతర పోరాటాన్ని స్మరించే రోజని అన్నారు.19వ శతాబ్దంలో పారిశ్రామిక విప్లవం కార్మికుల జీవితాలను మార్చివేసిందని, ఈ మార్పు దుర్భరమైన పరిస్థితులను తెచ్చిపెట్టిందన్నారు. అన్యాయానికి వ్యతిరేకంగా కార్మిక సంఘాలు ఏర్పడ్డాయని 8 గంటల పని, 8 గంటల విశ్రాంతి, 8 గంటల వ్యక్తిగత జీవనం అనే నినాదంతో ఉద్యమాలు ఊపందుకున్నాయని, ఈ పోరాటం మేడే ఆవిర్భావానికి పునాది వేసిందని అన్నారు. మేడే కేవలం సెలవు దినం కాదు, కార్మికుల శ్రమ గౌరవాన్ని, ఐక్యతను, సామాజిక న్యాయాన్ని గుర్తుచేసే రోజని, మేడే కార్మికుల పోరాటస్ఫూర్తిని రగిలిస్తోందన్నారు. కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఆనంద్ జి,వార్ల వెంకటయ్య, మర్యాద వెంకటయ్య, బిజ్జ శ్రీనివాస్, బండి లక్ష్మీపతి, చిన్నపాగా శ్రీను, గోపి చారి, కోట్ర శేకర్, కొత్త రామస్వామి, వెంకటస్వామి, వెంకటేష్, శివకృష్ణ, బాల పేరు, లక్ష్మయ్య, సర్దార్, భీమయ్య తదితరులు పాల్గొన్నారు.

# అనుమానాస్పదంగా యువకుడు మృతి



**నాగర్ కర్నూల్, మే 01 ప్రజా జ్యోతి** అనుమానాధాస్పద స్థితిలో యువకుడు మృతి చెందిన సంఘటన తాడూర్ మండల పరిధిలోని సిరసవాడ గ్రామంలో గురువారం చోటు చేసుకుంది.వివరాల్లోకి వెళితే సిరసవాడ గ్రామానికి చెందిన మంగలి రమేష్(30) అదే గ్రామంలో తన కులవృత్తి చేసుకుంటూ జీవనం సాగించేవాడు.గురువారం ఉదయం నిద్రిస్తున్న రమేష్ ను లేపడానికి వెళ్ళిన నాయనమ్మకు కిటికీ నుంచి చున్నీతో ఉరేసుకొని విగతజీవిగా కనిపించాడు.అది చూసిన నాయనమ్మ తన మనవడు అనుమానాస్పదంగా మృతి చెందినట్లు గుర్తించి బోరున విలపించడంతో చుట్టుపక్కల వారు వచ్చి పోలీసులకు సమాచారం ఇచ్చినట్లు స్థానికులు తెలిపారు.మృతి చెందిన రమేష్ ఒంటిపై రక్తపు మరకలు,గాయాలు ఉండడంతో గ్రామస్తులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. మృతదేహాన్ని పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం నాగర్ కర్నూల్ ఏరియా ఆస్పత్రికి తరలించినట్లు స్థానికులు తెలిపారు.

# విద్యుత్ షాక్తో తల్లి కొడుకు మృతి

– పరామర్శించిన ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి



**నాగర్ కర్నూల్, మే 01 ప్రజా జ్యోతి** నాగర్ కర్నూల్ నియోజికవర్గం తాడూరు మండల పరిధిలోని తుమ్మలసూరు గ్రామంలో విషాదం చోటు చేసుకుంది. పిండిగిర్ని దుకాణంలో విద్యుత్ షాక్తో తల్లి జయంమ్మ(40),కొడుకు శ్రీకాంత్(15) మృతి చెందారు. పిండిగిర్ని నడుపుతుండగా శ్రీకాంత్ విద్యుత్ షాక్కు గురైన నేపథ్యంలో కొడుకును రక్షించుకునే ప్రయత్నంలో తల్లి జయమ్మ కూడా షాక్కు గురికావడంతో కొడుకుతో పాటు తల్లి మృతి చెందింది.విషయం తెలిసిన వెంటనే ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్ రెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి మృతదేహాలను చూసి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రభుత్వం తరపున ఆదుకుంటాం అని అన్నారు.

# కార్మిక పోరాట స్ఫూర్తి చిహ్నమే మే డే

• కార్మిక హక్కులను కాలరాస్తున్న కేంద్రం
• సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఆదరి శ్రీనివాస్



**భీమదేవరపల్లి మే 1 ప్రజా జ్యోతి :** శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా శ్రమ గౌరవం కోసం కార్మిక పోరాట స్ఫూర్తి చిహ్నం, కార్మికుల రక్తంతో రాసిన చరిత్రే మేడేనని, కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్మిక హక్కులను కాలరాస్తుందని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఆదరి శ్రీనివాస్ అన్నారు. గురువారం 139వ మేడే సందర్భంగా భీమదేవరపల్లి మండలం లోని కొత్తకొండ, ముల్కనూర్ తదితర గ్రామాలలో కార్మికులు మే డే ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. ములకనూర్ లో సిపిఐ ఆధ్వర్యంలో జరిగిన మేడే వేడుకల్లో ముఖ్య అతిథిగా హాజరై అరుణ పతాకాన్ని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఆదరి శ్రీనివాస్ ఆవిష్కరించారు. అనంతరం ఈ సందర్భంగా ఆదరి శ్రీనివాస్ మాట్లాడుతూ 1886న చికాగోలో శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా 8 గంటల పని దినం కోసం కార్మికులు సాగించిన పోరాటంలో చికాగోలోని హేమార్కెట్ స్క్వేర్‌లో కార్మికులు శాంతియుత ర్యాలీ చేస్తుండగా, కార్మిక ఉద్యమాన్ని అణిచివేసేందుకు పెట్టుబడిదారులు పోలీసులతో కార్మికులపై కాల్పులు జరిపించడం జరిగిందని, ఈ హింసాకాండలో ఎంతో మంది కార్మికులు చనిపోయారని, అదేవిధంగా అనేక మంది కార్మికులు గాయపడ్డారని, ఆ కార్మికుల రక్త దర్పణం నుండి కార్మికుల ప్రాణత్యాగాల, ఐక్యత నుండి పుట్టిందే ఎర్ర జెండా మేడే అని అన్నారు. ఆ పోరాట ఫలితమే కార్మికులకు హక్కులు సిద్ధించాయని కొనియాడారు. కాని కేంద్ర బిజెపి ప్రభుత్వం 100 సంవత్సరాలకు పైగా కార్మికులు ఎన్నో పోరాటాలు ప్రాణత్యాగాలు చేసి సాధించుకున్న 44 చట్టాలను రద్దు చేసి 4 కోడ్ లుగా తీసుకరావడం జరుగుతుందన్నరు. అంటే సామాన పనికి సమాన వేతనం అడిగే హక్కు, సమ్మె చేసే హక్కు సంఘం పెట్టుకునే హక్కు ఇలా చెప్పుకుంటూ పోతే కార్మికులు పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేయడంతో పాటు 8 గంటల పని దినాన్ని 12 గంటలకు పెంచుతుందన్నరని ఆందోళన వ్యక్తం చేశారు. కార్మికులు సాధించుకున్న 44 చట్టాలను రద్దు చేయడం అంటే దేశంలో అన్ని రంగాలలో పని చేస్తున్న 55 కోట్ల కార్మికులను మోసం చేసి ఆధాని అంబానీ పెట్టుబడి కార్పొరేట్ శక్తులకు దేశ చేస్తూ సంపాదను అప్పనంగా అప్ప చెప్పి కార్మికవర్గాన్ని బానిస యుగానికి తీసుకుపోయే కుట్రలు చేస్తుందని మండి పడ్డారు. కార్మికులందరు ఏకతాటిపైకి వచ్చి కార్మిక హక్కుల కోసం పోరాటాలకు సిద్ధం కావాల్సిన అవసరం ఆసన్నమైందన్నారు. ఈ మేడే కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు కొంగల రామచంద్రారెడ్డి, నాయకులు ఆదరి రమేష్, మార్పు కృష్ణారెడ్డి, సుంచు కుమారస్వామి, సంజీవరెడ్డి, బోడ బాలరాజు, ఖమ్మంపల్లి కిషోను, గౌడ తిరుపతి, జగన్ తదితరులు పాల్గొన్నారు.

# కొత్తకొండ జెడ్పిహెచ్ఎస్‌లో సమ్మర్ ఫన్ క్యాంప్ ప్రారంభం

మండల విద్యాధికారి ఎం.సునీతరాణి





**భీమదేవరపల్లి మే 01 ప్రజా జ్యోతి :** కొత్తకొండ జెడ్పిహెచ్ఎస్ లో సమ్మర్ ఫన్ క్యాంప్ ప్రారంభించిన మండల విద్యాధికారి ఎం. సునీతరాణి మండలంలోని కొత్తకొండలో నిర్వహించబడుతున్న సమ్మర్ ఫన్ క్యాంప్ 2025 మే 01న ఉత్సాహభరితంగా ప్రారంభమైంది. ముఖ్య అతిథిగా హాజరైన మండల విద్యాధికారి ఎం. సునీతరాణి క్యాంప్‌ను ప్రారంభించి విద్యార్థులకు ఉత్తేజాన్ని కలిగించారు. ఈ శిబిరం ద్వారా విద్యార్థులకు చిత్రలేఖనం, చేతి పనులు, హ్యాండ్ రైటింగ్,శిక్షణా అంశాలు అందించబడుతున్నాయి. క్యాంప్ మే 12 వరకు ప్రతి రోజు ఉదయం 8 గంటల నుండి 11 గంటల వరకు జరుగుతుంది. ఇంచార్జ్ టీచర్ ఎస్. విజయ్ కుమార్ సమన్వయంతో శిబిరం విజయవంతంగా నిర్వహించబడుతోంది. శిక్షణను అందిస్తున్న ఇన్‌స్ట్రక్టర్లు ముంజాల శ్రీకాంత్, నోముల శ్రీనివాస్ విద్యార్థులతో అనురాగపూర్వకంగా వ్యవహరిస్తూ, నైపుణ్యాల వికాసానికి తోడ్పడుతున్నారు. ఈ సందర్భంగా సునీతరాణి మాట్లాడుతూ ఈ తరహా క్యాంపులు విద్యార్థుల్లో ప్రతిభ, సృజనాత్మకత, సామూహిక చైతన్యం పెంపొందించడంలో ముఖ్య భూమిక వహిస్తాయి అని తెలిపారు. అదేవిధంగా పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులు 100కు 100 శాతం ఉత్తీర్ణత సాధించడంతో విద్యార్థులను ఎంఈఓ సునీత రాణి, ఉపాధ్యాయ బృందంఅభినందించారు. తల్లిదండ్రులు స్థానికులు ఈ కార్యక్రమాన్ని అభినందిస్తూ, పాఠశాల యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# శివకంఠ మాల కులస్తుల అధ్యక్షులుగా సిద్ధమల్ల కృష్ణ





**భీమదేవరపల్లి మే 01 ప్రజా జ్యోతి :** శివకంఠ మాల కులస్తుల అధ్యక్షులుగా సిద్ధమల్ల కృష్ణను మాల కులస్తు లు ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు కుల సంఘం నాయకులు తెలిపారు. మే1 జరిగిన సమావేశంలో కొత్త పెద్దమనిషి ఎంపిక ప్రస్తుత అధ్యక్షులు సిద్ధమల్ల కుమారస్వామి ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా సిద్ధమల్ల కృష్ణను వారి వాటాదారులందరూ ఒప్పు కొనీ ఎంపిక చేశారు. ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన మాల కులస్తులందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు .సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో సిద్ధమల్ల కుమారస్వామి, సిద్ధమల్ల టీచర్ రమేష్, జోడు ముంతల వెంకటస్వామి, సిద్ధమల్ల వెంకటేష్, సిద్ధమల్ల చంద్రమౌళి, మొండయ్య, డిష్ రమేష్, సిద్ధముల శ్రీనివాస్, సిద్ధమల్ల రాజమౌళి, అశోక్, అనంతుల బాలయ్య, కృష్ణ, సిద్ధమల్ల రాజేందర్, సిద్ధమల్ల రమేష్, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు పట్టణంలో ఘనంగా మేడే వేడుకలు

• ఐఎన్టీయూసీ ఆధ్వర్యంలో ర్యాలీ, జెండా ఆవిష్కరణ
• కార్మికుల హక్కులకు కాంగ్రెస్ పార్టీ అండ





**తొర్రూరు, మే 1 (ప్రజా జ్యోతి) :** గౌరవ పాలకుర్తి శాసన సభ్యురాలు శ్రీమతి యశస్విని రెడ్డి, నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీమతి ఝాన్సి రాజేందర్ రెడ్డి ఆదేశానుసారం కార్మికుల దినోత్సవం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అనుబంధ కార్మిక సంఘమైన ఐఎన్టీయూసీ ఆధ్వర్యంలో గురువారం తొర్రూరు పట్టణంలో మేడే కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఆర్టీసీ బస్టాండ్ వద్ద నుండి కూరగాయల మార్కెట్ వరకు డప్పు చప్పులతో, టపకాయలను కాలుస్తూ, భారీ ర్యాలీ నిర్వహించారు. కార్మికులు, కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున ర్యాలీలో పాల్గొని కార్మికులు దేశానికి కదలికైన శక్తి శ్రమకు గౌరవం ఇవ్వాలి వంటి నినాదాలతో ర్యాలీని ప్రబలంగాముందుకు నడిపారు. అనంతరం మార్కెట్ ప్రాంతంలో కార్మికులు జెండా ఆవిష్కరణ చేసి, మేడే పతాకాన్ని ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ కార్మికుల హక్కుల పరిరక్షణ, వారికి సామాజిక భద్రత కల్పించడం ప్రభుత్వ ప్రధాన బాధ్యత. శ్రమకి తగిన గౌరవం లభించాలి.

వృద్ధి లక్ష్యాల్లో కార్మికుల పాత్ర ఎనలేనిది అని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కార్మిక వర్గానికి తగిన ప్రాధాన్యం ఇస్తుందని వారి సమస్యలకు అండగా ఉంటామని పేర్కొన్నారు. కార్మికులు దేశ నిర్మాణంలో మేలిమి కఠిన శ్రమతో తమ వంతు పాత్రను నిబద్ధతతో పోషిస్తున్నారు. అయితే, ఈ రోజుల్లో వారు ఎదుర్కొంటున్న సమస్యలను తగిన వేతనాలు, భద్రత, న్యాయమైన ఉద్యోగ ప్రమాణాలు ఇవ్వడం మా ప్రభుత్వం పని చేస్తుందని పేర్కొన్నారు, వారికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ కార్మికుల పక్షాన నిలుస్తుంది. కార్మికుల హక్కులు కాపాడేందుకు ప్రతి స్థాయిలో పోరాడతాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ, మండల, అధ్యక్షులు, స్థానిక ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్యనాయ కులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకులు, యువజన నేతలు, వివిధ కార్మిక సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. కార్యక్రమం అంతటా ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది.

# కార్మిక చట్టాలను కాపాడుకుందాం



**హనుమకొండ జిల్లా ప్రతినిధి: మే 01, ప్రజా జ్యోతి :** 139వ అంతర్జాతీయ మేడే దినోత్సవం హనుమకొండ జిల్లా ఏఐటియుసి ఆధ్వర్యంలో బాలసముద్రం పార్టీ కార్యాలయంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి జక్క రాజు గౌడ్, హనుమకొండ జిల్లా ఏఐటీయూసీ అధ్యక్షులు వేల్పుల సారంగపాణి మరియు సహాయ కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా నాయకులతో మేడే జెండాలను ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా కార్యదర్శి జక్కు రాజ్ గౌడ్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ కార్మిక వర్గం పోరాటాల వల్లనే 8 గంటల పని దినాలను సాధించుకోవడం జరిగిందని అన్నారు. అమెరికా చికాకు నగరంలో 1886 మే 1న సమ్మె ఆనాటి పాలకులు కుట్రలు కుతంత్రాలు హింసాత్మక ఘటన వలన పోలీసు కాల్పుల్లో నలుగురు కార్మికులు మృతి చెందడం జరిగింది. అనేక మంది కార్మికులు రక్తం చిందించారన్నారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ హనుమకొండ జిల్లా నాయకులు మల్లయ్య, సమ్మయ్య, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

# 'పది'లో మెరిసిన 'ఇండియన్ స్కూల్' విద్యార్థులు

**వరంగల్ సిటీ, మే 01 (ప్రజాజ్యోతి) :** పదవ తరగతి (ఎస్.ఎస్.సీ) పరీక్షా ఫలితాల్లో నగరంలోని పుప్పాలగుట్ట, చింతల్ బ్రిడ్జి వద్దగల ఇండియన్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ చాటారు. వందకు వందశాతం ఉత్తీర్ణతతో మెరిసారు. మొత్తం 600 మార్కులకు గాను అయేషా సనోబర్ 582, ఎస్ జస్వంత్ 569, న్యాల విష్ణు 565, డి కార్తీక్ 564, ఫాతిమా నిక్కత్ 562, ఎం జశ్వంత్ 562, సయిదా మీస్బకౌనైన 560, బి నందిత 560, సయ్యద్ మోహియుద్దీన్ ఉసయిని 558, జీ వర్షిని 551, అలాగే 500 కు పైగా మార్కులు 13 మంది విద్యార్థులు సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్%ఇ% చైర్మన్ గోవిందరాజులు మాట్లాడుతూ విద్యా వ్యవస్థలో వస్తున్న మార్పులను ఎప్పటికప్పుడు గమనిస్తూ వాటిని అందిపుచ్చుకుంటూ ఒత్తిడి లేని వాతావరణంలో క్రమశిక్షణ, సృజనాత్మకతతో కూడిన విద్యను అందిస్తున్నామని అన్నారు. తమ విద్యాసంస్థలో మెడికల్, ఐఐటి ఫౌండేషన్ లో ఎక్కువ శ్రద్ధతో విద్యార్థులను తీర్చిదిద్దుతున్నట్లు తెలిపారు. విద్యార్థులను అన్ని పోటీ పరీక్షలకు సిద్ధం చేయడానికి బృహత్తరమైన పద్ధతిలో విద్యను అందిస్తున్నట్లు తెలిపారు. ఈ అఖండ విజయాన్ని సాధించిన విద్యార్థులను ప్రోత్సహించిన తల్లిదండ్రులకు, అధ్యాపక బృందానికి అభినందనలు శుభాకాంక్షలు తెలిపారు.



# ఎల్లాపూర్‌లో ఘనంగా మే డే ఉత్సవం



**హసన్ పర్తి, మే-01(ప్రజాజ్యోతి) :** హసన్‌పర్తి మండలం ఎల్లాపూర్ గ్రామంలో మే డే సందర్భంగా కార్మిక జెండా ఆవిష్కరణ తో పాటు సి పి ఐ నాయకులు గంగిల్లా లింగారెడ్డి ప్రథమ వర్ధంతి, విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న హసన్ పర్తి బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బండి రజినీ కుమార్ మరియు సీతంపేట ఎం పి టి సి బండారి రజిత చేరాలు, వారితో పాటు హసన్‌పర్తి 66వ డివిజన్ అధ్యక్షులు పావుశెట్టి శ్రీధర్, కందుకూరి చంద్రమోహన్, తోకల సత్యపాల్ రెడ్డి, గంప రవి మరియ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సిపిఎం ఆధ్వర్యంలో హసన్ పర్తి మండల కేంద్రంలో మేడే ఉత్సవాలు



**హసన్ పర్తి, మే-01(ప్రజాజ్యోతి) :** హసన్ పర్తి మండలంలో సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిపిఎం హసన్ పర్తి మండల కార్యదర్శి గుమ్మడి రాజుల రాములు ముఖ్యఅతిథిగా హాజరై, మే డే చరిత్ర, కార్మికుల హక్కుల కోసం జరిగిన పోరాటాల ప్రాముఖ్యతను వివరించారు. మే 1ను ప్రపంచ కార్మిక దినోత్సవంగా (మే డే) నిర్వహిస్తారు అని1886లో అమెరికాలోని చికాగో నగరంలో కార్మికులు 8 గంటల పని దినాన్ని కోరుతూ ప్రారంభించిన ఉద్యమానికి గుర్తుగా ఈ రోజు జరుపుకుంటారు. ఇది కార్మికుల హక్కుల పరిరక్షణకు మార్గదర్శకమైన రోజు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు అశోక్, మంద సుచందర్, వేలు సుమన్, గబడ సతీష్ తదితరులు పాల్గొన్నారు. కార్మికుల హక్కులను పరిరక్షించేందుకు ప్రతి ఒక్కరూ సమిష్టిగా పోరాడాలని నాయకులు పిలుపునిచ్చారు.

# పరకాల వ్యవసాయ మార్కెట్‌లో మేడే వేడుకలు



**పరకాల, మే 01, ప్రజా జ్యోతి :** పరకాల వ్యవసాయ మార్కెట్ లో మేడే వేడుకలను ఏఐటిసి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ లంకదాసర అశోక్ అధ్యక్షతనలో ఘనంగా నిర్వహించారు. అశోక్ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి నాగల శంకర్, కార్మికులు శంకర్, శ్రీపతి కుమారస్వామి, కోట యాదగిరి, మోర రవి, దొగ్గేలా బాబు, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే గండ్ర పరామర్శ....



**పరకాల, మే 01, ప్రజా జ్యోతి :** పరకాల వాస్తవ్యులు ప్రముఖ రైస్ మిల్లు వ్యాపారవేత్త కీ.శే రామిని శ్రీశైలం ఇటీవల పరమవదించగా గురువారం రోజు వారి ఇంటికి వెళ్ళి, వారి చిత్రపట్టం వద్ద నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి,తన ప్రగాఢ సానుభూతి తెలియచేసిన భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి మృతుడి కుమారులు రామిని శ్రవణ్ కుమార్, రామిని శివకుమార్‌లను పరామర్శించారు. వారి వెంట మాజీ కౌన్సిలర్ పోరండ్ల సంతోష్, చిటికెసి కృష్ణమూర్తి, రాజు, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# కులగణన ఒక చారిత్రక నిర్ణయం..

బిజెపి పట్టణ అధ్యక్షుడు గాజుల నిరంజన్



**పరకాల, మే 01, ప్రజా జ్యోతి :** కేంద్ర ప్రభుత్వం ఈరోజు వచ్చే జనగణనలో కులగణన చేస్తామని ప్రకటించడం ఒక చారిత్రక నిర్ణయమని పరకాల బిజెపి పట్టణ అధ్యక్షుడు గాజుల నిరంజన్ పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ భారతదేశంలో చివరి కులగణన 1931లో జరిగిందని ఆ తర్వాత కేంద్ర బిజెపి ప్రభుత్వం ఇప్పుడు రాబోయే సెన్సెస్ లో జరుపుతామనడం సంతోషకరమైన విషయం, ఈ కులగణన జరపాలని మన ప్రధాని నరేంద్ర మోడీ అకుంఠిత దీక్షతో ఉన్నారని, కులగణనతో దేశంలోని బీసీ సామాజిక వర్గానికి అన్ని రంగాలలో సమానత్వం లభిస్తుందని, కుల గణన చేస్తున్నందుకు కేంద్ర ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# మే డే స్ఫూర్తితో ఉద్యమించాలి-బిఆర్ఎస్..



**పరకాల, మే 01, ప్రజా జ్యోతి :** 139వ అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా కార్మిక వర్గానికి శుభాకాంక్షలు తెలియజేస్తూ, బిఆర్ఎస్ నాయకులు నక్క చిరంజీవి ఆధ్వర్యంలో పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన "మేడే" కార్యక్రమంలో, ముఖ్య అతిథులుగా ఏఎంసీ మాజీ చైర్మన్ బండి సారంగపాణి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్ రెడ్డిలు మే డే జెండా ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు ఆడప రాము, దామెర మొగిలి, శనిగరపు రజిని నవీన్, కుంకుమేశ్వర టెంపుల్ మాజీ చైర్మన్ గందే వెంకటేశ్వర్లు, బిఆర్ఎస్ పార్టీ పట్టణ ఉపాధ్యక్షులు దుంపేటి నాగరాజు, మహిళ విభాగం పట్టణ అధ్యక్షురాలు గంట కళావతి, సోషల్ మీడియా నాయకులు బండి రమేష్, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# 48 గంటల్లోపు రైతుల అకౌంట్‌లో డబ్బులు వేయాలి

- రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ
- మంత్రి పొన్నం ప్రభాకర్.



**హనుమకొండ జిల్లా ప్రతినిధి మే 01, ప్రజా జ్యోతి :** వడ్ల ధాన్యం కొనుగోలులో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండ చర్యలు తీసుకోవాలని రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లోపు రైతుల అకౌంట్ లో ధాన్యం డబ్బులు పడేలా జిల్లా అధికారులు పర్యవేక్షణ చేయాలి. ధాన్యం కొనుగోలులో ఎలాంటి అదనపు తాలు ,తూకం పేరుతో రైతులను ఇబ్బందులు పెట్టవద్దు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఏదైనా ఇబ్బందులు సమస్యకు సలహాలు సూచనల కోసం రైతులు టోల్ ఫ్రీ నెంబర్ 1800 4250 0333కి కాల్ చేసి పిర్యాదు చేయవచ్చని తెలిపారు. వడ్ల కొనుగోలు కేంద్రాల్లో రైతులకు తాగునీరు, రాత్రి వేళ ఇబ్బందులు లేకుండా విద్యుత్ దీపాలు ఉండేలా చూసుకోవాలని ఆదేశించారు.

# మేడే స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు నిర్వహించాలి..

- సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బోట్ల చక్రపాణి



**పరకాల, మే 01, ప్రజా జ్యోతి :** ప్రజలు ఎదుర్కొంటున్న ప్రజా సమస్యల పరిష్కారానికై మేడే స్ఫూర్తితో ఉద్యమించాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బోట్ల చక్రపాణి పిలుపునిచ్చారు. గురువారం సీఎస్ఐ కాలనీలో రౌత్ మనోహర్ స్తూపం వద్ద మేడే సందర్భంగా పార్టీ జెండాను పార్టీ నాయకులు బొచ్చు కళ్యాణ్ ఎగరవేశారు. ఈ సందర్భంగా చక్రపాణి మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి అధికారంలోకి వచ్చిన నుండి కార్మికులను రైతులను అన్యాయం చేసే చట్టాలు తీసుకొచ్చారని ఆయన తెలిపారు. కార్మికులు పోరాడి సాధించుకున్న 29 చట్టాలను నాలుగు కోడులుగా మార్చి కార్మికులను కట్టు బానిసల్లాగా మారుస్తున్నారని ఆయన మండిపడ్డారు. అలాగే ధరలను విపరీతంగా పెంచుతూ ప్రజల పైన బారాలు మోపుతున్నారని అని అన్నారు. ప్రభుత్వ సంస్థలను ప్రైవేటుపరం చేస్తూ అంబానీ ఆదాని లకు జాతీయ సంపదను దోచిపెడుతున్నారని వారి మండిపడ్డారు ఎర్రజెండా వైభవానికి పార్టీ శ్రేణులు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు బొచ్చు ప్రశాంత్, ఈశ్వర్, రాంబాబు, సతీష్, సమ్మక్క, సరోజన తదితరులు పాల్గొన్నారు.

## కార్మికులకు అండగా కాంగ్రెస్ పార్టీ

- కార్మిక హక్కులు కాలరాస్తున్న కేంద్ర ప్రభుత్వంపై పోరాడుదాం
- టీపీసీసీ డెలిగేట్ లక్ష్మీనారాయణ రెడ్డి
- మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా మేడే



కోదాడ టౌన్, మే 01 (ప్రజా జ్యోతి):
కార్మికులకు అండగా కాంగ్రెస్ పార్టీ ఉంటుందని టి పి సి సి డెలిగేట్ సిహెచ్ లక్ష్మీనారాయణ రెడ్డి, మాజీ సర్పంచ్ ఎర్నేని బాబు లు అన్నారు. గురువారం కోదాడ పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాల ఆవరణలో మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ ( ఐ ఎన్ టి యు సి అనుబంధం) జిల్లా అధ్యక్షులు యాతాకుల మధుబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన మేడే వేడుకల్లో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ సమస్యలు మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఎమ్మెల్యే



పద్మావతి ల ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. కార్మికులందరికీ మే డే దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాయపూడి వెంకటనారాయణ, మాజీ కౌన్సిలర్ పెండెం వెంకటేశ్వర్లు, నాయకులు ముస్తఫా మేకపోతుల సత్యనారాయణ ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి అరుణ, సునీత, లక్ష్మి, ఏ అరుణ, రాణి ఆశాబి ,లలిత, కళమ్మ తదితరులు ఉన్నారు.

## నరేష్ కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన పదవ తరగతి మిత్రులు

ఆత్మకూరు ఎం మే 1(ప్రజా జ్యోతి):
మంగళవారం సాయంత్రం మూటకొండూరు కాటేపల్లి గ్రామంలో గల ప్రీమియర్



ఎక్స్ ప్లోజీవ్ కంపెనీ లో జరిగిన పేలుడు ప్రమాదంలో మృతి చెందిన కల్వల నరేష్ పార్థీవ దేహానికి నివాళులు అర్పించిన పదో తరగతి మిత్రులు.అదేవిధంగా స్నేహితునీ నరేష్ కుటుంబానికి 2007-08 పదవ తరగతి బ్యాచ్ ఆత్మకూరు ఎం హై స్కూల్ స్నేహితులు 50,000 రూ.ల నగదు ఆర్థిక సహకారాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు.. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్ నరసింహ దేవేందర్ కుమార్ వెంకన్న శ్యామ్ మధు సరిత స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి ఫలితాల్లో సరస్వతీ విద్యాలయం పూర్వ విద్యార్థుల ప్రతిభ

ఆత్మకూర్ ఎం మే 1(ప్రజా జ్యోతి)
ఇటీవలే వచ్చిన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో ఆత్మకూర్ స్థానిక సరస్వతి విద్యాలయం పూర్వ విద్యార్థుల ప్రతిభ కనబరిచారని పాఠశాల కరస్పాండెంట్ తొర్ర విష్ణు అన్నారు. ఆయన మాట్లాడుతూ పాఠశాలలో సంస్కారం ప్రతిభావంతమైన విద్యను అందించేందుకు సరస్వతీ విద్యాలయం ఎప్పుడు ముందుంటుందని పాఠశాల కరస్పాండెంట్ తొర్ర విష్ణు కొనియాడారు.ఇట్టి ఫలితాల్లో రంగ పరుశరాములు కూతురు రంగ సాత్విక (544) బాణాల రాజు కూతురు బాణాల చైత్ర (524) రచ్చ జ్ఞానేశ్వర్ కూతురు రచ్చ సిరి(510), చెరుకు మల్లేష్ కూతురు చెరుకు కార్తీక (507)జెన్నాయికోడే యుగేందర్ కూతురు జెన్నాయికోడే అఖిల(503) మార్కులు సాధించి తల్లితండ్రులకు అలాగే చదువు చెప్పిన గురువులకు మంచి పేరు ప్రతిష్టలు తెచ్చినందుకు పాఠశాల ప్రిన్సిపల్ పంజాల నర్సయ్య కరస్పాండెంట్ తొర్ర విష్ణు శాలువాలతో సన్మానించి వారి యొక్క ఆనందాన్ని పంచుకున్నారు .

## ఎంసిపిఐయు ఆధ్వర్యంలో మేడే వేడుకలు

సూర్యాపేట జిల్లా ప్రతినిధి మే 01(ప్రజాజ్యోతి):
ప్రపంచ కార్మికుల దినోత్సవం మే డే సందర్భంగా ఎం సి పి ఐ యు సూర్యాపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోనీ 60 ఫీట్ల రోడ్డులో ఏర్పాటుచేసిన భీమిరెడ్డి నరసింహారెడ్డి విగ్రహం దగ్గర మేడే వేడుకలను



ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పార్టీ జెండాను ఎం సిపిఐయు రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వరికుప్పల వెంకన్న జెండాను ఆవిష్కరించి మాట్లాడారు.1886 మే 1న అమెరికా నగరంలోని చికాగో పట్టణంలో కార్మికులు తమ హక్కుల కోసం ఎనిమిది గంటల పని దినం కావాలని సమ్మె చేస్తున్న కార్మికులపై సాయుధ బలగాలు ఒకేసారి గా కార్మికులపై విరుచుకుపడ్డారని,తుపాకీ గుండ్లకు బలై రక్తం చిందిస్తూ మరణించిన కార్మికుల రక్తంతో తడిసిన తమ బట్టలను శ్రామిక శక్తులకు అండగా నిలిచే ఎర్రని జెండాగా ఎగురవేయడం జరిగిందని,వేలాది మంది రక్తం చిందిన రోజునే మేడే గా కార్మికులు ప్రపంచ వ్యాప్తంగా జరుపుకుంటున్నారని, అమరవీరుల ఆశయాలను కొనసాగించడానికి నేడు ప్రపంచవ్యాప్తంగా సామ్రాజ్యవాద దేశాలు కార్మిక వర్గాలు ఉద్యోగ వర్గాల పోరాటాల ద్వారా సాధించుకున్న అనేక హక్కులను చట్టాలను కాలరాశి అందుకు అవసరమైన విధానాలని పాటిస్తూ కనీస వేతనాలు,ఉద్యోగ భద్రత,పని గంటల సమయాలను అమలు చేయాలని పేద మధ్యతరగతి కార్మిక వర్గం మే డే స్ఫూర్తితో ఉద్యమించవలసిన అవసరం ఉందని అన్నారు.ఈ కార్యక్రమానికి పార్టీ జిల్లా కార్యదర్శి షేక్ నజీర్ అధ్యక్ష వహించగా సూర్యాపేట డివిజన్ కార్యదర్శి నక్క శ్రీనివాస్ ఏఐసిటియు నాయకులు సోమ గాని వెంకన్న చందుపట్ల పవన్,కళ్యాణ్,కనక సతీష్,చింత శ్యామ్,లింగంపల్లి పంచాయతీ రాజ్,గుండె ప్రణయ్ చీమ శివ,మేకల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక పక్షాన భారత రాష్ట్ర ట్రేడ్ యూనియన్ పోరాటం

**100 లేబర్ ఇన్సూరెన్స్ కార్డుల పంపిణీ**

**అంగన్వాడి, ఆశ, గ్రామపంచాయతీ సిబ్బందికి జీతాలు పెంచిన ఘనత బిఆర్ఎస్ ది**

**పేద, బీద కార్మికులకు అండగా మాజీ ఎమ్మెల్యే కిషోర్ కుమార్**

**బిఆర్ టియు నియోజకవర్గ ఇన్చార్జ్ గౌడ్ చర్ల సత్యనారాయణ**

**బిఆర్ టియు ఆధ్వర్యంలో ఘనంగా మేడే ఉత్సవాలు**

తుంగతుర్తి, మే 1(ప్రజా జ్యోతి):
కార్మికుల హక్కుల కోసం, వారి సమస్యల కోసం మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ సహకారంతో నియోజకవర్గ వ్యాప్తంగా భారత రాష్ట్ర ట్రేడ్ యూనియన్ పోరాడుతుందని నియోజకవర్గ అధ్యక్షులు గౌడ్ చర్ల సత్యనారాయణ అన్నారు. గురువారం మండల కేంద్రంలో మేడే ఉత్సవాలను పురస్కరించుకొని కార్మిక పతాకాన్ని ఎగురవేసి అసువులు బాసిన కార్మికులకు నివాళులర్పించారు. అనంతరం సత్యనారాయణ మాట్లాడుతూ... అసంఘటిత రంగంలో పని చేసే కార్మికులకు పని భద్రత కల్పించాలని అన్నారు.అంగన్వాడి సిబ్బందికిఆశా కార్యకర్తలకు, గ్రామపంచాయతీ సిబ్బందికి జీతాలు పెంచిన ఘనత బిఆర్ఎస్ పార్టీదని అన్నారు. 50 మంది డ్రైవర్ కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే కిషోర్



కుమార్ సహకారంతో రూ.38 లక్షల ప్రమాద బీమా చెక్కులు అందజేసినట్లు తెలిపారు. భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికులకు 3 వేల నుండి 4వేల మంది కార్మిక కుటుంబాలకు రూపాయ ఖర్చు లేకుండా లేబర్ కార్డులు అందజేసిన ఘనత డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ ది అన్నారు.భారత రాష్ట్ర సమితిలో లేబర్ ఇన్సూరెన్స్ కార్డు కలిగి ఉండి సహజ,ప్రమాద మరణాల బాధితులకు 30 లక్షల రూపాయల చెక్కులను లబ్ధిదారులకు మాజీ ఎమ్మెల్యే కిషోర్ కుమార్ చేతుల మీదుగా అందజేసినట్లు తెలిపారు. నిర్మాణరంగంలో పనిచేస్తున్నటువంటి కార్మికులను సంఘటితం చేయాలని ఆలోచనతో అసంఘటితంగా ఉన్న కార్మికులను ఒక వేదిక మీదికి తీసుకువచ్చి వారికి లేబర్ ఇన్సూరెన్స్ కార్డులు కిషోర్ కుమార్ సహకారంతో ఇవ్వడం జరుగుతుందన్నారు. నియోజకవర్గంలోని పేద, బీద కార్మికులకు అండగా ఉంటున్న మాజీ ఎమ్మెల్యే కిషోర్ కుమార్ కు, బిఆర్ఎస్ పార్టీకి అండగా ఉంటూ వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో అధికార పార్టీకి చెంపపెట్టు లాగా పని చేయాలని కోరారు.హక్కుల కోసం ఉద్యమిస్తే, పోరాడితే, ప్రశ్నిస్తే, అధికార పార్టీలు అక్రమంగా కేసులు పెడుతున్నారనీ అన్నారు.కార్పోరేట్ శక్తులకు అనుకూలంగా నిబంధనలన్నీ వారి గుప్పెట్లో పెట్టారనీ తెలిపారు.ప్రభుత్వ సంపదలను అంబానీ, అదానీలకు



దోచి పెడుతున్నారనీ మండిపడ్డారు.కార్మికుల హక్కులను సాధించుకునేందుకు మరోసారి కార్మికులంతా ఉద్యమించాల్సిన అవసరం ఉ ందన్నారు.అనంతరం తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ సహకారంతో మండలంలోని 100 మంది కార్మికులకు లేబర్ ఇన్సూరెన్స్ కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య, జిల్లా నాయకులు గుండగానీ రాములు గౌడ్, బి ఆర్ ఎస్ టి యు మండల అధ్యక్షుడు గడ్డం సోమేశ్, కూరపాటి సోమేష్,బిఆర్ఎస్ మండల మహిళా కమిటీ అధ్యక్షురాలు తునికి లక్ష్మి,మల్లెపాక రాములు, పోలేపాక రాజేష్, జాజుగల్ల అంబేద్కర్, కొండగడుపుల వీరస్వామి,రమణ జయమ్మ, కనకయ్య, కోటేష్, వివిధ గ్రామాల బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

కార్మికుల సమష్టి పోరాట ఫలితమే మే డే

ఎన్ని సమస్యలు ఎదురైనా మొదటి ప్రాధాన్యత పార్టీ కార్యకర్తలకే

పార్టీ కార్యకర్తల కష్ట కాలంలో అండగా ఉంటా..

దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

దేవరకొండ, మే 01(ప్రజా జ్యోతి)
ప్రపంచ కార్మిక మే డే దినాన్ని పురస్కరించుకొని గురువారం దేవరకొండ పట్టణ కేంద్రంలో ఐఎన్టీయూసీ 327 అధ్వర్యంలో నిర్వహించిన మే డే వేడుకల్లో దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ పాల్గొని, ఐ ఎన్ టి యు సి జెండా ఆవిష్కరించి, కార్మిక సోదరులందరికీ మే డే శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ప్రజా ప్రభుత్వ ప్రగతి ఫలాలు అన్ని వర్గాలకు చేరుతున్న వేళ.. కార్మికుల జీవితాల్లో సరికొత్త వెలుగులు విరజిల్లాలని ఆకాంక్షించారు.కార్మికుల సమస్యల పరిష్కారానికి ఐఎన్టీయూసీ ముందు వరుసలో ఉంటుందన్నారు.19వ శతాబ్దంలో కార్మికుల హక్కుల కోసమే పోరాడిన ఈ రోజు వారి జ్ఞాపకంగా జరుపుకుంటున్నాం అన్నారు.మే డే కార్మికుల హక్కులను గుర్తిస్తూ ప్రభుత్వం వారికి అండగా ఉంటుంది అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహ, చైర్మన్ డాక్టర్ వేణుధర్ రెడ్డి,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కామల్ల వెంకటయ్య గౌడ్,శిరందాస్ కృష్ణయ్య,మండల పార్టీ అధ్యక్షులు లోకసాని కృష్ణయ్య,మాజీ ఎంపీపీలు గోవింద్ యాదవ్, బిక్కు నాయక్, సీనియర్ నాయకులు తిపార్థి రుక్మా రెడ్డి,పాప నాయక్, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కొర్ర రాంసింగ్ నాయక్,యూత్ కాంగ్రెస్ నియోజక వర్గ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ, %×చీఖజ% 327 సంఘం డివిజన్




కార్యదర్శి నిరంజన్ అలీ, డివిజన్ అధ్యక్షులు రవి కుమార్,వర్కింగ్ ప్రెసిడెంట్ రాంబాబు,మాజీ పట్టణ కౌన్సిలర్ మురళీ కృష్ణ, ఇలియాస్, విద్యుత్ కాంట్రాక్టర్ సంతోష్ కుమార్, అశోక్,మాజీ ఎంపీటీసీ మహా లక్ష్మయ్య,నారయ్య,రమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఏఐటియుసితోనే టిప్పర్ డ్రైవర్ల సమస్యలు పరిష్కారం

సూర్యాపేట జిల్లా ప్రతినిధి మే 01(ప్రజాజ్యోతి):
టిప్పర్ డ్రైవర్ల సమస్యలను పరిష్కరించేందుకు ఏఐటియూసి వారికి అండగా ఉండి పోరాడుతుందని ఏఐటీయూసీ ప్రాంతీయ అధ్యక్షులు దంతాల రాంబాబు అన్నారు.కార్మిక దినోత్సవము మే డే ను పురస్కరించుకొని



గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కొత్త వ్యవసాయ మార్కెట్ వద్ద టిప్పర్ డ్రైవర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మే డే వేడుకల్లో ఆయన పాల్గొని అరుణ పతాకాన్ని ఆవిష్కరించి మాట్లాడారు.చికాగో పోరాట అమరవీరుల స్ఫూర్తితో నిర్వహించే మేడే వేడుకలను కార్మికులు ఐక్యంగా నిర్వహించుకోవాలన్నారు.సమస్య ఏదైనా పోరాడితేనే పరిష్కారం అవుతుందని కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఏఐటియుసి అండగా ఉ ండి పోరాడుతుందన్నారు.టిప్పర్ డ్రైవర్లకు కనీస వేతనంతో పాటు,పనివేళ లను తగ్గించేందుకు ఏఐటియూసి ముందుండి కృషి చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు చామల అశోక్,నిమ్మల ప్రభాకర్,టిప్పర్ డ్రైవర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఓబుల బోయిన నరేష్,ప్రధాన కార్యదర్శి దండు నాగరాజు,కోశాధికారి ఎల్లుట్ల లింగస్వామి,ఉపాధ్యక్షులు యాదగిరి,ఈద సతీష్,సోడోజు జనార్ధన చారి,కందగట్ల కృష్ణ,శ్రీపతి వెంకన్న,ఎండి రఫీ,కుమార్,పిట్టల నాగరాజు,కుమ్మరి కుంట్ల అంజి,సుక్క శ్రీను,సంద్ర వీరయ్య, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ శాంతిని కోరుకునేది కమ్యూనిస్టులే

-ఐక్య పోరాటాలతోనే కార్మిక కర్షక కూలీల సమస్యలు పరిష్కారం

-సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు,పార్టీ మాజీ శాసనసభ పక్ష నేత జూలకంటి రంగారెడ్డి

హుజూర్ నగర్ మే 1 (ప్రజా జ్యోతి)
కమ్యూనిస్టులు ఎల్లప్పుడూ ప్రపంచ శాంతి కోరుకుంటారని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పార్టీ మాజీ శాసనసభాపక్ష నేత జూలకంటి





రంగారెడ్డి అన్నారు. గురువారం పట్టణంలో ప్రపంచ కార్మికుల దినోత్సవం మేడే పురస్కరించుకొని జరిగిన సభలో మాట్లాడారు.కార్మిక, కర్షక,కూలీల ఐక్య పోరాటాలతోనే సమస్యలు పరిష్కారం అవుతాయని,ఆదిశగా ఆయా వర్గాల వారు పోరాటాలకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ప్రపంచంలో అనేక దేశాల్లో కమ్యూనిస్టుల పాలనలో ఉన్నాయని ఆయా దేశాల్లో పేదరికం లేదని,ప్రతి వాళ్లకు తిండి,బట్ట,చదువు అందిస్తూ ప్రజలు స్వేచ్ఛగా జీవించే స్థితి ఉందన్నారు. ప్రపంచంలో శాంతి లేకుంటే నిత్యం దేశాల మధ్య యుద్ధాలు వస్తాయని,యుద్ధాల వల్ల దేశాలకు నష్టం తప్ప లాభం లేదన్నారు.ఎర్రజెండా పుట్టిందే కార్మికుల హక్కులను కాపాడేందుకే అన్నారు. 8 గంటల పనిదాన కోసం జరిగిన పోరాటంలో చికాగో నగరంలో 1886లో అమరులైన కార్మికుల రక్తం నుండి పుట్టింది మేడే అన్నారు. నాటి నుండి నేటివరకు ప్రభుత్వాలు కార్మికుల హక్కులను కాల రాసేందుకు చూస్తున్న ప్రతిసారి ఎర్రజెండాలు ముందుండి పోరాడుతున్నాయ న్నారు.
దేశంలో పాలకులు కార్పొరేటర్ల పక్షాన పనిచేస్తూ కార్మికులకు నాలుగు లేబర్ కోల్ తెచ్చి వారికున్న హక్కులను హరించేందుకు కుటిలయత్నం చేస్తున్నారన్నారు.వారి ప్రయత్నాలు ఎర్రజెండా ముందు ఫలించమన్నారు. రానున్న కాలమంతా కార్మిక,కర్షక,కూలీల ఐక్య పోరాటాలే మార్గమన్నారు. సమాజంలో జీవించే హక్కు,పనిచేసే హక్కు ఉందన్నారు.కేంద్ర ప్రభుత్వం ఆహక్కులకు భంగం కలిగించేందుకు చూస్తుందన్నారు. దేశంలో మతోన్మాద దాడులు,మహిళలపై దాడులు పెచ్చరిల్లిపోతున్నాయన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయాలన్నారు. అంతకుముందు మండల పరిషత్ కార్యాలయం నుండి ఒక ర్యాలీ,కొత్త బస్టాండ్ మరో ర్యాలీ బయలుదేరి డప్పు కళాకారుల నృత్యాలతో వందలాదిమంది పార్టీ, వివిధ రంగాల కార్మికులు పాల్గొని విజయవంతం చేశారు.
శీలం శ్రీను,ఎలక సోమయ్య గౌడ్ అధ్యక్షుడు జరిగిన ఈ సభలో జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు నాగారం పాండు,జిల్లా కమిటీ సభ్యులు పల్లె వెంకటరెడ్డి,దుగ్గి బ్రహ్మం, సిఐటియు పాశం వెంకటనారాయణ, పిట్టల నాగేశ్వరరావు, పొనుగుపాటి కృష్ణారావు,తుమ్మకొమ్మ యోన,రేపాకుల మురళి, పిన్నపరెడ్డి వెంకటరెడ్డి, రేపాకుల వీరస్వామి, శీలం వెంకన్న,పంగా వెంకటి,పాశం వీరబాబు, గణపవరపు శ్రీను,దుగ్గి వేణు, ఇందిరా త్రివేణి,నర్సింగ్ లింగమ్మ,మీసాల వీరబాబు,చింతకాయల మల్లయ్య,చింతకాయల పర్వతాలు ఇంటి తిరపయ్య,వెంకటేష్ నాయక్,కిషోర్ కుమార్, ఇందిరా లక్ష్మి,ఇందిరాల నరసయ్య,వెంకటమ్మ, పిట్టల రమేష్ ,అబ్రహం, రామాల అనిల్, గోపమ్మ,మంగమ్మ, జానకి రాములు,షేక్ ముస్తఫా,కుమార్ రాజు, కంచుపాటి రాంబాబు, నగరికంటి అంజయ్య, మామిడి వీరబాబు,పి శ్రీను,సైదులు,కుమారి పులిచింత లక్ష్మమ్మ, అక్కమ్మ,తదితరులు పాల్గొన్నారు.

## వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో మేడే వేడుకలు

కోదాడ టౌన్ ,మే 01 ( ప్రజా జ్యోతి):
కోదాడలో మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ (ఐ ఎన్ టి యు సి) జిల్లా అధ్యక్షులు మధుబాబు ఆధ్వర్యంలో మేడే వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా యూనియన్ జిల్లా అధ్యక్షులు యాతాకుల మధుబాబు జెండా ఆవిష్కరణ చేశారు, అనంతరం మాట్లాడుతూ ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకు వెళ్తూ ప్రభుత్వానికి



ఎంతో మంచి పేరు తెస్తున్నటు వంటి వైద్య ఆరోగ్యశాఖ యొక్క సమస్యలను ప్రభుత్వం పరిష్కారం చేయాలన్నారు అనేక ఏళ్లుగా పనిచేస్తున్న ఆశా కార్యకర్తలకు నిర్దిష్ట వేతనం అందించాలని, ఆరోగ్య భీమా కల్పించాలని, ఆశా కార్యకర్త చనిపోతే ఆ కుటుంబంలో అర్హులైన వారికి ఉద్యోగం ఇవ్వాలని ప్రభుత్వానికి కోరారు. కార్యక్రమంలో టీపీసీసీ డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎర్నేని బాబు, తెలంగాణ ఉద్యమకారులు సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాయపూడి వెంకటనారాయణ, కౌన్సిలర్లు కత్తిబోయిన శీను, పెండె వెంకటేశ్వర్లు, రాజు, ఆశా కార్యకర్తల నాయకులు కలమ్మ, విజయలక్ష్మి, బి.అరుణకుమారి, సునీత, లక్ష్మి, జి అరుణ, ముత్యాల రాణి ,రాధా, లక్ష్మి, పాల్గొన్నారు.

## కార్మికుల హక్కులు, సమస్యల కోసం నిరంతరం పోరాడాలి

**ఆగ్రో ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు షేక్ జావిద్**
**ఆగ్రో ఎంప్లాయిస్ ఆధ్వర్యంలో కార్మిక దినోత్సవ వేడుకలు**
**మేడే సందర్భంగా పట్టణంలో బైక్ ర్యాలీ**
**పట్టణంలోని మహిళ వృద్ధులకు బ్రెడ్లు, పండ్లు పంపిణీ**

దేవరకొండ,మే 1,(ప్రజా జ్యోతి):
దేవరకొండ పట్టణంలోని ఆగ్రో ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కార్మికుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు కార్యక్రమాన్ని పురస్కరించుకొని అసోసియేషన్ అధ్యక్షులు షేక్ జావీద్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జెండాను ఆవిష్కరించి అసువులు బాసిన కార్మికులకు ఘన నివాళి అర్పించారు అనంతరం మేడే వేడుకలను అసోసియేషన్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీని ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా పట్టణంలోని మహిళా వృద్ధులకు అసోసియేషన్ తరపున వారికి బ్రెడ్లు పండ్లు పంపిణీ చేశారు అనంతరం అధ్యక్షులు జావిద్ మాట్లాడుతూ కార్మిక దినోత్సవం సందర్భంగా అనాథలైన వృద్ధులైనటువంటి మహిళలకు అసోసియేషన్ తరపున పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు ప్రతి ఒక్కరూ ప్రతి కార్మికుడు కార్మికుల హక్కుల కోసం కార్మికుల సమస్యల గురించి పోరాడాలన్నారు కార్మికులు సంఘటిత ప్రాంతాల్లో తెలిపారు చైతన్యం తెగింపుతో కూడిన నిరంతరం పోరాటం వల్లనే కార్మిక హక్కులు చేకూరుతాయని అన్నారు.. .. ప్రపంచ కార్మికులు ఏకం కావాలని ఎనిమిది గంటల పని విధానాన్ని తీసుకురావాలని భవిష్యత్తు పోరాటాలకు నాంది పలకాలని అన్నారు. ఎందరో కార్మిక హక్కుల కోసం తమ ప్రాణాన్ని త్యాగం చేశారని వారి పోరాటం ఫలితంగానే మేడే కార్మికుల పండుగ దినమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ





పనిచేస్తున్న కార్మికులకు ప్రత్యేకమైనటువంటి సదుపాయాలు కల్పించాలన్నారు పార్టీలకతీతంగా కార్మికులంతా తమ హక్కుల కోసం పోరాడాలని పిలుపునిచ్చారు కేంద్ర ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాస్తున్నదని ధ్వజమెత్తారు కష్టపడే ప్రతి కార్మికునికి అసోసియేషన్ తరపున కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు కోరారు. ఎన్ని ప్రభుత్వాలు మారినప్పటికీ కార్మికుల ఐక్యత కోసం కార్మికుల ప్రయోజనాల కోసం ఏ ప్రభుత్వం పనిచేయడం లేదని మండిపడ్డారు ఈ సందర్భంగా కార్మికులకు ఉచిత వైద్యం ఉచిత విద్యా సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు.. మహనీయుల స్ఫూర్తితో కార్మికుల హక్కుల కొరకు ఉపాధ్యక్షులు జాఫర్ ఎర్ర విజయ్ మరియు కోశాధికారి రాము ప్రధాన కార్యదర్శి ఏక స్వామి సహాయ కార్యదర్శి జెల్ల వెంకట్ ముఖ్య కార్యదర్శి వెంకటేశ్వర్లు సలహాదారుడు వెంకన్న మోహన్ రెడ్డి, భాను,శంకర్ నరేష్,అశోక్ చక్రవర్తి సయ్యద్ బాషా మరియు అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న బీజేపీ ప్రభుత్వం






**కోటగిరి, మే 1, ప్రజా జ్యోతి.** కోటగిరి మండల కేంద్రంలో సిపిఐ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఘనంగా 139 మేడే కార్యక్రమాలు గురువారం నిర్వహించడం జరిగింది. కోటగిరి బస్టాండ్ అవర్ణలో ఎర్ర తోరణాలతో కార్మికులు పండగ ఘనంగా నిర్వహించడం జరిగింది అనంతరం సిపిఐ పార్టీ జెండాను సిపిఐ మండల కార్యదర్శి ఏ విట్టల్ గౌడ్ ఆవిష్కరించడం జరిగింది మరియు ఏఐటీయూసీ జెండాను ఏఐటీయూసీ మండల అధ్యక్షులు నల్లగంగాధర్ ఆవిష్కరించడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర గీత పనివాళ్ల సంఘం జెండాను మండల అధ్యక్షులు బి వెంకట్ గౌడ్, ఆవిష్కరించడం జరిగింది కార్మికులు టపాసులు కాలుస్తూ సీట్లు పంచుకోవడం మేడే వర్ధిల్లాలి ప్రపంచ కార్మికులారా ఏకంకండి అని నినాదాలతో హోరెత్తింది అనంతరం నల్ల గంగాధర్, అధ్యక్షతన సభ నిర్వహించడం జరిగింది. ఈ సభను ఉద్దేశిస్తూ సిపిఐ మండల కార్యదర్శి ఏ విట్టల్ గౌడ్ మాట్లాడుతూ ముందుగా కార్మిక వర్గానికి మేడే శుభాకాంక్షలు తెలపడం జరిగింది కార్మికులకు యంత్రాలుగా కాకుండా మనుషులుగా గుర్తించాలని కార్మికులకు ఎనిమిది గంటల పని 8 గంటల విశ్రాంతి ఎనిమిది గంటల వినోదం కల్పించాలని సమానమైన పనికి సమానమైన వేతనం ఇవ్వాలని 1886లో మే 1న పోరాడి హక్కులు సాధించుకున్న సందర్భంగా స్ఫూర్తితోనే మేడే నిర్వహిస్తారని అన్నారు ప్రస్తుతం కేంద్రంలో ఉన్న మోడీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధాలను అవలంబిస్తుందని కార్మిక వర్గం కోసం కార్మిక సంక్షేమం కోసం కార్మిక బోర్డు ఎందుకు నిర్వహించలేదని అన్నారు కొత్తపల్లి సహకార సంఘం చైర్మన్ డాక్టర్ సునీల్ మాట్లాడుతూ కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాడే పార్టీలు ఎర్రజెండా పార్టీ ఒకటేనని అన్నారు మే డే స్ఫూర్తితో కార్మిక కార్మిక వర్గం ఒకటిగా ఉండి ముందుకు పోరాడాలని అన్నారు ఈ కార్యక్రమంలో బిల్డింగ వర్కింగ్ యూనియన్ అధ్యక్షులు దూదా నాయక్, మేదరి శివ , సున్నం శరత్, నీలి శంకర్, ప్రింటర్స్ ఎలక్ట్రికల్స్ అన్వర్, ఇమ్రాన్, హమాలి యూనియన్ నాయకులు పవన్, సంజు, బద్రీనాథ్, మేకల సాయిలు సిపిఐ నాయకులు రాజు, వీరేశం, నీల దత్తు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## మేడే సందర్భంగా జెండా ఆవిష్కరించిన అధ్యక్షురాలు దేవగంగు



**బాల్కొండ ఆర్ సి మే 1 ప్రజా జ్యోతి** నిజామాబాద్ జిల్లా భీమ్గల్ మండలంలోని మేడే సందర్భంగా జెండా ఆవిష్కరించడం జరిగింది. జిల్లా అధ్యక్షురాలు దేవగంగు మాట్లాడుతూ. మే డే లేదా అంతర్జాతీయ కార్మిక దినోత్సవం అనేది మే 1న ప్రపంచవ్యాప్తంగా జరుపుకునే ఒక పండుగ. ఇది కార్మికుల కృషి మరియు వారి హక్కులను గౌరవించడానికి అంకితం చేయబడిన రోజు. ఇది 1886లో చికాగోలో జరిగిన హే మార్కెట్ కార్యక్రమంలో ప్రారంభమైంది, అక్కడ కార్మికులు 8 గంటల పనిదినం కోసం పోరాడారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు దేవగంగు,, ప్రమీల, గంగ లక్ష్మి,జ్యోతి, మంజుల, యమునా, భాగ్య, వసంత,స్వరూప, జయంతి, అంగన్వాడి టీచర్లు, ఆయాలు, తదితరులు పాల్గొన్నారు.

## కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం విద్యార్థినులు పదో తరగతి పరీక్షల్లో అద్భుత ప్రతిభ

**రాజంపేట మే 01 (ప్రజా జ్యోతి)** రాజంపేట మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ) విద్యార్థినులు 2025 పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో అసాధారణ ప్రతిభను కనబరిచి మండల స్థాయిలో టాపర్లుగా నిలిచారు. గుర్రాల వర్షశ్రీ 600 మార్కులకు 552 మార్కులు సాధించి మొదటి స్థానం, తాండూరి మానస 549 మార్కులతో రెండో స్థానాన్ని దక్కించుకున్నారు. మొత్తం 333 మంది విద్యార్థినులు పరీక్షలకు హాజరుకాగా, 329 మంది ఉత్తీర్ణత సాధించి 98.79% ఉత్తీర్ణత శాతంతో మండలాన్ని గర్వపడేలా చేశారు. ఈ అద్భుత విజయాన్ని పురస్కరించుకుని మాజీ ఎంపీటీసీ అందాల రమేష్, విద్యార్థినులను ప్రత్యేకంగా సన్మానించారు. టాపర్లకు శాలువాలు కప్పి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అందాల రమేష్ మాట్లాడుతూ, బయటి సంస్కృతి పిల్లల చదువుకు అనుకూలంగా లేదు. హాస్టల్లో ఉంటూ నిబద్ధతతో చదువుకోవడం వల్లే ఈ విద్యార్థినులు ఉన్నత ఫలితాలు సాధించారు. తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని వారికి పూర్తి మద్దతు అందించాలి, అని పేర్కొన్నారు. కార్యక్రమంలో కేజీబీవీ ప్రత్యేక అధికారి శ్రీవాణి, విద్యార్థినులు, తల్లిదండ్రులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ విజయంతో విద్యాలయంలో ఆనందోత్సాహ వాతావరణం నెలకొని, మండల వ్యాప్తంగా ప్రశంసలు అందుకుంటోంది. కేజీబీవీ విద్యార్థినుల విజయం, విద్యా రంగంలో నాణ్యమైన విద్య మరియు హాస్టల్ సౌకర్యాలు అందించడం ద్వారా గ్రామీణ, వెనుకబడిన వర్గాల బాలికలను సాధికారత చేయవచ్చనడానికి నిదర్శనం. వారి ఈ విజయం ఇతర విద్యార్థులకు స్ఫూర్తిదాయకం.



## కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్‌ను తిప్పి కొట్టండి

### – మేడే సందర్భంగా టీయుసీఐ డిమాండ్



**రామారెడ్డి మే 01 (ప్రజా జ్యోతి)** కార్మిక వర్గం పోరాట సాధించుకున్న 44 కార్మిక చట్టాలలో 15 చట్టాల ప్రభుత్వం అడ్రస్ లేకుండా చేస్తుంది మిగతా 29 చట్టాలను నాలుగు లేబర్ కోడ్స్ గా ఆమోదించి అమలు చేయడం వలన కార్మికులను కట్టు బానిసలుగా మార్చబోతుందని దీనికి వ్యతిరేకంగా కార్మికులు ఉద్యమించాలని ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా ( టియుసిఐ) కామారెడ్డి జిల్లా కార్యదర్శి ఏ ప్రకాష్ కార్మికులకు పిలుపునిచ్చారు. 139 మే డే సందర్భంగా కామారెడ్డి జిల్లా రామారెడ్డిమండలంలో బస్టాండ్ ప్రాంగణంలో గ్రామపంచాయతీ వర్కర్స్ తో టి యు సి ఐ ఆధ్వర్యంలో అరుణ పథకాలను ఎగరవేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికుల రెగ్యులరేజే షన్ కై సమాన పనికి సమాన వేతనంక ఉద్యోగ సామాజిక భద్రతకై జీవించడానికి సరిపడే లివింగ్ వేతనాలకై పీఎఫ్ ఈఎస్ఐ సంక్షేమ బోర్డులకే పోరాడాలని వారు అన్నారు. అసంఘటిత కార్మిక వర్గానికి ఎలాంటి సోషల్ సెక్యూరిటీ లేదని సంక్షేమ రాజ్యంలో సామాజిక భద్రత కల్పించిన ప్రభుత్వ బాధ్యత కానీ ఆ బాధ్యత నుండి మరిచిపోయిందని ఒక ప్రక్క కార్పొరేట్లకు 15 లక్షల కోట్లు రాయితీలు కారు చవుక ప్రభుత్వ రంగ సంస్థలను అప్పగించడం జరుగుతుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు జిల్లా అధ్యక్షుడు జి సురేష్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్ కిషోర్ జిల్లా కోశాధికారి బి కిషోర్ గ్రామపంచాయతీ వర్కర్స్ గంగరాజు, రాజయ్య, సాయిలు, లక్ష్మణ్, కారోబార్ రాజేందర్, శ్రీధర్, శంకర్, రాజేందర్ నాయక్, కార్మికులు లింబవ, బాలరాజువ్వ , పద్మ, శ్రీరామ్, రాజు, శివరామరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ పలితాలు సాధించిన విద్యార్థులను ఘనంగా సన్మానం



**నిజామాబాదు రూరల్ ఆర్ సి ప్రజాజ్యోతి** నిజామాబాద్ జిల్లా జక్రాన్ పల్లి మండలంలో చింతలూరు గ్రామంలో నిన్న విడుదలైన %నూజ% 2025 పరీక్షా పలితాలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చింతలూర్ విద్యార్థులు ఈ సంవత్సరం ఉత్తమమైన ఫలితాలు సాధించి 100 శాతం ఉత్తీర్ణతతో పాఠశాల పేరును పతాక స్థాయిలో నిలిపారు. ఈ సందర్భంగా చింతలూర్ గ్రామాభివృద్ధి కమిటీ వారు ఈ రోజు పాఠశాలలో ప్రత్యేక అభినందన కార్యక్రమం ఏర్పాటు చేసి ఉత్తమ పలితాలు సాధించిన విద్యార్థులను ఘనంగా సన్మానించారు. పాఠశాల మొదటి స్థానం సాధించిన గడ్డి మధుప్రియ అన్నీ విషయాలలో ఏ1 గ్రేడ్‌తో 564 మార్కులు సాధించినందుకు ప్రత్యేక అభినందనలు తెలిపారు రెండవ స్థానం పొందిన బుక్య అరుణ్ 536 మార్కులతో తన ప్రతిభను నిరూపించాడు. మలావత్ మహేష్ దుడిరాం 532, అమృత 521, మహేష్ 520, శ్యామ్ 517 శీల 503, సాయి 490, అనూష 485, విద్యాశ్రీ 476, నవీన్ 452 మార్కులతో ఉత్తమ పలితాలు సాధించారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నడూ లేని విధంగా ఉత్తమ పలితాలు సాధించిన విద్యార్థులను శాలువ మెడల్స్ తో సన్మానించి వారి ఉన్నత చదువులకు గ్రామాభివృద్ధి కమిటీ పూర్తిసహకారం అందిస్తామన్నారు మరియు ఈ అందరి విజయాల వెనక ఉపాధ్యాయుల యొక్క అంకితభావం ఉన్నదని. విద్యార్థుల నిరంతర కృషి, ఉపాధ్యాయుల నిబద్ధత పాఠశాల స్థాయిని మరింతగా పెంచాయన్నారు ప్రతి విద్యార్థి స్వప్నాలను నెరవేర్చుకునే మార్గంలో ఈ విజయం మొదటి మెట్టు అని . ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పిల్లలు ఈ స్థాయిలో ఫలితాలు సాధించడం గర్వించదగిన విషయమని ఉపాధ్యాయుల నిరంతర సహకారం వల్లే ఈ ఫలితాలు సాధ్యమయ్యాయని పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయుల శ్రద్ధ, పద్ధతి, ప్రేరణ వలన పిల్లలు ఉత్తమంగా పలితాలు పొందారన్నారు . ఈ ఫలితాలు భవిష్యత్తులో ఇంకా పెద్ద విజయాలను తెచ్చిపెట్టాలని ఆకాంక్షిస్తున్నాం. ప్రతి విద్యార్థి జీవితంలో మంచి స్థాయికి ఎదగాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నామని అన్నారు .ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు లచ్చన్న ప్యాస్ చైర్మన్ నాగులశ్రీనివాస్ మాజీ ఉపసర్పంచ్ జలంధర్ పిఆర్టీయూ జిల్లా అసోసియేట్అధ్యక్షులు గంటఅశోక్ వీడీసీ సభ్యులు నవీన్, సుదర్శన్, యాసిన్, బాలయ్య, శ్రీనివాస్ శేఖర్ , గణపతి,సురేష్ , మదు, అశోక్ మరియు ఉపాధ్యాయులు రాజేందర్ , గంగారం, నర్సయ్య , శ్రీనివాస్ , బలిరామ్, సంజీవ్ లు తల్లిదండ్రులు పాల్గొన్నారు

## 139 మే డే సందర్భంగా అరుణ పథకాలను ఎగరవేయడం జరిగింది



**కామారెడ్డి టౌన్ ప్రజా జ్యోతి న్యూస్ మే 1:** కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్ ను తిప్పి కొట్టండి మేడే సందర్భంగా టి యు సి ఐ డిమాండ్ కార్మిక వర్గం పోరాట సాధించుకున్న 44 కార్మిక చట్టాలలో 15 చట్టాల ప్రభుత్వం అడ్రస్ లేకుండా చేస్తుంది మిగతా 29 చట్టాలను నాలుగు లేబర్ కోడ్స్ గా ఆమోదించి అమలు చేయడం వలన కార్మికులను కట్టు బానిసలుగా మార్చబోతుందని దీనికి వ్యతిరేకంగా కార్మికులు ఉద్యమించాలని ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా టియుసిఐ కామారెడ్డి జిల్లా కార్యదర్శి ఏ ప్రకాష్ కార్మికులకు పిలుపునిచ్చారు. 139 మే డే సందర్భంగా కామారెడ్డి జిల్లా రామారెడ్డిమండలంలో బస్టాండ్ ఎదుట గ్రామపంచాయతీ వర్కర్స్ తో టి యు సి ఐ ఆధ్వర్యంలో అరుణ పథకాలను ఎగరవేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికుల రెగ్యులరేజే షన్ కై సమాన పనికి సమాన వేతనంక ఉద్యోగ సామాజిక భద్రతకై జీవించడానికి సరిపడే లివింగ్ వేతనాలకై పీఎఫ్ ఈఎస్ఐ సంక్షేమ బోర్డులకే పోరాడాలని వారు అన్నారు. అసంఘటిత కార్మిక వర్గానికి ఎలాంటి సోషల్ సెక్యూరిటీ లేదని సంక్షేమ రాజ్యంలో సామాజిక భద్రత కల్పించిన ప్రభుత్వ బాధ్యత కానీ ఆ బాధ్యత నుండి మరిచిపోయిందని ఒక ప్రక్క కార్పొరేట్లకు 15 లక్షల కోట్లు రాయితీలు కారు చవుక ప్రభుత్వ రంగ సంస్థలను అప్పగించడం జరుగుతుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు జిల్లా అధ్యక్షుడు జి సురేష్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్ కిషోర్ జిల్లా కోశాధికారి బి కిషోర్ గ్రామపంచాయతీ వర్కర్స్ గంగరాజు రాజయ్య, సాయిలు, లక్ష్మణ్, కారోబార్ రాజేందర్ శ్రీధర్ శంకర్ రాజేందర్ నాయక్, కార్మికులు లింబవ బాలరాజువ్వ పద్మ, శ్రీరామ్, రాజు శివరామరాజు తదితరులు పాల్గొన్నారు

# 139 మేడే ఘనంగా నిర్వహించడం జరిగింది



**కామారెడ్డి టౌన్ ప్రజా జ్యోతి న్యూస్ మే 1:**కామారెడ్డి కార్యాలయం ముందు ఎర్ర తోరణాలతో అలంకరించడం జరిగింది మే డే స్ఫూర్తితో చికాకు అమరవీరులకు విప్లవ జోహార్లు అర్పించడం జరిగింది 1886 అమెరికా చికాక నగరంలో జరిగిన 20 గంటలు పని దినాన్ని 12 గంటలకు నాటు కార్మికులు వారి ప్రాణాన్ని సైతం లెక్కచేయకుండా రక్త తర్పణంలో అమరులైన అమరవీరులకు జోహార్లు అర్పించడం జరిగింది. వారి ఆశయాలు నిరంతరం కొనసాగిస్తామని ప్రార్థన నిర్వహించడం జరిగింది సందర్భంగా కామారెడ్డి జిల్లాలో కామారెడ్డి టీచర్స్ కాలనీ లో ఆఫీస్ కార్యాలయము స్థలంలో సిపిఐ జెండా ఎగురవేసిన సిపిఐ సీనియర్ నాయకులు వి ఎల్ నరసింహారెడ్డి గారు ప్రముఖ న్యాయవాది మరియు ఏఐటీయూసీ రాష్ట్ర సీనియర్ నాయకులు ముఖ్య అతిథిగా రావడం జరిగింది ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎల్. దశరథ్ ఏ ఐ టి యు సి కామారెడ్డి జిల్లా కార్యదర్శి పి బాలరాజు ప్రవీణ్ రాజిరెడ్డి శివ ప్రసాద్ సాగర్ రాజేందర్ రాజమణి నర్సింలు శివయ్య రాజు ఈ కార్యక్రమంలో 100 మంది పాల్గొన్నారు అనంతరం పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద సిమెంట్ సాల కామాలీలు మేడే జెండాను ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి పి బాల్రాజ్ జండా ఆవిష్కరణ చేయడం జరిగింది మరియు ప్రభుత్వ ఆసుపత్రిలో మెడికల్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాయకులు ఎల్. దశరథ్ కామారెడ్డి ప్రభుత్వాసుపత్రిలో జెండా ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్మికులు రఫిక్ సందీప్ ప్రవీణ్ బాలరాజు దయాకర్ రాజేశ్వర్ వీరేందర్ లక్ష్మి పాజియా అనిత విజయలక్ష్మి భారతి ఫాతిమా జమున భరత్ రాజయ్య రాములు 70 మంది కార్మికులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో అనంతరం కామారెడ్డి మున్సిపల్ ఆఫీస్ ముందు వాటర్ సెక్షన్ మరియు మున్సిపల్ ఆఫీస్ ముందు ఏఐటీయూసీ జెండాను విఎల్ నరసింహారెడ్డి గారు జెండా ఆవిష్కరించడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 44 చట్టాలను నాలుగు కోట్లుగా చేయడానికి మరోసారి ప్రయత్నం చేస్తున్నారని అదేవిధంగా కంగారు పేరుతో ఆదివాసులను ఖనిజ సంపద కోసం అంబానీ ఆదోనిలకు దేశ కేంద్రమంత్రి హోంమంత్రి అమిత్ షా దేశ ప్రధాని నరేంద్ర మోడీ ఖనజ పేరుతో అమాయకైన గిరిజనులను నక్సలైట్లను చంపడం చట్ట విరుద్ధమని ఆయన అన్నారు ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం ఈ విధానాలను వెనుక తీసుకోవాలని డిమాండ్ మున్సిపల్ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు ఎం లక్ష్మణ్ నర్సింగ్ రావు అయాజ్ రాజు ఆర్



లక్ష్మణ్ కృష్ణ కలీం వై రాజు సాయి సుదర్శన్ లక్ష్మి నీలం తయాబీగం పద్మ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు మున్సిపల్ కార్మికులు అదేవిధంగా కామారెడ్డి ఆర్టీసీ డిపో ముందు జెండా ఆవిష్కరించడం జరిగింది. విడిదాస్ ఆధ్వర్యంలో ఆర్టీసీని ప్రవిటీకరణ చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం మరోసారి మరో ముందడుగు చేస్తుందని ఆర్టీసీ కాపాడు కోవాలని కార్మికులకు మేధావులకు విద్యార్థులకు పిలుపునిచ్చారు అదేవిధంగా వివిధ రంగాల్లో ప్రభుత్వ ఆసుపత్రిలో మున్సిపల్ లో ఆర్టీసీలో హమాలీలు పనిచేస్తున్న కార్మికులకు కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం కనీసం గుర్తించడం లేదని ఇప్పటికైనా సుప్రీంకోర్టు జీవో ప్రకారం 18వ జీవో సుప్రీంకోర్టు జీవో ప్రకారం 24000 26,000 వేతనం ప్రతి కార్మికులకు ఇవ్వాలని చాలీచాలని వేతనాలతో కార్మికులను రోజులు గడుపుతున్నారని ఆయన అన్నారు ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం స్పందించకుంటే ఈ నెల జరిగే 20 తేదీన జరిగే సార్వత్రిక సమ్మెలో పలు డిమాండ్ల పైన అన్ని కార్మిక సంఘాలను కలుపుకొని పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని ఆయన రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు విప్లవ అభివందనలతో ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు ఎల్ దశరథ్ ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పి బాలరాజు

## భవనం పై నుండి దూకి ఆత్మహత్య



**కామారెడ్డి టౌన్ ప్రజా జ్యోతి న్యూస్ మే1:** కామారెడ్డి అశోక్ నగర్ కాలనీలో నివాసం ఉంటుందా పూజిత అనే వివాహిక వయసు రెండు అంతస్తుల భవనం పై నుంచి దూకి ఆత్మహత్యకు పాల్పడినట్లు స్థానికులు తెలిపారు గత ఏడు నెలల క్రితం సాయికుమార్ అనే వ్యక్తితో పూజితకు వివాహం జరిగిందని తెలిపారు కాగా పూజిత ఆత్మహత్యకి భర్త వేధింపులుకారణమంటూ పూజిత కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు పెళ్లయిన నాటి నుంచి తరచూ భార్యాభర్తల మధ్య గొడవలు జరుగుతుందివి అని పేర్కొన్నారు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కామారెడ్డి ప్రభుత్వ హాస్పిటల్ కు తరలించారు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

## మోడీకి చిత్రపటానికి పాలాభిషేకం



**కామారెడ్డి టౌన్ ప్రజా జ్యోతి న్యూస్ మే1:** కామారెడ్డి లోని నిజంసాగర్ చౌరస్తా లో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో దేశంలో కులగన చేయడానికి కేబినెట్ ఆమోదంతో కులగన వేగవంతంగా నిర్వహిస్తారని భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు ప్రధానమంత్రి మోడీకి పాలాభిషేకం చేశారు జిల్లా అధ్యక్షుడు నీలం చిన్నరాజులు మాట్లాడుతూ జనాభా లెక్కలతో పాటు స్వతంత్రం వచ్చాక రెండోసారి దేశంలో కులగన చేపట్టడానికి నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నామన్నారు బిజెపి జిల్లా నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## బంగారం కోసం మహిళపై అత్యాచారం, హత్య?



**కామారెడ్డి రూరల్ ప్రజా జ్యోతి మే 01** బంగారు ఆభరణాల కోసం ఓ మహిళను అత్యాచారం చేసి, హత్య చేసిన ఘటన కామారెడ్డి మండలం నర్సన్నపల్లిలో చోటు చేసుకుంది. గ్రామస్తుల కథనం ప్రకారం.. బుధవారం సాయంత్రం పొలానికి వెళ్లిన మహిళ రాత్రయినా ఇంటికి వెళ్లలేదు. గురువారం ఉదయం పొలంలో చెట్టుకు చీరతో ఉరివేసి, వేలాడుతూ కనిపించింది. దుండగులు ఆమెను అత్యాచారం చేసి, హతమార్చి, బంగారు ఆభరణాలు, కాళ్ల కడియాలు అపహరించుకుపోయారు. పోలీసులు కేసు నమోదు చేశారు.

ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం



# పదేండ్లు అధికారంలో మేమే..

## కాంగ్రెస్ మెదక్ బ్లాక్ అధ్యక్షుడు హాఫిజ్



మెదక్ (ప్రజాజ్యోతి): 16నెలల నుంచి ఫామ్ హౌజ్ లోనే పడుకొని ఇప్పటి వరకు 65 లక్షలు జీతం తీసుకున్న కెసిఆర్ పిల్లన్ని అసెంబ్లీ కి పంపిస్తే, ప్రతిపక్ష నేతగా మీరెందుకు అని బ్లాక్ కాంగ్రెస్ మెదక్ అధ్యక్షులు హాఫిజ్ ఆరోపించారు.గురువారం నాడు అయన మాట్లాడుతూ ఫామ్ హౌస్ లోనే పడుకొని తెలంగాణ ప్రజలకు ఎం సందేశం ఇస్తున్నారు అని ప్రశ్నించారు.అధికారం ఉంటేనే పనిచేస్తారా, మాజీ ముఖ్య మంత్రి కెసిఆర్ కి కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని కల్పించింది, కానీ కెసిఆర్ ప్రతి పక్ష పాత్ర పోషించకుండా ఎందుకు ఫామ్ హౌజ్ లోనే పడుకుంటున్నారని హాఫిజ్ ప్రశ్నించారు, ప్రజాస్వామ్యం లో ప్రతిపక్షం కూడా బలంగా ఉండాలన్నారు, పిల్లల్ని అసెంబ్లికి పంపితే మీ రెందుకు ప్రతిపక్ష నేతగా, మీరెందుకు పార్టీ అధ్యక్షులు గా ఉండాలి అని అయన ప్రశ్నించారు, ప్రజలు కష్టాల్లో ఉంటే, మీరెందుకు ప్రజల వద్దకు వెళ్లడం లేదు అని అన్నారు, తెలంగాణ ఇచ్చినందుకు కాంగ్రెస్ విలన్ అయిందా, కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ ప్రజలు గుండెల్లో పెట్టుకొని కాపాడు కుంటారు. అని హాఫిజ్ అన్నారు, మీ వ్యవహారం ఇలానే కొనసాగితే రాబోయే రోజుల్లో మీ పార్టీ కనుమరుగు అవ్వడం ఖాయం అని మండి పడ్డారు. పడుకొని తెలంగాణ ప్రజలకు ఎం సందేశం ఇస్తున్నారని బ్లాక్ కాంగ్రెస్ మెదక్ అధ్యక్షులు హాఫిజ్ ధ్వజం.ఎత్తారు అధికారం ఉంటేనే పనిచేస్తారా, మాజీ ముఖ్య మంత్రి కెసిఆర్ కి కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని కల్పించింది, కానీ కెసిఆర్ ప్రతి పక్ష పాత్ర పోషించకుండా ఎందుకు ఫామ్ హౌజ్ లోనే పడుకుంటున్నారని హాఫిజ్ ప్రశ్నించారు, ప్రజాస్వామ్యం లో ప్రతిపక్షం కూడా బలంగా ఉండాలన్నారు, పిల్లల్ని అసెంబ్లీ కి పంపితే మీ రెందుకు ప్రతిపక్ష నేతగా, మీరెందుకు పార్టీ అధ్యక్షులు గా ఉండాలి అని అయన ప్రశ్నించారు, ప్రజలు కష్టాల్లో ఉంటే, మీరెందుకు ప్రజల వద్దకు వెళ్లడం లేదు అని అన్నారు, తెలంగాణ ఇచ్చినందుకు కాంగ్రెస్ విల్లన్ అయింద, కాంగ్రెస్ పార్టీ కి తెలంగాణ ప్రజలు గుండెల్లో పెట్టుకొని కాపాడు కుంటారు అని హాఫిజ్ అన్నారు, మీ వ్యవహారం ఇలానే కొనసాగితే రాబోయే రోజుల్లో మీ పార్టీ కనుమరుగు అవ్వడం ఖాయం అని హాఫిజ్ పేర్కొన్నారు.

# 500కు పైనే మార్కులు.. 100% ఉత్తీర్ణత

## శ్రీ సాయి చైతన్య స్కూల్ విద్యార్థుల ప్రభంజనం

పెద్ద శంకరంపేట్, ప్రజాజ్యోతి: పెద్ద శంకరంపేట్ కేంద్రంలోని శ్రీ సాయి చైతన్య స్కూల్లో పదవ తరగతి పరీక్షలలో




వందకు 100% ఉత్తీర్ణత సాధించారు. శ్రీ సాయి చైతన్య స్కూల్ నుండి పదవ తరగతి పరీక్ష రాసిన ప్రతి విద్యార్థికి 500 కు పైనే మార్కులు సాధించారు. %=%.రక్షిత 553, డి .రామ్ చరణ్ 539 %ూ%. రతిక 530, ఆర్ఫా శ్యామ్ 527, బన్నీ 525, సాయి సుప్రీత్ 520, వరుణ్ సందేశ్ 503, మార్కులు సాధించారు శ్రీ చైతన్య స్కూల్ కరస్పాండెంట్ విగ్రం గంగాధర్ గౌడ్, విగ్ర%శీ% భువనేశ్వర్ గౌడ్ , ప్రిన్సిపాల్ శశికుమార్ , రసజ్ఞ, ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు అభినందించారు. పదో తరగతి పరీక్షల్లో మంచి మార్కులు సాధించిన పిల్లలను తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి

మెదక్ ( ప్రజాజ్యోతి ): ఎల్లారెడ్డి ఎమ్మార్వో మహేందర్ కుమార్ కూతురు వైష్ణవి వివాహం సందీప్ తో మెదక్ పట్టణంలోని వినాయక ఫంక్షన్ హాల్లో గురువారం జరిగింది. అదేవిధంగా శంకరంపేట



ఆర్ మండలం ఓ పత్రిక విలేఖరి వెంకన్న బాబు కుమారుడు వివాహం వెంకటేశ్వర గార్డెన్ లో జరిగింది. ఈ వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే యం. పద్మ దేవేందర్ రెడ్డి,వీరితోపాటు మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణారెడ్డి, శంకరంపేట్ మండల పార్టీ అధ్యక్షులు పట్లోరి. రాజు మెదక్ మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు ఆర్కె. శ్రీనివాస్, సలాం నాయకులు లింగా రెడ్డి, లక్ష్మారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,సాదిక్, కిరణ్, భువన్, రంజిత్ నాయక్, లడ్డు నాయక్ తదితరులు ఉన్నారు.

# గంగబోనం ఊరేగింపులో శివసత్తుల విన్యాసాలు

టేక్మాల్ (ప్రజాజ్యోతి ప్రతినిధి): మండల పరిధిలోని బొడ్మట్ పల్లిలో గత నాలుగు రోజుల నుంచి రేణుకా మాత ఉత్సవాలు గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా గురువారం రోజున లంద దగ్గర ఒగ్గు కళాకారులు చేసే విన్యాసాలు అందరినీ ఆశ్చర్యపరిచాయి.గంగ బోనం శివసత్తుల విన్యాసాల నడుమ ఘనంగా నిర్వహించారు.మధ్యాహ్నంఊర చెరువు దగ్గర పటం వేసి ఒగ్గు కథ చెప్పారు అక్కడికి వచ్చిన భక్తులు ఆసక్తిగా తిలకించారు. సాయంత్రం గావు పట్టారు. అనంతరం రేణుక మాత ఏడంతస్తుల బోనాన్ని పుర వీధుల గుండా ఊరేగింపుగా తీసుకువచ్చి రేణుకా ఎల్లమ్మ మాతకు సమర్పించారు.ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# కౌడిపల్లిలో ఘనంగా మేడే వేడుకలు

కౌడిపల్లి ప్రజా జ్యోతి మే1 కార్మికులు సంఘటితంగా ఉంటే తమ హక్కులను సాధించుకోవచ్చని మెదక్ జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్ పర్సన్ చిలుముల సుహాసిని రెడ్డి అన్నారు. గురువారం మే డే ను పురస్కరించుకొని మండల కేంద్రమైన కౌడిపల్లి గ్రామ శివారులో భవన కార్మికుల నూతన తాత్కాలిక భవనం సుహాసిని రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు .అనంతరం భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షులు వెంకటేశ్వర రావు ఆధ్వర్యంలో కార్మిక జెండాలో ఆవిష్కరించారు .అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో సుహాసిని రెడ్డి మాట్లాడుతూ కార్మికులు సంఘటితంగా ఉంటేనే తమ హక్కులను సాధించుకోవచ్చని సూచించారు. కార్మిక సంఘాల అభ్యున్నతికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అలాగే నెలరోజుల వ్యవధిలో నూతన కార్మిక భవనం వద్ద బోరుబావి వేయిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం మండల భవన నిర్మాణ కార్మికులు సుహాసిని రెడ్డిని





అతిథులు మాజీ సి డి సి చైర్మన్ చిలుముల దుర్గారెడ్డి, యువ నాయకులు పోల నవీన్ కుమార్ ,నందిని ట్రేడర్స్ ప్రొప్రైటర్ రాగుల భూమయ్య, శ్రీ లక్ష్మీనరసింహ ట్రేడర్స్ ప్రేపరేటర్ బాలగోని విట్టల్ గౌడ్ , మాజీ కౌడిపల్లి సర్పంచ్ బిస్నా పురుషోత్తమును శాలువాలతో ఘనంగా సత్కరించారు. కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని కౌడిపల్లి గ్రామ పంచాయతీ కార్మికులు స్థానిక పోలీస్ స్టేషన్ ఎదురుగా కార్మిక జెండాను ఆవిష్కరించి కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో మండల కార్మిక సంఘం ఉపాధ్యక్షులు మల్లేశం, ప్రధాన కార్యదర్శి గౌడి చర్ల ప్రశాంత్, కోశాధికారి కె శ్రీనివాస్ సభ్యులు గౌడిచర్ల వెంకటేశం, జావేద్ ,నాసర్ ఖాన్,మల్లేశం ,సత్యనారాయణ, కళ్యాణ్, బాలకిషన్ ,మల్లికార్జున్ ,రవి సురేష్ ,షాహిద్,యాదగిరి, మలాద్రి,పోచయ్య,మధు,రెడ్డి యాదగిరి, రాజు , పంచాయతీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధికి తోడ్పాటు అందిస్తున్న మనసున్న మారాజు

## ఆరు లక్షల సొంత నిధులతో సిసి రోడ్ల నిర్మాణం

## కార్యకర్తలకు నేనున్నానని భరోసా ఇస్తున్న నాయకుడు ఉప్పరి సాయికుమార్

అల్లాదుర్గం మే 01 (ప్రజాజ్యోతి) అల్లాదుర్గం.. గ్రామ అభివృద్ధికి తోడ్పాటు అందిస్తూ, ప్రజలకు కార్యకర్తలకు ఎలాంటి ఆపద వచ్చిన నేనున్నానని, మంచి మనస్తత్వం ఉన్న మనసున్న మారాజు.. మండలంలోని రెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఉప్పరి సాయికుమార్. మధ్య తరగతి కుటుంబానికి చెందిన ఉప్పరి సంగమ్మ, వెంకయ్య ఏకైక కుమారుడు సాయికుమార్, సంగారెడ్డిలో నివసిస్తూ, ప్రజలకు ఆపదలో సేవలందించేవాడు .తన సొంత గ్రామానికి సేవ చేయాలనే సంకల్పంతో ప్రజలకు సహాయ సహకారాలు అందిస్తూ మంచి పేరు తెచ్చుకున్నాడు. రాజకీయాలపై ఆసక్తి పెంచుకొని ప్రజలకు సేవ చేయాలని సంకల్పంతో 2019 లో మండల పరిషత్ ఎన్నికల లో తన భార్యను, ఎంపీటీసీగా బిఆర్ఎస్ పార్టీ నుండి పోటీ చేయించి విజయం సాధించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ గ్రామ అభివృద్ధికి పాటుపడుతూ, ముద్ర వేసుకున్నాడు.. గ్రామంలో మరణించిన కార్యకర్తల







కార్యకర్తలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని విధాలుగా తోడ్పాటు అందిస్తున్నారు,
టిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడిగా కొనసాగుతూ పార్టీ కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొంటూ, పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తూ కార్యకర్తలకు అందుబాటులో నిలుస్తున్నాడు. గ్రామంలో ఎన్నో స్వచ్ఛంద కార్యక్రమాలు చేస్తూ రాజకీయ నాయకుడిగా ప్రజా సేవకుడుగా గ్రామ ప్రజల హృదయాలలో చెరగని కుటుంబాలకు అండగా ఉంటూ 5000 రూపాయల ఆర్థిక సాయం అందిస్తున్నాడు. టిఆర్ఎస్ పార్టీ అధికారంలో లేకున్నా తన సొంత ఖర్చులతో పలు కాలనీలో కార్యకర్తల ఇంటిముందు సిసి రోడ్లు వేయించారు.
తన పుట్టిన గ్రామానికి సేవ చేయాలనే సంకల్పంతో పనిచేస్తున్న సాయికుమార్ ను ప్రజల కష్టసుఖాలను తెలుసుకున్న నిజమైన నాయకుడని గ్రామస్తులు అభినందిస్తున్నారు.

# అభ్యుదయ యూత్ నూతన కార్యవర్గం ఎన్నిక

ప్రజా జ్యోతి, సిద్దిపేట, కొండపాక : మండల పరిధిలోని దుద్దెడ గ్రామంలో అభ్యుదయ యూత్ గౌరవ అధ్యక్షులు ఆరెపల్లి మహదేవ్ గౌడ్, చిలుముల రామ్మోహన్ ఆధ్వర్యంలో నూతన కార్యవర్గాన్ని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. అధ్యక్షులుగా బింగి వేణు, ప్రధాన కార్యదర్శిగా నర్ర సాయి యాదవ్, ఉపాధ్యక్షులుగా కొంక శ్రీనివాస్, కోశాధికారిగా కోణం చంద్రం, కార్యదర్శులుగా గాడిపల్లి శ్రీనివాస్, పంజ చిరంజీవి, కార్యవర్గ సభ్యులుగా గాజులపాటి రాజు, నర్ర అమరేందర్ రెడ్డి లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ... గ్రామ అభివృద్ధిలో సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టి నూతన కార్యక్రమాలను విస్తృతపరిచి సేవలందిస్తామన్నారు. తమ పై నమ్మకం ఉంచి ఏకగ్రీవంగా ఎన్నుకున్న సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు అరెపల్లి రమేశ్, మోత్కు శ్రీనివాస్, ఆరేపల్లి ఆంజనేయులు, క్యాతం బాలకిషన్, అరెపల్లి నాగరాజు, వల్లకాటి



నాగరాజు, పంజా కుమార్, కొంక చందు తదితరులు పాల్గొన్నారు.

# దుద్దెడ లో ఘనంగా కార్మిక దినోత్సవం

ప్రజా జ్యోతి, సిద్దిపేట, కొండపాక : మండల పరిధిలోని దుద్దెడ గ్రామంలో మే డే సందర్భంగా యునైటెడ్



ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ డివిజన్ నాయకులు గాజుల పాటి రాజు, ఆరేపల్లి రమేశ్ ఆధ్వర్యంలో సీఐటీయూ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ మండల అధ్యక్షుడు బిక్షపతి రెడ్డి దుద్దెడ సబ్ స్టేషన్ వద్ద జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డివిజన్ నాయకులు మాట్లాడుతూ...మే డేకు ప్రపంచ వ్యాప్తంగా ఎంతో ప్రాధాన్యత ఉందని, వేలాది మంది కార్మికులు 1886 మే 1న చికాగో నగరంలో హే మార్కెట్ వద్ద పని గంటలు తగ్గించాలని పని భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ అమెరికా పెట్టుబడిదారీ వ్యవస్థ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన తెలిపారని అప్పటి నుండి మే 1 న కార్మిక దినోత్సవంగా జరుపుకుంటున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జేఎల్ఎం మల్లేశం, ప్రేమ్ చందు పర్శరాములు, సుధాకర్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# అమరుల స్ఫూర్తితో ఐక్య పోరాటాలను ఉధృతం చేద్దాం

జగదేవపూర్, మే01(ప్రజాజ్యోతి) అమరుల స్ఫూర్తితో ఐక్య పోరాటాలను ఉధృతం చేద్దాం నయా ఉదారవాద విధానాలను ప్రతిఘటిద్దాం అనీ సిఐటియు మండల కన్వీనర్ మరాటి కృష్ణమూర్తి పిలుపునిచ్చారు. జగదేవపూర్ మండల కేంద్రంలో సిఐటియు మండల కమిటీ ఏర్పాటుచేసిన జెండా ఆవిష్కరణ చేసి అనంతరం సిఐటియు మండల కన్వీనర్ మరాటి కృష్ణమూర్తి మాట్లాడుతూ 139 వ మే డే ను ఘనంగా నిర్వహించడం జరిగింది. అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా కార్మిక ఉద్యోగ పోరాడే కార్మికులందరికీ మేడే శుభాకాంక్షలు తెలియజేశారు. 8 గంటల పని విధానం కోసం చికాగో నగరంలో జరిగిన పోరాటం ఫలితంగా మేడే ఏర్పడిందని అన్నారు. ఇప్పుడు కేంద్రంలో బిజెపి ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్ లుగా రూపొందించిందని అన్నారు. కానీ కార్మిక వర్గం పనిచేసిన చేస్తున్న చేస్తున్న పోరాటాల వల్లే గత ఐదు సంవత్సరాలుగా బిజెపి ప్రభుత్వం లేబర్ కోడ్లను అమలు చేయలే కపోయిందని అన్నారు. మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత లేబర్ కోడ్ల ను అమల్లోకి తెచ్చి బడా కార్పొరేట్ పెట్టుబడిదారులకు అపరిమితమైన లాభాలు కల్పించాలని తాహ తహ తాలాడుతున్నదని అన్నారు. కార్మికులందరూ ఐక్య పోరాటంతో విజయం సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికుల సంఘం నాయకులు బాలయ్య, రైస్ మిల్ వర్కర్స్ యూనియన్ నాయకులు యాదగిరి, యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ మండల అధ్యక్షులు శ్రీను, నాయకులు మురళి, షాదుల్లా, హరి, శ్రీకాంత్, హమాలి సంఘం అధ్యక్షుడు ఐలయ్య , ఉపాధ్యక్షులు నర్సింలు, నాయకులు కృష్ణ, శ్రీను, గ్రామపంచాయతీ నాయకులు లోకుల నర్సింలు, తుప్ప బిక్షపతి, లోకుల కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.



# మేడే స్ఫూర్తితో ఉపాధి హామీ కూలీల హక్కులను కాపాడుకుందాం

## బిడిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి శంకర్

రాయపోల్ మే1ప్రజా జ్యోతి: మేడే కార్మిక పోరాట దినం స్ఫూర్తితో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ హక్కులను పరిరక్షించుకుందామని గురువారం దళిత బహుజన ఫ్రంట్( డిబిఎఫ్) జాతీయ కార్యదర్శి పి.శంకర్ గజ్వేల్ మండల్ బయ్యారం గ్రామంలో ఉపాధి హామీ కూలీల సమక్షంలో మేడే సంబారాల సందర్భంగా పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా దళిత





బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి శంకర్ మాట్లాడుతూ రాజ్యాంగ బద్దంగా వచ్చిన కార్మిక,కర్షకుల హక్కులను కేంద్ర ప్రభుత్వం లేబర్ కొడ్ పేరుతో సామాజిక బద్రత లేకుండా చేస్తుందని ఆరోపించారు. ఉపాధి హామీలో 100 నుండి 200 రొజులకు పెంచాలని, వేతనాలు 317 నుండి 700 వరకు ఇవ్వాలని ప్రతి సంవత్సరం పనిముట్లులివ్వాలని,నీరు,నీడ కల్పించాలని,ఎన్ ఎమ్ ఎమ్ ఎస్ ను ఎత్తివేయాలని,గతంలో సమ్మరు అలవేన్సును యాదివిధిగా ఈ సంవత్సరం కుడా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి,జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు,ఎఫ్ ఎ మైసని మల్లయ్య,డిబిఎఫ్ జిల్లా నాయకులు మైసయ్య కూలీలు తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి, మహేష్ కుమార్ గౌడ్ చిత్రపటాలకు పాలాభిషేకం

చిన్నకోడూర్ ,మే1 (ప్రజాజ్యోతి): మండల కేంద్రంలో కేంద్ర క్యాబినెట్ జనగణనతోపాటు కుల గణన కూడా చేయాలని ఆమదం తెలిపిన నేపథ్యంలో ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ చిత్రపటాలకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా వర్కర్స్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు అహంకారం మధు మాట్లాడుతూ రాహుల్ గాంధీ భారత్ జూడో యాత్రలో దేశవ్యాప్తంగా కులగనన చేపట్టాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ అడుగడుగునా ప్రభుత్వంతో సంప్రదింపులు జరపడం జరిగిందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్



రెడ్డికి రాహుల్ గాంధీ ఆశయాలను సాధించవలసిందిగా కృత నిశ్చయముతో. రాష్ట్ర ప్రభుత్వం పగడపల్లిగా కులగణల చేపట్టి క్యాబరేటు ఆమోదం తెలిపిన అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపిణీ విషయం తెలిసిందా అని చూసించారు దేశంలో ఉన్న అన్ని వర్గాలకు న్యాయం చేయడం ఒక కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని సూచించారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి ,యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి మల్లేష్, మండల సీనియర్ నాయకులురాజు, సేవర్థాలు మండల అధ్యక్షులు శ్రీకాంత్, వర్కర్స్ కాంగ్రెస్ కమిటీ మండల అధ్యక్షులు మహేష్, సేవాదళ్ మండల ఉపాధ్యక్షులు బాబు, కట్కూరి బాబు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మే డే


చిన్నకోడూర్ ,మే1 (ప్రజా జ్యోతి): మండల పరిధి రామునిపట్ల గ్రామంలో భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మేడే కార్మిక దినోత్సవం ఘనంగా నిర్వహించారు.మే డే ను పురస్కరించుకొని బైక్ ర్యాలీ. జెండా



ఆవిష్కరించి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా భవన నిర్మాణ కార్మిక సంఘం గ్రామ శాఖ అధ్యక్షులు జేరిపోతుల రమేష్ మాట్లాడుతూ కార్మికులకు 50 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి పెన్షన్. కార్మికులకు 5 లక్షల రూపాయలు ప్రమాద బీమా కల్పించాలి. కార్మికుల విద్యార్థులను కార్పొరేటు పాఠశాలలో సీట్లు కల్పించాలి .కార్మికుల కుటుంబాలకు ఇండ్లు వెంటనే మంజూరు చెయ్యాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్రీనివాస్, మాజీ ఉపసర్పంచ్ కుమార్, మాజీ వార్డు సభ్యులు శ్రీనివాస్, కార్మిక సంఘం గ్రామ శాఖ ఉపాధ్యక్షులు శనిగరం సాయిలు, కార్మిక సంఘం సభ్యులు, వివిధ సంఘాల ప్రజా నాయకులు ఎంఎస్పి జిల్లా ఉపాధ్యక్షులు లక్ష్మణ్ మాదిగ, స్వామి, పోచయ్య, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మే డే వేడుకలు

జగదేవపూర్: మే01(ప్రజాజ్యోతి): మండల వ్యాప్తంగా మే డే వేడుకలను కార్మిక సంఘాల ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. భవన నిర్మాణ కార్మిక సంఘం సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు నర్ర బిక్షపతి మునిగడపలో బీఎన్ఆర్ కేఏస్ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేస్తూ స్వీట్లు తినిపించుకున్నారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం నాయకులు నారాయణ రెడ్డి, ఆంజనేయులు, సత్యనారాయణ, బాలయ్య, సోములు, రమేశ్, బాలేశం తదితరులు ఉన్నారు.



## టెన్త్ ఇంటర్ పాస్ అయిన విద్యార్థులను అభినంధిచిన అప్పారెడ్డి గూడ మాజీ సర్పంచ్ పూజిత శ్రీనివాస్ గౌడ్



**షాబాద్ మే 1(ప్రజా జ్యోతి) :** సమాజంలో ఉన్నత స్థానంలో నిలబడాలంటే ఒక చదువు తోనే సాధ్యం అవుతుంది మాజీ సర్పంచ్ పూజిత శ్రీనివాస్ గౌడ్ షాబాద్ మండలం అప్పరెడ్డి గూడ గ్రామంలో టెన్త్ ఇంటర్ పాస్ అయిన విద్యార్థులను అభినంధించి స్వీట్లు తినిపించడం జరిగింది విద్యార్థులతో మాట్లాడి ఇంకా మీరు పై చదువులు చదివి మీ అనుకున్న లక్ష్యాలను చేరుకోవాలని సమాజంలో మంచి పేరు ప్రతిష్టలు సంపాదించాలని తల్లి తండ్రులను గౌరవించాలని విద్యార్థులకు తెలియజేశారు.

## మేడే స్ఫూర్తితో పోరాడాలి.. హక్కులు సాధించుకోవాలి...

### సీఐటీయూ వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు ఆర్ మహిపాల్



**మోమిన్పేట్ మే 1 (ప్రజా జ్యోతి :** మోమిన్పేట్, మే 1: మేడే స్ఫూర్తితో కార్మికులు నాలుగు లేబర్ కోడ్స్ రద్దు కోసం పోరాడాలని సీఐ టీ యూ వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు ఆర్ మహిపాల్ పిలుపునిచ్చారు. గురువారం మేడే సందర్భంగా మోమిన్పేట్ కేంద్రంలో మేడే ఉత్సవాల్లో ఎర్రజెండా ఆవిష్కరించి ఆయన పాల్గొని, అంగన్వాడి భారతీ %బీరిశితి% జిల్లా నాయకురాలు మాట్లాడుతూ.. పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను మోడీ పాలనలో కాపాడుకోవలసిన గత్యంతరం ఏర్పడిందన్నారు. కేంద్రంలో మూడవసారి అధికారంలోకి వచ్చిన మోడీ ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్స్ ను దొడ్డిదారిలో ఆమోదించుకొని అమలు చేయజూస్తుందన్నారు. కార్మిక చట్టాలను రద్దు చేస్తూ నాలుగు లేబర్ కోడ్స్ ను తీసుకురావడం యాజమాన్యాల కొమ్ము కాయడమే అన్నారు. లేబర్ కోడ్స్ అమలయితే కార్మికులు సంఘం పెట్టుకోవడానికి సమ్మె చేయడానికి హక్కులు కఠినతరం అవుతాయన్నారు.లేబర్ కోడ్స్ రద్దు కోసం దేశవ్యాప్తంగా అన్ని ఉద్యోగ, కార్మిక సంఘాల ఆద్వర్యంలో మే 20 న జరిగే సార్వత్రిక సమ్మెలో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో సీఐటీయూ అంగన్వాడి నాయకులు వసంత, భారతీ రేణుక, నాగలక్ష్మి, ప్రమీల, ఆయాలు, ఎన్ లక్ష్మి అను సుజ వారసులు రైతులు కూలీలు పాల్గొన్నారు.

## శ్రమ జీవుల చమట చుక్కలు సలాం..

### బోయినపల్లి మార్కెట్ యార్డ్లో కార్మికుల దినోత్సవాన్ని జరుపుకుంటున్న యూనియన్ సభ్యులతో ఏఐటీయూసీ రాష్ట్ర నాయకుడు నర్సింహా ..





**సికింద్రాబాద్/కంటోన్మెంట్ (ప్రజా జ్యోతి) :** శ్రమ జీవుల చమట చుక్కలు సలాం అంటూ బోయినపల్లి మార్కెట్ యార్డ్ లో ఏఐటీయూసీ రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రటరీ నరసింహ అద్వర్యం లో పెద్ద ఎత్తున కార్మికుల దినోత్సవాన్ని వేడుకలు జరుపుకున్నారు. ఈ వేడుకలలకు బోయినపల్లి మార్కెట్ యార్డ్ ఛైర్మెన్ ఆనంద్ బాబు, వైస్ ఛైర్మెన్ దేవేందర్ లు ముఖ్య అతిధులుగా ఫల్గుణి కార్మికుల జండాను ఆవిష్కరించారు ఈ సందర్భంగా మార్కెట్ యార్డ్ యూనియన్ సభ్యులకు హమాలీ కారికులకు శుభాకాంక్షలు తెలిపారు, ఈ సందర్భంగా నర్సింహా మాట్లాడుతూ.. కార్మికుల సామాజిక మరియు ఆర్థిక విజయాల వార్షిక వేడుక నే ఈ కార్మికుల దినోత్సవము అని అన్నారు ,కార్మికుడు తన చెమట చుక్కలను, రక్త మాంసాలను కరిగించి పని చేస్తేనే ఈ ప్రపంచం ముందుకు సాగుతుంది. వారి శ్రమకు తగిన గుర్తింపు ఇస్తూ జరుపుకునే పండుగే కార్మిక దినోత్సవం, మే డే కార్మికుల ఐక్యత, పోరాటా లకు నిదర్శనంగా నిలుస్తుంది. మే డేను అంతర్జాతీయ కార్మిక దినోత్సవం అని కూడా పిలుస్తారు అని తెలిపారు కార్యక్రమం లో మార్కెట్ యార్డ్, కంటోన్మెంట్ ప్రాంతానికి చెందిన పలు కార్మిక సంఘాల నాయకులూ మార్కెట్ యార్డ్ పాలకమండలి సభ్యులు రాజేందర్, ప్రభాకర్, యూనియన్ నాయకులూ గట్టయ్య, సమ్మయ్య, ఐల్లయ్య, రాజు, తదితరులు పాల్గున్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారం కోసమే మార్నింగ్ వాక్

### కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్





**శేరిలింగంపల్లి, మే 01 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి డివిజన్ లోగల పాపిరెడ్డి నగర్ లో స్థానిక నాయకులతో కలిసి మార్నింగ్ వాక్ చేపట్టిన కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్. పలు సమస్యలు కార్పొరేటర్ దృష్టికి తీసుకురాగా వీలైనంత త్వరగా పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు.ప్రజలకు చేరువగా వెళ్లి వారి సమస్యలను తెలుసుకుని పరిష్కారం చేసేందుకు మార్నింగ్ వాక్ ఉపయోగపడిందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత సన్నబియ్యం కార్యక్రమంలో భాగంగా స్థానిక రేషన్ షాపులో సక్రమంగా పంపిణీ జరుగుతుందా లేదా అని కార్పొరేటర్ ఆరాతీశారు. అనంతరం సన్న బియ్యం పంపిణి చేశారు.ఈ సందర్భంగా వారి ప్రాంతంలో నెలకొన్న డ్రైనేజ్, రోడ్డు వంటి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని వినతిపత్రం అందజేశారు.ఈ మేరకు కార్పొరేటర్ సానుకూలంగా స్పందిస్తూ ప్రజా సమస్యలు పరిష్కరించేందుకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని కార్పొరేటర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసీ ఇంజనీరింగ్ సెక్షన్ ఏఈ భాస్కర్,పాపిరెడ్డి నగర్ ప్రెసిడెంట్ బద్దం కొండల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, వార్డ్ మెంబర్ రాంబాబు, ప్రభాకర్ రెడ్డి, రమణయ్య, లింగారెడ్డి దానయ్య, వరదరాజులు, అనిల్, విజయ్,మహంకాళి రావు,రాజేశ్వర్, చిన్న, మాధవ,శంకర్ గౌడ్,ఆంజనేయులు, ఝాన్సీ స్థానికవాసులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన దేవాలయ ప్రతిష్ట మహోత్సవానికి భారీగా తరలిరండి




**అబ్దుల్లాపూర్ మెట్టు మే 01 (ప్రజా జ్యోతి) :** హయత్ నగర్ మండలం మునగనూరు గ్రామం లోని రామానుజ నగర్ కాలనీలో నూతనంగా నిర్మించిన శ్రీ పద్మావతి గోదా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి నూతన దేవాలయ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం నేటి నుండి ఘనంగా నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమానికి పరిసర ప్రాంతాల భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని నిర్వాహక కమిటీ సభ్యులు పీవీ నరసింహారావు భక్తులకు విజ్ఞప్తి చేశారు. నేటి నుండి మే 8వ తేదీ వరకు ఆలయ ప్రాంగణంలో ఉదయం నుండి సాయంత్రం వరకు నిత్యం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి శ్రీ భాష్యకార సిద్ధాంత పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీరామచంద్ర రామానుజ జీయర్ స్వామి ఆలయ మహోత్సవానికి ప్రత్యేక అతిథిగా విచ్చేసి కార్యక్రమంలో పాల్గొంటారన్నారు. ఆధ్యాత్మిక శోభ ఉట్టిపడేలా శ్రీ పద్మావతి గోదా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి నూతన దేవాలయ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు.

# కార్మికులకు అండగా నిలిచేది ఏఐటీయుసి

- నిత్యం కార్మికులు గౌరవించబడాలి
- ఘనంగా మేడే వేడుకలు



**తాండూర్ మే 1 ప్రజా జ్యోతి :** అనునిత్యం కార్మికుల హక్కుల కోసం ఏఐటీయూసి కార్మిక సంఘం అండగా నిలుస్తుందని ఏఐటియుసి జిల్లా గౌరవ అధ్యక్షురాలు, సిపిఐ జిల్లా కార్యదర్శి విజయలక్ష్మి పండిత్ పేర్కొన్నారు. గురువారం రోజు ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని వికారాబాద్ జిల్లా, తాండూరులో మున్సిపల్ కార్యాలయం వద్ద, బెల్కటూరు గ్రామ శివారులోని పెన్న సిమెంట్ ఫ్యాక్టరీ వద్ద ఏర్పాటు చేసిన కార్మిక జెండాను ఎగురవేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ 1886లో ఆనాడు చికాగో నగరంలోని హే మార్కెట్ వద్ద కార్మికుల పని గంటలు తగ్గించాలని కార్మికులు పోరాటం చేస్తే వారిపై కాల్పులు జరపడంతో ఎంతోమంది కార్మికులు నేలకొరిగారని చెప్పారు. అప్పుడు పుట్టిన ఈ ఎర్రజెండా పవిత్రమైనదని, ఎన్నో విలువలతో, భారత స్వాతంత్రం కంటే ముందే ఏఐటియుసి ఆవిర్భవించి, స్వాతంత్ర ఉద్యమంతో పాటు కార్మికుల హక్కుల కోసం పనిచేస్తున్న తెలిపారు. తాండూర్ ప్రాంతంలో కూడా ఏ కార్మిక సంఘాలు లేని సమయంలో కూడ ఇక్కడ ఏటీయూసీ యూనియన్ బలంగా ఉండి కార్మికుల హక్కులను సాధించడం జరిగిందన్నారు. ఇక్కడి సిమెంట్ ఫ్యాక్టరీ లలో ,ఎంతోమంది కార్మికులకు కష్టకాలంలో అండగా నిలవడం జరిగిందని గుర్తు చేశారు. మరణించిన కార్మికుల కుటుంబాలకు లక్షల్లో ఆర్థిక సహాయం చేయించిన చరిత్ర ఉందన్నారు.అలాగే పొట్లూరి నాగేశ్వరరావు, ఓబులేష్,జనార్దన్ రెడ్డి, పిజె.చంద్రశేఖర్, పటేల్, జగ్నారాయన్, నాయకులు కార్మికుల కోసం చేసిన సేవలను కొనియాడారు. ఈరోజు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మికుల చట్టాలన్నింటినీ నాలుగు కోడ్ ల కింద విభజించి, పోరాటాలు చేసి సాధించిన చట్టాలను, హక్కులను, పూర్తిగా నిర్వీర్యం చేసే పనిలో ఉందని విమర్శించారు. కార్మికులు దీన్ని గుర్తించి పోరాటం చేయవలసిన అవసరం ఆసన్నమైందని, కార్మికులు బాగుండాలని అందరూ సంఘటితం కావాలని ఏఐటీయూసీ తరపున పిలుపునిస్తున్నామన్నారు. ఆర్థికంగా బలపడిన కొందరు కార్మిక నాయకులు కంపెనీ యాజమాన్యానికి తలోగ్గి అమ్ముడు పోయి, కార్మికుల ఐక్యతను విభజించు పాలించు అనే విధంగా చేస్తున్నారని విమర్శించారు. అన్ని కార్మిక సంఘాలు ఏకతాటిపైకి వచ్చి పోరాటం చేయాలని ఒక వైపు పిలుపు నిస్తు మరోవైపు కార్మిక సంఘాలను చీల్చే విదంగా పనిచేస్తు కార్మిక ద్రోహులుగా ఉన్నారని ఆమె వర్ణించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి రవీందర్, పాండు, గోపాల్ రెడ్డి, సురేష్ అజయ్ రామ్, రాజేందర్, జగదాంబ, విజయ్ ముత్తెప్ప తదితరులు పాల్గొన్నారు.



# నింగి నేల ఆధ్వర్యంలో శ్రీకాంతాచారి స్మారక అవార్డు ప్రధానోత్సవం

- తెలంగాణ వేగుచుక్క శ్రీకాంతా చారి : ఎమ్మెల్సీ మధుసూదనాచారి
- 90 మంది ఉద్యమకారులకు అవార్డుల ప్రధానం – శ్రీకాంతాచారి మాతృమూర్తి శంకరమ్మకు సన్మానం



**కుత్బుల్లాపూర్ మే 1(ప్రజా జ్యోతి) :** తెలంగాణ మలిదశ ఉద్యమంలో తన ప్రాణాన్ని సైతం అగ్నికి ఆహుతి చేసి తెలంగాణ ఉద్యమానికి అగ్గిరాజేసిన తెలంగాణ తొలి అమరవీరుడు శ్రీకాంతాచారి అని, అతని త్యాగం వెలకట్టలేనిదని అతని త్యాగ ఫలితమే నేడు మన తెలంగాణ అని శాసనమండలి సభ్యులు మధుసూదనాచారి అన్నారు మల్లారెడ్డి గార్డెన్ లో జరిగిన శ్రీకాంతాచారి మెమోరియల్ అవార్డు ప్రధానోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు, తెలంగాణ విశ్వకర్మ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వేములవాడ మదన్మోహన్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో కీలక భూమిక వహించిన విశ్వకర్మ ముద్దుబిడ్డ శ్రీకాంతాచారి అతడు మా జాతి రత్నం అని కొనియాడారు, ఇంతటి మహత్తర కార్యక్రమాన్ని చేపట్టిన నింగి నేల మేము సైతం సభ్యులను ఆయన పేరుపేరునా అభినందించారు, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు శ్రీనివాస గౌడ్ మాట్లాడుతూ శ్రీకాంత్ చారి పేరున ఏదైనా ఒక స్మృతి వనం ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఇంత గొప్ప కార్యం హైదరాబాదులోనే కాకుండా దేశ రాజధాని అయిన ఢిల్లీలో జరిగేలా చూస్తానని ఆయన మాట ఇచ్చారు, శ్రీకాంతాచారి మాతృమూర్తి శంకరమ్మ మాట్లాడుతూ గత టిఆర్ఎస్ ప్రభుత్వం శ్రీకాంతాచారి కి మా కుటుంబానికి చేసింది చాలా తక్కువ అని హైదరాబాదులో ఎల్బీనగర్ ప్రాంతంలో నిర్మిస్తున్న హాస్పిటల్ కు శ్రీకాంత్ చారి పేరు పెట్టాలని ప్రభుత్వాన్ని కోరారు, విశ్వకర్మ మను మయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కృష్ణమాచారి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో విశ్వకర్మలది ప్రముఖ పాత్ర అని శ్రీకాంతాచారి మారోజు వీరన్న తెలంగాణ జాతిపిత జయశంకర్ సార్ తెలంగాణ ఉద్యమ ఉస్మానియా యూనివర్సిటీ ముద్దుబిడ్డ దరువు అంజన్న లాంటివాళ్ళు ఎందరో తెలంగాణ ఉద్యమాన్ని ముందుండి నడిపారని అన్నారు, నింగి నేల మేము సైతం సలహాదారులు ఉద్యమ నేత దరువు అంజన్న మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతి సంవత్సరం శ్రీకాంతాచారి జయంతి, వర్ధంతులను అధికారికంగా జరపాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా తెలంగాణ నలుమూలల నుండి విచ్చేసిన తెలంగాణ ఉద్యమంలో విరోచితమైన పోరాటపటిమ చూపి జైలు పాలై కేసులు పెట్టుకొని ప్రభుత్వం నుండి ఎటువంటి ఆదరణకు నోసుకోలేని అసలు సిసలైన ఉద్యమకారులను నింగి నేల మేము సైతం శ్రీకాంతా చారి మెమోరియల్ అవార్డును 90 మంది ఉద్యమకారులకు ఇచ్చి ఘనంగా సత్కరించారు, ఈ కార్యక్రమంలో రాళ్ల బండి విష్ణు పుల్లోజు అశోక్ చారి వీరాచారి సంగీత దర్శకులు విష్ణు కిషోర్ సినిమా హీరో రఫీ రోషం బాలు, గుండ్రాతి శారద నింగి నేల మేము సైతం అధ్యక్షులు యాదగిరి ప్రసన్న కుమారస్వామి రోహిణి అనురాధ గౌడ్ శివారెడ్డి ఇందిరా సతీష్ దశరథ్ తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా కళాకారులు పాడిన పాటలు సభను కంటతడి పెట్టించాయి.

## పది ఫలితాల్లో ప్రభంజనం సృష్టించిన మెగా సిటీ స్కూల్






**అబ్దుల్లాపూర్ మెట్టు మే 01 (ప్రజా జ్యోతి) :** ఎల్బీనగర్ నియోజకవర్గం పరిధిలోని హయత్ నగర్ డివిజన్ లో గల మెగాసిటీ స్కూల్ పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో 100% ఉత్తీర్ణత సాధించిన ఏకైక విద్యాసంస్థగా నిలిచింది. హయత్ నగర్ డివిజన్ లోనే 584/600 సాధించిన ఏకైక విద్యాసంస్థ మెగా సిటీ స్కూల్, 39 మంది విద్యార్థిని విద్యార్థులు 500 మార్కులకు పైగా, 450 మార్కులకు పైగా 19 మంది విద్యార్థిని విద్యార్థులు, 400 మార్కులకు పైగా 19 మంది విద్యార్థిని విద్యార్థులు అత్యద్భుత ఫలితాలు సాధించి మెగాసిటీ స్కూల్ ను ముందు వరుసలో ఉంచారు. గురువారం మెగాసిటీ స్కూల్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మెగాసిటీ స్కూల్ డైరెక్టర్ సుబ్బారెడ్డి, ప్రిన్సిపాల్ వాసు సార్, వైస్ ప్రిన్సిపాల్ స్వాతి మేడం, పదవ తరగతి అధ్యాపక బృందం పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో అత్యద్భుత ప్రతిభ కనబరిచి ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థినీ విద్యార్థులను ఘనంగా సత్కరించి వారిని అభినందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మెగాసిటీ స్కూల్ యాజమాన్యం కృషి పట్టుదలతో ఈ ఫలితాలు సాధ్యం అయ్యాయన్నారు. ప్రతి విద్యార్థినీ విద్యార్థిపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి వారిని చదువులో రాణించేలా తమ అధ్యాపక బృందం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు.ఈ అద్భుత ఫలితాలు ఒక్కరోజుతో సాధ్యం కాలేదని నిరంతర కృషితో ఫలితం దక్కిందన్నారు,విద్యార్థుల తల్లిదండ్రుల నమ్మకాన్ని నిలబెట్టేలా మెగాసిటీ స్కూల్ యాజమాన్యం ప్రతి సంవత్సరం మరిన్ని మెరుగైన ఫలితాలు సాధిస్తూ ముందుకు వెళుతుందన్నారు.ప్రతి సంవత్సరం ఒక్కో మెట్టు ఎక్కుతూ ఫలితాల ప్రభంజనం సృష్టించడంలో మెగాసిటీ స్కూల్ ఎనలేని కృషి చేస్తుందన్నారు.

## ప్రపంచ కార్మికుల దినోత్సవం సందర్భంగా ఐడిఏ కూకట్పల్లి, జీడిమెట్లలో మే డే వేడుకలుగా నిర్వహణ

### కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాటం చేస్తానని కె.యం. ప్రతాప్ ప్రకటన




**కుత్బుల్లాపూర్ మే 1(ప్రజా జ్యోతి) :** ప్రపంచ కార్మికుల దినోత్సవం, మే డే సందర్భంగా ఐడిఏ కూకట్పల్లి లో గల ఆల్ మెలో ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో మరియు ఐడిఏ జీడిమెట్లలో ఐఎన్టియుసి జెండాను ఆవిష్కరించిన కార్మికుల యూనియన్ అధ్యక్షులు, రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు,పెద్దలు, శ్రీ కె.యం.ప్రతాప్ ఈ సందర్భంగా కార్మికులకు మే డే శుభాకాంక్షలను తెలియజేశారు ప్రతాప్ కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాడుతానన్నారు. ఎల్లవేళలా వారికి అండగా నిలుస్తామన్నారు, కార్మికుల శ్రేయస్సుకు శ్రమిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఆల్ మెలో ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ యూనియన్ జనరల్ సెక్రెటరీ శాంతారావు, ఉపాధ్యక్షులు రాంచందర్, శ్రీనివాస్ రెడ్డి కోశాధికారి జయన్న, సంయుక్త కార్యదర్శి మల్లికార్జున్, కార్యనిర్వాహక కార్యదర్శులు సురేష్, చిన్నపురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మహాప్రస్థానంలో పని చేస్ కార్మికులుకు సన్మానం

### – మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయి బాబా



**శేరిలింగంపల్లి,మే 01 (ప్రజాజ్యోతి) :** కార్మికుల దినోత్సవం సందర్భంగా రాయదుర్గం లోని వైకుంఠ మహా ప్రస్థానం లో పనిచేసేవారందరికీ శాలువాతో సత్కరించిన శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు,గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా కార్మికులు దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా మహా ప్రస్థానంలో పనిచేసేవారందరికీ బహుమతులను, స్వీట్ బాక్స్ లను అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రతి మనిషి ఆఖరి మజిలీ చావు,అట్టి ఆఖరి గమ్యంలో మీరంతా అందించే సేవలు ఆదర్శప్రాయం అని,అతి ముఖ్యంగా కరోనా సమయం లో మహా ప్రస్థానం సిబ్బంది అందించిన సేవలను ఎప్పటికి మర్చిపోలేమనీ కొనియాడారు. ఒక మనిషి చనిపోతే సొంత కుటుంబికులే రాలేని రోజుల్లో మీరే అన్ని అయ్యి అంత్యక్రియలు చేయడం ఎంతో ఆదర్శం.మీరు అందించే సేవలకు మేము మా తృప్తి కొరకు అందిస్తున్న ఈ చిన్న కానుక".భవిష్యత్తులో ఏవరికి ఏ అవసరం వచ్చినా ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు.ఈ కార్యక్రమంలో మహాప్రస్థానం మేనేజర్ రాజ్ కుమార్, మహా ప్రస్థానం సిబ్బంది మరియు నాయకులు అంజమ్మ, దారుగుపల్లి నరేష్, రమేష్ గౌడ్, శామ్లెట్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ నారాయణఖేడ్ డిపో శుభవార్త

### – 10%. సబ్సిడీతో డీలక్స్ ప్రయాణం..




**కల్ ర్. 1.మే.. ప్రజాజ్యోతి :** సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ నియోజకవర్గం లో ఉన్న బస్సు డిపో మే డే సందర్భంగా ఢిలక్స్ బస్సులో 10%తో ప్రయాణించవచ్చు డీలక్స్ బస్సులు ప్రయాణము. నారాయణఖేడ్ డిపో మేనేజర్ మల్లేశం గురువారం మాట్లాడుతూ నారాయణఖేడ్ చుట్టుపక్కల ప్రాంత ప్రయాణికులు డీలక్స్ బస్సులను సద్వినియోగం చేసుకోగలరు. నారాయణఖేడ్ నుండి జేబీఎస్ వరకు డీలక్స్ బస్సు230 రూపాయలు. పాత చార్జీ. ఇప్పుడు కొత్త చార్జీ( 210) రూపాయలు. నారాయణఖేడ్ నుండి లింగంపల్లి కి 210రూపాయలు డీలక్స్. పాత చార్జీ. కొత్త చార్జీ (190) రూపాయలు. నారాయణఖేడ్ టు సంగారెడ్డి 160 రూపాయలు డీలక్స్. ఇప్పుడు(140) రూపాయలు మాత్రమే... నారాయణఖేడ్ నుండి సంగారెడ్డికి జోగిపేట్ 10% రాయితీతో మంత్లీ సీజన్ టికెట్ ఇవ్వబడును ఇట్లు నారాయణఖేడ్ డిపో మేనేజర్ మల్లేశం 9959223170. సుఖ ప్రయాణం బస్సు ప్రయాణం నమ్మదగిన ప్రయాణం ఆర్టీసీ ప్రయాణం. నిదానమే ప్రధాన నాదంతో ముందుకు సాగుతున్న తెలంగాణ ఆర్టీసీకి అభివృద్ధికి చేదోడు వాదోడుగా ఉండాలని ఇంటిలోని ఏ శుభకార్యానికైనా పార్టీ సి బస్సులను ఉపయోగించుకోవాలి అని ప్రయాణికులకు సూచనలు చేశారు అవసరం ఉన్నవారు పైన పేరుకున్న ఫోన్ నెంబర్తో సంప్రదించగలరు.

# ఘనంగా మే డే జెండా ఆవిష్కరణ

మెట్ పల్లి ప్రతినిధి, మే 1, ప్రజా జ్యోతి:
పట్టణంలో 139వ మేడే ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఏఐటీయూసీ అనుబంధ సంఘం టీపీస్ బిల్డింగ్ కన్స్ట్రక్షన్ అండ్ వర్కర్స్ యూనియన్ పాత బస్టాండ్ వెల్లుల రోడ్ లో భవననిర్మాణ కార్మిక సంఘాలతో ఏర్పాటు చేసిన జెండాను జిల్లా అధ్యక్షుడు ఏశవేని గణేష్



ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...కార్మికులందరికి 139వ మేడే శుభాకాంక్షలు తెలిపారు. మేడే కార్యక్రమం ప్రపంచవ్యాప్తంగా కార్మికులందరూ జరుపుకునే కార్యక్రమం అని అన్నారు. ఎందరో కార్మికుల త్యాగాల ఫలితంగా మనకు 44 కార్మిక చట్టాలు అమలులోకి వస్తే ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం వాటిని రద్దుచేసి కేవలం నాలుగు కార్మిక చట్టాలను అమలు చేయడంపై అసహనం వ్యక్తం చేశారు. పూర్వ చట్టాల అమలుకై దేశవ్యాప్తంగా జరిగే కార్మికుల ధర్నాలను విజయవంతం చేయాలని ఈ సందర్భంగా కార్మికులను కోరారు. కేంద్ర ప్రభుత్వం మెడలు వంచి 44 చట్టాలను అమలుపరిచే వరకు కార్మిక సంఘాలతో నిరంతరం ధర్నాలు నిరసన కార్యక్రమాలు చేపడతామని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లాఅధ్యక్షుడుఏశవేని గణేష్ సంఘం ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఎండి ఉస్మాన్, పొన్నాల ఎల్లేష్ , జనగాం రమేష్,మాతంగి ప్రకాష్,చౌదరి శివకుమార్, కాశా వినయ్ ,మరంపల్లి రాజు,మహమ్మద్ హఫీజ్, ఒద్దుల రాకేష్, జనగాం నర్సింహులు, ముజ్జు,ప్రశాంత్,భజరంగ్,దేవేందర్, రామచంద్రం, లంకలపెల్లి రాజేష్,మహంకాళిరాజు,మాధవ్, కొడిచేర్ల దేవరాజం, కాశ సంజీవ్,తిరుపతి, తుడి నాగరాజు,జమీల్,చిట్యాల శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికుల మేడే జెండా ఆవిష్కరణ

మెట్ పల్లి ప్రతినిధి, మే 1, ప్రజా జ్యోతి:
మున్సిపల్ కార్యాలయంలో గురువారం రోజు ప్రపంచ కార్మికుల దినోత్సవం అయినా 139



వ మేడే జెండా కార్మిక సంఘం అధ్యక్షుడు బర్ల లక్ష్మణ్ ఆవిష్కరించి ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ ఉద్యోగు లు సానిటరీ ఇన్స్పెక్టర్ రత్నాకర్, ముజీబ్, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఎండి ఉస్మాన్, పాల్గొని అనంతరం వారు మాట్లాడుతూ మే 1- 1986 న సమ్మెలో పాల్గొన్న కార్మికులపై యజమాన్యాల తుపాకి తూటలకు నేలకొరిగిన అమరవీరుల రక్తంతో తడిసి ఎగిరేసిన జెండాని తెల్పిన్నారు.

## శ్రీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులకు , పేరెంట్స్ కి సన్మానం



జగిత్యాల టౌన్,మే 01,(ప్రజాజ్యోతి)
బుధవారం రోజున విడుదలయిన పది ఫలితాల్లో శ్రీ కృష్ణవేణి విద్యార్థులు జిల్లా స్థాయి టాపర్స్ గా నిలిచినందుకు గాను విద్యార్థులను ప్రిన్సిపాల్ జ్యోతి మేడం,కరెస్పాండెంట్ రవీందర్ రెడ్డి,స్టాఫ్ విద్యార్థులను,పేరెంట్స్ ని సన్మానించారు. ఇందులో భాగంగా 580 మార్కులతో జిల్లాస్థాయిలో టాపర్ గా నిలిచిన ఎర్రోజు కీర్తన ,560 తో మహేష్ కుమార్,541 కొండ హాని,536 మార్కులతో చిలుక శివాని,రిషిత కుమారి 530 మార్కులు సాధించారు. విద్యార్థులు ,పేరెంట్స్ మాట్లాడుతూ సాధారణ విద్యార్థులతో అసాధారణ ఫలితాలు సాధించేలా కృషి చేస్తున్న శ్రీ కృష్ణవేణి యాజమాన్యానికి,ఉపాధ్యాయ బృందానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, పేరెంట్స్, ఉపాధ్యాయులు, శ్రీ కృష్ణవేణి యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ ఓకేషనల్ పస్టియర్లో మానస ప్రతిభ - సన్మానించిన కళాశాల బృందం

జగిత్యాల టౌన్, మే 1( ప్రజా జ్యోతి):
జగిత్యాల పట్టణంలోని నేతాజీ ఒకేషనల్ జూనియర్ కళాశాలకు చెందిన ఉమ్మడి కరీంనగర్



జిల్లాలో ఇంటర్ ఒకేషనల్ బైపీసీ పస్టియర్లో ఎం.పీ.హెచ్.డబ్ల్యు కోర్సులో భోగ మానస 500 గాను 489 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచారు. కళాశాల కరస్పాండెడెంట్ సింగం భాస్కర్, ప్రిన్సిపాల్ గంగాధర్ డాక్టర్ రేవతి, ఐశ్వర్య, హరికృష్ణ, అధ్యాపకుల బృందం మానస ను ఘనంగా సన్మానించినారు.

## 2025 పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో గౌతమ హై స్కూల్ విద్యార్థులు ముందంజ

జగిత్యాల టౌన్ మే 01, ప్రజాజ్యోతి
బుదవారం రోజున విడుదలైన పదవ తరగతి 2025 ఫలితాలలో గౌతమ విద్య సంస్థల విద్యార్థులు విజయ ఢంకా మోగించారు500 మార్కుల పైగా 42 విద్యార్థులు , 400 మార్క్ లకు పైగా 27 మంది విద్యార్థులు , 300 మార్కుల పైగా 8 మంది పైగా విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. గౌతమ హై స్కూల్ నుండి పరీక్ష కి హాజరు



అయిన విద్యార్థులు 100% ఉతీర్ణత సాధించారు ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ ,ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అభినందించారు.

# మహిళా అగ్రికల్చర్ కళాశాల తరలింపు ఉపసంహరించుకోవాలి

జగిత్యాల జిల్లాలోనే అగ్రికల్చర్ కళాశాలను యధాతథంగా కొనసాగించాలిలి
లేదంటే పోరాటాన్ని ఉధృతం చేస్తాం
జగిత్యాల జిల్లా విద్యార్థి నాయకుల ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం

జగిత్యాల టౌన్ మే 1 (ప్రజా జ్యోతి):
గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తెలంగాణ సాంఘిక సంక్షేమరెసిడెన్షియల్ మహిళ అగ్రికల్చర్ కళాశాలను జగిత్యాల జిల్లాలో ఏర్పాటు చేసింది. అప్పటి మంత్రి కొప్పుల ఈశ్వర్ ప్రత్యేక చొరవతో జిల్లాలో అగ్రికల్చర్ మహిళా కళాశాల ఏర్పాటయింది. వెల్గటూరు మండలంలోని స్తంభంపల్లి వద్ద శాశ్వత భవన నిర్మాణానికి 70 ఎకరాల స్థలాన్ని సైతం గుర్తించడం జరిగింది. అప్పటివరకు తరగతులు కొనసాగించేందుకు వీలుగా, విద్యా సంవత్సరాన్ని మొదలుపెట్టేందుకు తాత్కాలిక ంగా కోరుట్లలోనీ ప్రభుత్వ భవనంలో తరగతులను ప్రారంభించి కొనసాగిస్తున్నారు. వ్యవసాయమే ప్రధాన జీవనాధారంగా ఉన్న ఇక్కడికి ప్రాంత ప్రజలకు, ఇక్కడి విద్యార్థినిలు వ్యవసాయ విద్యను అభ్యసిస్తూ ఉన్నతంగా ఎదిగేందుకు అవకాశం ఉంది. అయితే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ నిర్ణయంతో ఇక్కడి కళాశాలను సిద్దిపేట జిల్లాలోని బెజ్జంకి ప్రాంతానికి తరలించేందుకు సిద్ధమయింది.. దీన్ని మేము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాము.ఇది మన జగిత్యాల జిల్లాకు జిల్లా అభివృద్ధికి, నిరోదకం ఈ ప్రాంతానికి తీవ్రమైన అన్యాయం అని అన్నారు. %ూ×ూఖీ% జిల్లా కన్వీనర్ అక్రమ్ మాలిక్ మాట్లాడుతూ ఈ ప్రాంతానికి మీరు అదనంగా యూనివర్సిటీ, విద్యాసంస్థలు, పరిశ్రమలను తీసుకువచ్చి నెలకొల్పల్సింది పోయి .. ఇప్పటికే ఉన్న కళాశాలను మరోచోటికి తరలించడం దుర్మార్గం.ప్రభుత్వం వెంటనే నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి లేదంటే మరింత ఉధృత పోరాటానికి కార్యచరణ సిద్ధం చేస్తాం అన్నారు. కళాశాల ఇక్కడే కొనసాగితే ఇక్కడి ప్రాంత బాలికలు ఎక్కువమంది వ్యవసాయ విద్య అభ్యసించేందుకు అవకాశం ఉంటుంది.తద్వారా ఇక్కడి ప్రాంతంలో వ్యవసాయంలో నూతన ఒరవడులు, సాంకేతికత వినియోగం, ఉత్పాదకత పెంచేందుకు పరిశోధనలు పెరుగుతాయి అన్నారు. బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు వంశి మాట్లాడుతూ గత ప్రభుత్వంలో నాటి మంత్రి కొప్పుల ఈశ్వర్ దూరదృష్టితో.. ఇక్కడి ప్రాంత అభివృద్ధి కోసం కళాశాల మంజూరు కోసం కృషి కృషి చేస్తే.. ప్రస్తుత ప్రభుత్వం అనాలోచిత నిర్ణయాలతో ఇప్పటికే కొనసాగుతున్న కళాశాలను బయటకు తరలించేందుకు సిద్ధం కావడం ఇక్కడే ప్రజాప్రతినిధుల




చేతగానితనానికి నిదర్శనం అన్నారు. ప్రగతి నిరోధక, అభివృద్ధి రహిత నిర్ణయాన్ని అందరూ ముక్తకంఠంతో ఖండించాలి అన్నారు అగ్రికల్చర్ మహిళా కళాశాల తరలింపును ప్రభుత్వం ఉపసంహరించుకోవాలి లేదంటే జిల్లా వ్యాప్తంగా ఉన్న విద్యావేత్తలు మేధావులు విద్యార్థి సంఘాలు రైతులు, మహిళలు అన్ని వర్గాల ప్రజల తో కలిసి మా పోరాటాన్ని ఉద్ధృతం చేస్తాం అన్నారు ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మి నారాయణ %దీ=ాఎ% నాయకులు %చీ% వెంకటేష్ విద్యార్థి సంఘాల నాయకులు రాజు నరేష్ ప్రతాప్ మధు రాకేష్ మనోహర్ గంగాధర్ ఆసిఫ్ తదితరులు పాల్గొన్నారు

## మే డే సందర్భంగా మున్సిపల్ కార్మికులకు శాలువాలతో సన్మానం

నిత్యం నీటిని సరఫరా చేస్తున్న జగిత్యాల మున్సిపాలిటీ
200 రూపాయలకు నల్ల కలెక్షన్ ఇంటింటికి అందజేశారు
మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి

జగిత్యాల్ టౌన్,మే 1, (ప్రజాజ్యోతి)
ప్రపంచ కార్మికుల దినోత్సవాన్ని పురస్కరించుకొని మున్సిపల్ ఆవరణలో నిర్వహించిన మే డే ను పురస్కరించుకొని మాజీ మంత్రి వర్యులు తాటిపర్తి జీవన్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ వేడుకలలో పాల్గొని, పారిశుధ్య కార్మికులను శాలువాలతో సన్మానించారు.ఈ సందర్భంగా మాజీ మంత్రివర్యులు జీవన్ రెడ్డి మాట్లాడుతూ.జగిత్యాల మున్సిపాలిటీ ఉమ్మడి రాష్ట్రంలోని నిత్యం నీటి సరఫరా చేసిన ఘనత జగిత్యాల మున్సిపాలిటీ ది అని గుర్తు చేశారు.ఉమ్మడి రాష్ట్రంలోనే జగిత్యాల మున్సిపాలిటీలో కేవలం 200 రూపాయలకు నల్ల కనెక్షన్ ఇంటి ఇంటికి అందజేసిన ఘనత జగిత్యాల మున్సిపాలిటీది అని అన్నారు.అంగడి బజార్, మున్సిపల్ పార్క్ వద్ద వాణిజ్య సముదాయాలు నిర్మించి జగిత్యాల మున్సిపాలిటీకి ఆదాయం సమకూర్చున్నాం పారిశుధ్య కార్మికులకు వేతనాలు చెల్లించామని గుర్తు చేశారు. మున్సిపల్ పారిశుధ్య కార్మికులకు ఇన్సూరెన్స్ ప్రభుత్వ పరంగా కానీ యూనియన్ పరంగా కానీ చేపట్టబడే విదంగా చొరవ తీసుకొంట అని అన్నారు.60 ఏళ్లు దాటిన కార్మికుల కుటుంబాల్లో ఒకరికి అవకాశం కల్పిస్తామని కమిషనర్ హామీ ఇవ్వడం పై హర్షం వ్యక్తం చేశారు.కార్మికులకు బీమా సౌకర్యం కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ దుర్గయ్య, మాజీ కౌన్సిలర్ పుప్పాల అశోక్ గుగ్గిళ్ల హరీష్ నక్క జీవన్ పద్మ సింగరావు



రజనీకాంత్ కాంగ్రెస్ నాయకులు గిరిధర్ ముద్దం రాజిరెడ్డి మరియు మాజీ కౌన్సిలర్స్ యువజన కాంగ్రెస్ నాయకులు భీరం రాజేష్ గుండ మధు కొండ్ర రాజేష్ నాగేంద్ర మధు వివిధ హోదాలో ఉన్న నాయకులు తదితరుల పాల్గొన్నారు.

## ఆర్ జిరావు ట్రస్ట్ అర్హత పరీక్షకు భారీ స్పందన

కొనరావుపేట:మే. 1(ప్రజా జ్యోతి)
సిరిసిల్లలో రంగినేని మోహన్ రావు చారిటబుల్ ట్రస్ట్ అవరాణలో ఆర్.జి.రావు ట్రస్ట్ బొంత దామోదర్ ఆదేశాల మేరకు వారు నిర్వహిస్తున్న ట్రస్ట్ కాలేజీ లో ఉచిత రెండు సంవత్సరాలు ఇంటర్ తో పాటు ఐఐటీ శిక్షణ కొరకు అడ్మిషన్ అర్హత పరీక్ష కు 500 మంది విద్యార్థులు హాజరయ్యారు అని రంగినేని ట్రస్ట్ చైర్మన్ మోహన్ రావు అన్నారు. మొదటి బ్యాచ్ లో 10 మంది విద్యార్థులు జాతీయ స్థాయిలో ర్యాంకులు సాధించారు అని కాలేజీ ఇంచార్జి దినేష్ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ట్రస్ట్ పరీక్ష లో అర్హత సాధించిన వారికి వారి ఆర్థిక పరిస్థితి లు చూసి వారికి 2 సంవత్సరాల పాటు ఉచిత విద్యను అందిస్తాము అని తెలిపారు ఈ రోజు జరిగిన కార్యక్రమంలో రంగినేని ట్రస్ట్ చైర్మన్ మోహన్ రావు ఆర్.జి.రావు ట్రస్ట్ మేనేజర్ రాజేష్, ట్రస్ట్ కాలేజీ ఇంచార్జి దినేష్, అధ్యాపకులు సాలవుద్దీన్, శంకర్, విష్ణు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాన మంత్రి నరేంద్రమోదీ చిత్రపటానికి పాలాభిషేకం

కోనరావుపేట: మే. 1(ప్రజా జ్యోతి):
నిన్నటి రోజున కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కుల గనగన జన



గనగన నిర్ణయం చాలా గొప్ప విషయం అని కొనరావుపేట బిజెపి మండల అధ్యక్షులు మిర్యాలకర్ బాలాజీ అన్నారు ఈ నిర్ణయం ప్రజల కు ఎంతో చాలా మేలు జరుగుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు జింక వెంకటి దుర్ల శంకర్ వేల్పుల తిరుపతి చింతల పర్శరాములు పాక మహేష్ చల్ల జితేందర్ రెడ్డి జలంధర్ యాదవ్ పొన్నం మహేష్ లంబ వేణు మల్లవేని విజయ్ కస్తూరి రాజేందర్ కర్ణాల మహేష్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

కార్మిక చట్టాలను వినియోగించుకోవాలి : జూనియర్ సివిల్ జడ్జి దుర్గం గణేష్

సుల్తానాబాద్ మే 1 (ప్రజా జ్యోతి)
ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని సుల్తానాబాద్ జూనియర్ సివిల్ జడ్జి దుర్గం గణేష్ అన్నారు. గురువారం




అంతర్జాతీయ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల న్యాయ సేవాదికారా సంస్థ ఆధ్వర్యంలో సుల్తానాబాద్ పట్టణంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి దుర్గం గణేష్ మాట్లాడుతూ ఉచిత న్యాయ సహాయం కొరకు మండల న్యాయసేవాధికార సంస్థ ను సంప్రదించాలని, ప్రజలకు న్యాయ సహాయం అందించేందుకు మండల న్యాయసేవాధికార సంస్థ ముందుంటుందని అన్నారు. ప్రతి ఒక్కరికి చట్టాలపై అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో న్యాయ విజ్ఞాన సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా మండల న్యాయ సేవాదికార సంస్థ పనిచేస్తుందని అన్నారు. ప్రతి కార్మికుడు కార్మిక చట్టాలను వినియోగించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా పలువురు న్యాయవాదులు ప్రజలకు కార్మిక చట్టాల గురించి వివరించారు. అనంతరం మేడే సందర్భంగా జడ్జి దుర్గం గణేష్ మున్సిపల్ కార్మికులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మేకల తిరుపతి రెడ్డి, ప్రధాన కార్యదర్శి బోయిని భూమయ్య, ఏజీపీ దూడం ఆంజనేయులు,, సెంకడ్ క్లాస్ మెజిస్ట్రేట్ నేరెళ్ల శంకరయ్య,, లోక్ అదాలత్ సభ్యులు మాడూరి ఆంజనేయులు, చీకటి సంతోష్, మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ నియాజ్, న్యాయవాదులు వొడ్నాల రవీందర్, అవునూరి సత్యనారాయణ, జోగుల రమేష్, సామల రాజేంద్ర ప్రసాద్, గుడ్ల వెంకటేష్ , మున్సిపల్ కార్మిక సంఘం అధ్యక్షుడు పాక మహేష్, మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

## ఐపీఎస్ పాఠశాల విద్యార్థుల విజయకేతనం

సుల్తానాబాద్, మే 1 (ప్రజా జ్యోతి ):
సుల్తానాబాద్ పట్టణంలోని స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు బుధవారం ప్రకటించిన పదవ తరగతి ఫలితాల్లో రాష్ట్ర స్థాయి మార్కులతో అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. ఏ సౌజన్య (583), డి నందు ప్రియ (582),



ఎన్ రోహిత్ రెడ్డి (582) రాష్ట్రస్థాయి మార్కులు సాధించడమే కాక పరీక్షలకు హాజరైన 53 మంది విద్యార్థులలో 43 మంది విద్యార్థులు 520 కు పైగా మార్కులను సాధించారు. ఫలితాలను సాధించిన విద్యార్థులను విద్యాసంస్థ చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియ అభినందిస్తూ పాఠశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి మార్కులు సాధించడం హర్షనీయమని, విద్యార్థుల విద్యా ప్రగతి ధ్యేయంగా అత్యుత్తమ విద్యా ప్రణాళికతో విలువలతో కూడిన విద్యను అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కులగణనతో దేశంలో సామాజిక ఐక్యత బలపడుతుంది

కులగణనకు కాంగ్రెస్, వామపక్షాలు తొలినుంచీ వ్యతిరేకం

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి(ప్రజాజ్యోతి), మే 1:
భారతదేశ వ్యాప్తంగా జనగణన తో పాటే కుల గణనను చేయడానికి కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తూ, బీజేపీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి, పెద్దపల్లి అసెంబ్లీ ఇంచార్జ్, దుగ్యాల ప్రదీప్ కుమార్ సూచన మేరకు గురువారం పెద్దపల్లి పట్టణ మండల శాఖల ఆధ్వర్యంలో పెద్దపల్లి జెండా చౌరస్తాలో మోడీ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం. బిజెపి నాయకులు మాట్లాడుతూ. దేశవ్యాప్తంగా జనాభా లెక్కలతోపాటు కులగణనను



చేపట్టాలని మోదీ సర్కారు కీలక నిర్ణయం తీసుకుందని, పారదర్శకతతో దేశవ్యాప్తంగా కులగణన చేయడం ద్వారా రాజకీయ ప్రయోజనాలకంటే సామాజిక అభివృద్ధికే పెద్దపీట వేస్తున్నట్టు ప్రకటించిందన్నారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలు వారి స్వార్థ రాజకీయ కారణాలతో కులాల లెక్కలు తీశాయని, ఇలాంటి వాటితో



సమాజంలో సందేహాలు చాలా ఉంటాయి.కానీ మోడీ నేతృత్వంలోని బిజెపి ప్రభుత్వం దేశంలో సామాజిక ఐక్యత దెబ్బతినకుండా ఉండాలన్న లక్ష్యమే ధ్యేయంగా కులగణను చేపట్టడం జరుగుతుందన్నారు.కులగణనకు కాంగ్రెస్ తొలినుంచీ వ్యతిరేకం .బిజెపి ప్రభుత్వం జరిపే జన, కులగణనతో దేశం పటిష్ఠంగా మారుతుంది.ఏ వర్గాన్నీ నొప్పించకుండా 10 శాతం ఈడబ్ల్యూఎస్ కోటాను మేం తీసుకొచ్చాం అదేవిధంగా అందరికీ న్యాయం జరిగేలా కుల గణన ఉంటుందని కేంద్ర సమాచార మంత్రి అశ్విని వైష్ణవ్ చెప్పడం జరిగింది అన్నారు.కేంద్ర ప్రభుత్వం జనాభా లెక్కలతోపాటే కులగణనను నిర్వహించాలని తీర్మానించారన్నారు. తెలంగాణ, కర్ణాటకల్లో కులగణన కాంగ్రెస్ జరిపిన కుల అస్తవ్యస్తంగా ఉంది .అది కేవలం వారి రాజకీయంగా స్వార్థం కోసం చేశారన్నారు.స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి చేపట్టిన జనాభా లెక్కల్లో కులగణనను చేర్చలేదు. 2010లో అప్పటి ప్రధాని మన్మోహన్‌సింగ్ నేతృత్వంలో జరిగిన కేంద్ర క్యాబినెట్ సమావేశంలో కుల గణనపై నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. ఆమేరకు లోక్‌సభకు హామీ ఇచ్చారు. కానీ, మంత్రివర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేసి.. కులగణనకు బదులు సామాజిక ఆర్థిక సర్వే(ఎసఈసీసీ)-2011ను నిర్వహించారని. కేవలం రాజకీయ ప్రయోజనాల కోసమే కాంగ్రెస్ నేతృత్వంలోని కూటమి కులగణనను వాడుకుంటున్నాయని ఆరోపించారు. జనగణన కేంద్ర ప్రభుత్వ బాధ్యత అని జనగణన రాజ్యాంగం బద్ధంగా చేస్తోందన్నారు. రాజకీయాల వల్ల మన సామాజిక ఐక్యత దెబ్బతినకుండా ఉండేందుకు కులగణనను జనాభా లెక్కల్లో భాగంగా పారదర్శకంగా నిర్వహించాలని కేంద్ర క్యాబినెట్ నిర్ణయించింది" అన్నారు. ఉత్తుత్తి సర్వేలు జరపడం తమ లక్ష్యం కాదని తెలిపారు. తాము జరిపే జనగణన, కులగణనతో దేశ సామాజిక, ఆర్థిక నిర్మాణం పటిష్ఠం అవుతుందని, దేశం అభివృద్ధి పథంలోకి పయనిస్తుందన్నారు. దేశ, సమాజ ప్రయోజనాలకు, విలువలకు మోదీ ప్రభుత్వం ఎంత కట్టుబడి ఉందో ఈ నిర్ణయంతో స్పష్టమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో శిలారపు పర్వతాలు,తంగేడ రాజేశ్వర్ రావు,పోల్సాని సంపత్ రావు,మేకలశ్రీనివాస్,కావేటి రాజగోపాల్,,ఈర్ల శంకర్ ,వొల్లే తిరుపతి,రాజాం మహంత కృష్ణ, పూరేళ్ల రాజేశం,ఉప్పుకిరన్, ఎర్రోళ్ల శ్రీకాంత్,బొడ్డుపల్లి కుమార్,జాపతి శ్రీనివాస్,గాదాసి సతీష్,ఉమేష్,వేణు,బొడ్డుపల్లి సంపత్,పడాల శ్రీనివాస్, బొడ్డుపల్లి కుమార్,బొడ్డుపల్లి అంజి,పొగుల రాజు,కుక్క అంజి,శివ సాయి,శివయ్య,జె.సంపత్,అజయ్ నాయక్,మహేష్, వంశీ,సురేష్,సతీష్ సాగర్,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మేడే వేడుకలు

కొనరావుపేట, మే1(ప్రజాజ్యోతి):
మండల కేంద్రంతో పాటు సుద్దాల కనగర్తి గ్రామాలలో మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ 1886 అమెరికాలో చికాగో నగరం హార్కెట్ లో 8 గంటల పని విధానం వెట్టి చాకిరి విముక్తి కనీస హక్కుల కోసం కార్మికులు సాగించిన విరోచిత పోరాటాన్ని సహించలేరణి యాజమాన్లకు తొత్తులుగా మారి జరిపిన మారణకాండలో ఆరుగురు కార్మికులు అమరులయ్యారని అన్నారు ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎగమంటే ఎల్లారెడ్డి మాజీ సర్పంచ్ బాపూరెడ్డి సింగిల్ విండో వైస్ చైర్మన్ భూమిరెడ్డి అమాలి కార్మికులు పాల్గొన్నారు



## కులగణన చారిత్రాత్మక నిర్ణయం

- రాజకీయాలకు అతీతంగా మద్దతివ్వండి
- ఇది మోదీ సర్కార్ ఘనతే..
- రాష్ట్ర ప్రభుత్వ సర్వే అంతా తప్పుల తడక
- బిజెపి మండల అధ్యక్షుడు మాలోత్ గాంధీ నాయక్

లక్ష్మీదేవి పల్లి, మే 1, ప్రజా జ్యోతి : ప్రధాని మోదీ నాయకత్వంలో రాజకీయ వ్యవహారాల క్యాబినెట్ కమిటీ రాబోయే జనాభా లెక్కింపులో కులగణనను చేర్చాలని తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకమైందని బీజేపీ మండల అధ్యక్షుడు మాలోత్ గాంధీ నాయక్ అన్నారు. రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీలు, కుల సంఘాలు, మేధావులు, విద్యావేత్తలు దీనికి సహకరించాలని వారు విజప్తి చేశారు. గురువారం కేంద్రం తీసుకున్న ఈ నిర్ణయంతో



దేశవ్యాప్తంగా ప్రజలకు ఎంతో ప్రయోజనం కలగబోతోందని, అత్యంత శాస్త్రీయంగా కేంద్రం నిర్వహించే ఈ సర్వేలో కులాల వారీగా జనాభా వివరాలు తెలుస్తాయని పేర్కొన్నారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏ కులానికి నష్టం వాటిల్లకుండా రిజర్వేషన్ల అమలులో న్యాయం జరుగుతుందని అన్నారు. మోదీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని కాంగ్రెస్ విజయమంటూ ఆ పార్టీ నేతలు ప్రచారం చేసుకోవడం సిగ్గుచేటని మాలోత్ గాంధీ నాయక్ విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ కులగణనకు వ్యతిరేకి అని, ఆ పార్టీ ఏనాడూ దేశవ్యాప్తంగా కులగణన నిర్వహించకపోవడమే ఇందుకు నిదర్శనమని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన కులగణన సర్వే తప్పుల తడక అని ఆరోపించారు. కేంద్రం తీసుకున్న కులగణన నిర్ణయాన్ని స్వాగతిస్తున్నట్లు గాంధీ నాయక్ చెప్పారు. దేశంలో కొన్ని ఏళ్ల తర్వాత మోదీ ఈ ప్రక్రియను తిరిగి ప్రారంభించడం పారదర్శక పాలనకు నిదర్శనమని గాంధీ కొనియాడారు. దేశాన్ని 48 ఏళ్లపాటు పాలించిన కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఏనాడు బీసీల జన గణన చేపట్టలేదని పార్లమెంట్ కో కన్వీనర్ జల్లారపు శ్రీనివాసరావు విమర్శించారు. బీజేపీ 2014లో ఒక ఓబీసీ బిడ్డను ప్రధానమంత్రిని చేసిందని, కేంద్ర మంత్రివర్గంలో 27 మంది ఓబీసీలను, 12 మంది ఎస్సీలను, 8 మంది ఎస్టీలను, 5 గురు మైనారిటీలకు స్థానం కల్పించిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో గోవిందా చారి, కవిత, ధనలక్ష్మి, పారపర్తి వెంకన్న , నవీన్ కుమార్ అరుణ, కళాశ్రీ తదితరులు పాల్గొన్నారు .

## ఆర్ ఆర్ కే వాహిని కళాశాల విద్యార్థినీని సన్మానించిన ఎమ్మెల్యే తెల్లం


భద్రాచలం టౌన్, మే 1, ప్రజాజ్యోతి : ఇటీవల విడుదలైన ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షా ఫలితాల్లో ఎంపిసి గ్రూప్ నందు రాష్ట్రంలో రెండో ర్యాంకు సాధించిన ఆర్ ఆర్ కే వాహిని కళాశాల విద్యార్థినీని భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు తన క్యాంపు కార్యాలయంలో గురువారం




సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్ ఆర్ కే వాహిని కళాశాల నందు ఇంటర్ ప్రథమ సంవత్సరం పూర్తి చేసుకుని రాష్ట్రంలో రెండో ర్యాంకు సాధించిన కమ్మిలి కావ్య హరి సత్య శ్రీ మంచి మార్కులు సాధించినందుకు తెల్లం వెంకట్రావు శాలువాతో సత్కరించారు.. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఆర్ ఆర్ కె వాహిని కళాశాల వారు విద్యపై విద్యార్థుల పట్ల తీసుకున్న ప్రత్యేక శ్రద్ధను అభినందించారు. ఆర్ ఆర్ కె వాహిని కళాశాల అధ్యాపకులు విద్యార్థులపై పెట్టిన ప్రత్యేక దృష్టితోనే ఇంటర్ మొదటి సంవత్సరం ఫలితాలలో స్టేట్ లోనే 467/470 మార్కులతో కమ్మిలి కావ్య హరి సత్య శ్రీ రెండవ స్థానంలో నిలిచిందని అన్నారు. రెండో సంవత్సరంలో కూడా మంచి మార్కులు సాధించి ఆర్ ఆర్ కె వాహిని విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అందుకోవాలని తెలియజేశారు. ఈ మేరకు కళాశాల డైరెక్టర్ మోహన్ సూర్యం, ఉమామహేశ్వర రావు లను అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేని కలిసిన టూ వీలర్ మెకానిక్ యూనియన్

భద్రాచలం టౌన్, మే 1, ప్రజాజ్యోతి : భద్రాచలం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం మేడే దినోత్సవం సందర్భంగా టూ విలర్స్ బైక్ మెకానిక్ యూనియన్ అధ్యక్షులు ఆకుల ప్రదీప్



ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావుని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా బైక్ మెకానిక్ యూనియన్ వారు మాట్లాడుతూ ఎదుర్కొంటున్న సమస్యలను తెలిపారు. దీనిపై సానుకులంగా స్పందించిన ఎమ్మెల్యే సమస్యలు పరిష్కరిస్తానని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, మెకానిక్ యూనియన్ సభ్యులు గౌరవం అధ్యక్షులు సింగ్ మేస్త్రి , శేఖర్, రాంబాబు వైస్ ప్రెసిడెంట్ ఆవుల రాజేష్, రాంప్రసాద్ , భాను, మంగిలాల్, శ్రీరాముల ప్రసాద్, మధు, విశ్వనాథ, గణేష్, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## అన్ని కులాలకు, మతాలకు న్యాయం చేయాలి

ఖమ్మం సిటీ మైనార్టీ ప్రెసిడెంట్ ఎస్కే అబ్బాస్ బేగ్

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి



ఆంధ్రప్రదేశ్ రాజకీయాలు చూస్తుంటే సిగ్గు వస్తుంది ఉమ్మడి ప్రభుత్వం హత్య రాజకీయాలు పొద్దున లేచిన అరెస్టులు ప్రభుత్వానికి పరిశీలించిన నిలదీసిన అరెస్టులు తెలంగాణ ప్రభుత్వాన్ని చూసి బుద్ధి తెచ్చుకోవాలని కోరుకుంటున్నా ను ప్రజలకు ఏం కావాలా ఎలా పరిపాలన చేయాలి అన్ని కులాలు మతాలు అన్ని ప్రాంతాలు న్యాయం చేయాలి నిరుద్యోగులు లేని రాష్ట్రం చేయాలా ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇండియాలో నెంబర్ వన్ పరిపాలన చేశారు ప్రభుత్వం ప్రజల దగ్గర పోయి సేవ చేసేలా చేశారు తెలంగాణలో హత్య రాజకీయాలకు దూరం పెట్టారు తెలంగాణ సీఎం ఆంధ్ర ప్రదేశ్ పిసిసి అధ్యక్షురాలు షర్మిల అమలాపురం మాజీ ఎమ్మెల్యే హర్ష కుమార్ అరెస్ట్ కి ఖండిస్తున్న రాబోయే రోజుల్లో చంద్రబాబు పవన్ కళ్యాణ్ ఇద్దరికీ ఆంధ్రప్రదేశ్ ప్రజలు బుద్ధి చెప్తారు.

## సామ్రాజ్యవాద శక్తుల చేతిలో మగ్గుతున్న శ్రామికవర్గాన్ని రక్షించేది 'ఎర్ర జెండానే'

**ప్రపంచ వ్యాప్తంగా జరుపుకునే ఏకైక పండుగ 'మేడే'**

**చికాగో అమరవీరుల స్ఫూర్తితో కార్మిక, కర్షకులు రాజ్యాధికారంకోసం పోరాడాలి**

**కమ్యూనిస్టులు బలపడితేనే పేదవర్గాలకు న్యాయం**

**సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**

**కొత్తగూడెంలో రెపరెపలాడిన 'అరుణ పతాక'**

**సిపిఐ, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఘనంగా మేడే ఉత్సవాలు**

**అరుణమయమైన కొత్తగూడెం పురవీధుల**

**283 కేంద్రాల్లో ఎగిరిన ఎర్రజెండా**

కొత్తగూడెం , మే 1, ప్రజాజ్యోతి : కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలోని కార్మిక క్షేత్రాలు, కార్మిక వాడలు, ఉద్యోగ క్షేత్రాలు, బస్తీలు, గ్రామాల్లో ఎర్రజెండా రెపరెపలాడింది. సిపిఐ, అనుబంధ ప్రజాసంఘాలు, ఏఐటీయూసీ అనుబంధ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో గురువారం నియోజకవర్గ వ్యాప్తంగా 283 కేంద్రాల్లో మేడే ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. పార్టీ కార్యాలయాలు, విద్యానగర్ బైపాస్ రోడ్డు, గ్రామపంచాయతి కార్యాలయం, ఆటో, హమాలీ, సింగరేణి ప్రధాన కార్యాలయం, రైతుబజార్, భవన నిర్మాణ కార్మికుల అడ్డా తదితర ప్రధాన సెంటర్లలో సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు మేడే జెండాను ఆవిష్కరించారు, చికాగో అమరవీరులకు నివాలులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సభల్లో కూనంనేని





మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా జరుపుకునే ఏకైక పండుగ మేడే అని అన్నారు. 1886లో అమెరికాలోని చికాగో నగరంలో ఎనిమిది గంటల పనివిధానంకోసం జరిగిన సమ్మె సందర్భంగా పాలకులు, యాజమాన్యం జరిపిన కాల్పుల్లో మరణించిన కార్మికుల రక్తంతో తడిసిందే ఈ ఎర్రజెండాఅని పేర్కొన్నారు. వారి అమరత్వంతోనే ఎనిమిది గంటల పనివిధానంతోపాటు అనేక కార్మిక చట్టాలు, హక్కులు ఏర్పడ్డాయని, చికాగో అమరుల స్ఫూర్తితో భారతదేశంతోపాటు ప్రపంచ వ్యాప్తంగా జరిగిన ఉద్యమాలకు ఏలికలు దిగిరాక తప్పలేదన్నారు. బ్రిటీష్ రాజ్యంలో, ఆ తర్వాత స్వతంత్ర భారతంలో పోరాడి, త్యాగాలు చేసి సాధించుకున్న కార్మికుల హక్కులను ఏకమొత్తంగా బిజెపి ప్రభుత్వం రద్దు చేసే కుట్రలకు పాల్పడుతోందని విమర్శించారు. చట్టసభల్లో ఉన్న మందబలంతో కార్మిక, ఉద్యోగ, ప్రజా, రైతు వ్యతిరేక చట్టాలను తీసుకువచ్చిందని, లాభాల్లో నడుస్తున్న సింగరేణి గనులు, రవాణా, టెలికాం, రైల్వే, బ్యాంకులు, ఎలిసి, రక్షణ రంగం, ఇస్రో లాంటి తదితర ప్రభుత్వరంగ సంస్థలను కూడా ఆదాని, అంబానీ లాంటి పెట్టుబడిదారులకు అప్పణంగా కట్టబెట్టిందని విమర్శించారు. ప్రజల కోసం కాకుండా ఆర్థిక బకాసురులకు, ఆర్థిక నేరగాళ్ళగా మోడీ ప్రభుత్వం కొమ్ముకాస్తోందని ఆరోపించారు. కులాలు, మతాలు, ప్రాంతాల మధ్య విద్వేషాలు రెచ్చగొడుతూ పబ్బంగడుకుంటుందేతప్ప దేశ ప్రజలకు మోడీ ప్రభుత్వం చేసింది శూన్యమని అన్నారు. రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని అంతం చేసేలా బిజెపి వ్యవహరిస్తోందని, దీన్ని తిప్పికొట్టాల్సిన అవసరం ఉందని, సామ్రాజ్యవాద శక్తుల చేతిలో మగ్గుతున్న శ్రమకవర్గాన్ని రక్షించేది ఎర్ర జెండానేని అన్నారు. 139వ మేడే స్ఫూర్తితో ప్రజాస్వామ్య రక్షణ, కార్మిక హక్కులు, ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ కోసం కమ్యూనిస్టు పార్టీ నిర్వహించే పోరాటాల్లో ప్రజలు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాల్లో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, జిల్లా కార్యవర్గ సభ్యులు దుర్గరాసి వెంకటేశ్వర్లు, చంద్రగిరి శ్రీనివాసరావు, సలిగంటి శ్రీనివాస్, జిల్లా సమితి సభ్యులు వాసిరెడ్డి మురళి, కంచర్ల జమలయ్య, జి వీరాస్వామి, జి నగేష్, కందుల భాస్కర్, భూక్యా శ్రీనివాస్, రత్నకుమారి, పొలమూరి శ్రీనివాస్, దీటి లక్ష్మీపతి, బానోత్ గోవిందు, వంగ వెంకట్, అహీమ్, రమణమూర్తి, నిమ్మగడ్డ వెంకటేశ్వర్ రావు, మాచర్ల శ్రీనివాస్, పోరెడ్డి శ్రీనివాసరెడ్డి, ధర్మరాజు, యూసుఫ్, నేరెళ్ల శ్రీనివాస్, బోయిన విజయ్ కుమార్, లక్ష్మి, ధనలక్ష్మి, భాగ్యలక్ష్మి, షాహీన్, బత్తుల సత్యనారాయణ, నేరెళ్ల రమేష్, ఆరెల్లి కృష్ణ, అబ్బులు, జహీర్, విజయలక్ష్మి, సప్పిడి కోటేశ్వరరావు, షమీమ్ తదితరులు పాల్గొన్నారు.

## చిందిన నెత్తుటి చుక్కల సాక్షిగా హక్కులు సాధించుకోవాలి

- శ్రామికవర్గానికి అండ ఎర్రజెండానే
- కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నల్లచట్టాలు రద్దు చేయాలి
- రావులపల్లి రవికుమార్ - ఘనంగా మే డే వేడుకలు
-రెపరెపలాడిని అరుణ వతాకాలు

భద్రాచలం టౌన్, మే 1, ప్రజాజ్యోతి : చిందిన నెత్తుటి చుక్కల సాక్షిగా శ్రామిక హక్కులు సాధించుకోవాలని, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నల్లచట్టాలను భేషరతుగా వెనక్కు




తీసుకోవాలని, శ్రామికవర్గానికి ఏకైక అండ ఎర్రజెండా మాత్రమే అని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రావులపల్లి రవికుమార్ అన్నారు. మే డేని పురస్కరించుకుని గురువారం భద్రాచలంలో ఎర్రజెండాలు రెపరెపలాడాయి. ఆయా కేంద్రాల్లోని సిపిఐ, ఏఐటియూసి జెండాలను ఎగురవేశారు. సిపిఐ డివిజన్ కార్యాలయం ఎదుటు, కారు స్టాండ్, బస్టాండ్ అవుట్ గేట్ ఆటో స్టాండ్ రావులపల్లి రవికుమార్ ఎర్రజెండా ఎగురవేశారు. పట్టణ సమితి ఆధ్వర్యంలో సీనియర్ నాయకులు మీసాల భాస్కర్ రావు, ఇండస్ట్రీయల్ ఏరియాలో వాతాడి దుర్గారావు, జగదీష్ కాలనీలో గుంజా రామారావు, లంబాడీ కాలనీలో ఏను సిపిఐ, ఏఐటియూసి ఎర్రజెండాలు ఎగురవేశారు. ఈ సందర్భంగా రావులపల్లి రవికుమార్ మాట్లాడుతూ కార్మికుల తమ హక్కులు సాధించుకునేందుకు చికాగోలో మే 1వ తేదిన చేసిన భారీ ర్యాలీలో అనేక మంది ప్రాణాలు కోల్పోయారని, ఆ నాడు చిందిన నెత్తుటి ధారలలో తడిసిన ఎర్ర గుడ్డలే ఈ ఎర్ర జెండా అని అన్నారు. పోరాటాల ద్వారానే హక్కులు సాధించుకోవచ్చని చెప్పారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పోరాడి సాధించుకున్న కార్మికుల హక్కులను కాలరాసి నాలుగు నల్లచట్టాలను తెచ్చిందని, వాటిని వెనక్కు తీసుకోవాలని అన్నారు. కార్మికులు, కర్షకులకు, అన్ని వర్గాల ప్రజలకు ఎర్రజెండానే అండ అని ఆ జెండా ద్వారానే ప్రజా స్వామ్యం పరిడమిల్లుతుందని తెలిపారు. కేంద్రంలోని మోడి సర్కార్ కార్మికులపై కత్తికట్టి ఇష్టాను సారంగా వ్యవహరిస్తోందని, ప్రభుత్వ సంస్థలను కార్పోరేట్ శక్తులకు ధారాదత్తం చేస్తూ దేశ విలువైన



సంపదను కారుచౌకగా కట్టబెట్టే కుట్రలు సాగుతున్నాయని మండిపడ్డారు. మన హక్కుల సాధన కోసం చికాగో స్ఫూర్తితో ముందుకు సాగుదామని, సామ్యాజ్యవాధ శక్తుల చేతుల్లో మగ్గుతున్న శ్రామిక వర్గాన్ని రక్షించుకునేందుకు ఎర్రజెండాలను మరింత ఎరుపెక్కిద్దామని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ టౌన్ కన్వీనర్ మారెడ్డి శివాజీ, ఏఐటియూసి కన్వీనర్ కంబంమెట్టు శ్రీనివాస్, మహిళా సమాఖ్య కన్వీనర్ బేరు వరలక్ష్మీ, ఎస్విఎస్ నాయుడు, భద్రాద్రి వెంకటేశ్వరరావు, కరెడ్ల సురేష్ నాయుడు, త్రిమూర్తులు, మహేష్, కొండబాబు, కిలిమి ఎల్లారెడ్డి, కుమారి, వెంకటమ్మ, వెంకన్నతో పాటు కారు, ఆటో స్టాండ్ కార్మికులు, ఏరియా ఆస్పత్రి శానిటేషన్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక హక్కుల కై సమైక్యంగా పోరాడుదాం

మే డే సందర్భంగా రంగారెడ్డి పిలుపు

భద్రాచలం టౌన్, మే 1 ప్రజాజ్యోతి: కార్మిక హక్కులకు సమైక్యంగా పోరాడుదామని భద్రాచలం అశోక్ నగర్ కాలనీలో గల సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ కార్యాలయంలో మే డే ఉత్సవాల్లో భాగంగా మాస్ లైన్ పార్టీ రాష్ట్ర నాయకులు కె. రంగారెడ్డి అన్నారు.



ముందుగా పార్టీ కార్యాలయం నందు మే డే సందర్భంగా జెండా ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారం చేపట్టాక కార్మిక వ్యతిరేక ఫాసిస్ట్ విధానాన్ని అనుసరిస్తుందని ఆయన అన్నారు. ఎన్నో సంవత్సరాలుగా పోరాడి సాధించుకున్న 39 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్ పేరిట తీసుకువచ్చి పని భారం పెంచిందని, జీతాలు తగ్గించిందని సంఘం పెట్టుకునే హక్కు సమ్మె చేసే హక్కు లేకుండా చేస్తున్నారని రంగారెడ్డి విమర్శించారు ఇట్టి వివాదాలను కార్మిక వర్గం సమైక్యంగా తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. అలాగే రాష్ట్రంలో అనేక సమస్యలపై వాగ్దానాలు చేసి అధికారం చేపట్టిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం వాటి అమలు సరిగ్గా పట్టించుకోవడం లేదని వాగ్దానాలు అని అమలు చేయాలని,వాటి అమలు కోసం పోరాటం చేయాలని రంగారెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకురాలు కే కల్పన, డివిజన్ నాయకుడు మునిగేలా శివ ప్రశాంత్, దాసరి సాయి, భాస్కర్, సుక్కన్న, సుజాత శారద ,బుజ్జక్క, మహేశ్వరి, సత్యవతి చారి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల హక్కులు సాధించడంలో ఏఐటియుసి పాత్ర మరువలేనిది: భూక్యా నరసింహ

4 లేబర్ కోడ్ లను రద్దు చేయాలి. గుండేపంగు మల్లేష్

సమాజ పురోగతి, సంపద సృష్టిలో కార్మికుల పాత్ర కీలకం. సంగబత్తుల. ఉపేందర్ రెడ్డి

కూసుమంచి మే 01 ప్రజా జ్యోతి: 139 వ మేడే సందర్భంగా గురువారం కూసుమంచి మండల పరిధిలోని,




గైగోళ్ళపల్లి, లాల్ సింగ్ తండా, తుమ్మల తండా గ్రామాలలో సీపీఐ, ఏఐటీయూసీ మండల శాఖల ఆధ్వర్యంలో, మేడే వేడుకలను ఘనంగా నిర్వహించారు. తొలుత మూడు గ్రామాలలో సీపీఐ, ఏఐటియుసి నాయకులు ఎర్రజెండాలను ఎగురవేసి, గ్రామంలో ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా సీపీఐ మండల కార్యదర్శి భూక్యా నరసింహ మాట్లాడుతూ భారతదేశంలో 1920 వ సంవత్సరంలో పార్టీ ఆవిర్భావానికి ముందే కార్మిక వర్గ హక్కుల కోసం, శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా అనేక చారిత్రాత్మక పోరాటాలను ఏఐటీయూసీ నిర్వహించిందని అన్నారు. అనంతరం ఏఐటియుసి జిల్లా సహాయ కార్యదర్శి గుండేపంగు మల్లేష్ మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత 44 కార్మిక చట్టాలను నిర్వీర్యం చేసి నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువచ్చి కార్మికుల హక్కులను హరిస్తుందని ఆరోపించారు. వెంటనే నాలుగు నల్ల చట్టాలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. అఖిలపక్ష కార్మిక



సంఘాల ఆధ్వర్యంలో ఈనెల 20వ తేదీన దేశవ్యాప్తంగా జరగబోయే సమ్మెలో కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. సీపీఐ మండల కమిటీ సభ్యులు సంగబత్తుల ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ సమాజ పురోగతి, సంపద సృష్టిలో కార్మికుల కీలకపాత్ర వహిస్తున్నారని, కానీ కేంద్రంలో ఉన్న ప్రభుత్వం కార్మికులను చిన్నచూపు చూస్తుందని, 138 సంవత్సరాలుగా కార్మిక చట్టాలను ఏఐటియుసి కాపాడుకుంటూ వస్తుందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల సహాయ కార్యదర్శి జిల్లా లింగయ్య, శాఖా కార్యదర్శి తేలు పిచ్చయ్య, నాయకులు పాండు రంగా చారి, అల్లి వెంకటేశ్వర్లు, తురక వీరయ్య, అల్లి లింగయ్య, పెద్ద లింగయ్య, అంజయ్య, జిల్లా నాగరాజు, చెరుకుపల్లి మల్సూర్, జిల్లా శంకర్, గుండేపాంగు వెంకన్న, జిల్లా లచ్చయ్య, జిల్లా గురవయ్య, కుమ్మరికుంట్ల ఉపేందర్, కోరట్ల సత్యం, భూక్యా సురేష్, తెలంగాణ గిరిజన సంఘం మండల కార్యదర్శి వీరన్న నాయక్, సీపీఎం గ్రామ శాఖ కార్యదర్శి గూడెపు మధు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కృష్ణ ప్రసాద్ స్కూల్ విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత

**విద్యార్థులను అభినందించిన స్కూల్ చైర్ పర్సన్ నిష్ఠాశర్మ**

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి: స్థానిక పదో తరగతి పరీక్ష ఫలితాల్లో వందశాతం ఉత్తీర్ణత సాధించిన శ్రీ




కృష్ణ ప్రసాద్ మెమోరియల్ పోలీస్ సంక్షేమ ఉన్నత పాఠశాల విద్యార్థులను స్కూల్ చైర్ పర్సన్ నిష్టాశర్మ అభినందించారు. విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణంలో స్కూల్ ప్రిన్సిపల్ శ్రీనివాస్ రాజు, ఉపాధ్యాయులు దిక్సూచి పాత్ర పోషించారని అన్నారు. పదవ తరగతి పరీక్షలలో మొత్తం 54 మంది హజరు కాగా 51 మంది విద్యార్థులు ఫస్ట్ క్లాస్ లో ఉత్తీర్ణత సాధించారని, ముగ్గురు ద్వితీయ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. ఉపాధ్యాయులు బాధ్యతగా తీసుకొని మార్గనిర్దేశనం చేయడంతో వందశాతం ఉత్తీర్ణత సాధించారని కొనియాడారు. ఈ విజయాన్ని సాధించిన ప్రతి విద్యార్థి భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని, నిరంతరం చదువులో కొత్త నైపుణ్యాలను అభ్యసిస్తూ, వ్యక్తిత్వ వికాసాన్ని సాధిస్తూ, సమాజానికి ఆదర్శంగా నిలవాలని అన్నారు. విద్యార్థులు తమ లక్ష్యాలను గుర్తించుకొని, వాటిని సాధించేందుకు గట్టి పట్టుదలతో ముందుకు సాగాలని అకాంక్షించారు. కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ శ్రీనివాస్ రాజు పాల్గొన్నారు.

## రోటరీ నగర్ లో మామిడి పండ్ల రైతు బజార్

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

ఖమ్మం జిల్లా, పట్టణవాసులకు కార్బైడ్ రహిత మామిడి పండ్లను అందుబాటులో ఉంచడానికి ఖమ్మం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు, ఉద్యాన శాఖ మరియు మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో రోటరీ నగర్ నందు మామిడి రైతు బజార్ ను ఏర్పాటు చేయడం జరిగింది. మామిడి రైతు బజార్లో ఉత్సాహవంతులైన ఆదర్శ రైతులు అందరికీ ఆరోగ్యాన్ని ఇచ్చే కార్బైడ్ రహిత మామిడి అనగా సహజ



సిద్ధంగా రైపనింగ్ చాంబర్లో మాగించిన పండ్లను విక్రయించడానికి అందుబాటులో ఉంచారు. గురువారం మామిడి మార్కెట్ లో బంగినపల్లి, హిమాయత్, చిన్న రసాలు, పంచదార రసాలు, ముంత మామిడి రకాలు, పచ్చడి కాయలు అందుబాటులో ఉన్నవి. ప్రతి రోజు ఉద్యాన అధికారుల పర్యవేక్షణ లో నిర్వహించబడుతుంది. కనుక ప్రజలు వీధి వ్యాపారుల ప్రాంగణం, రోటరీ నగర్ నందు ఏర్పాటు చేసిన మామిడి రైతు బజార్లో కార్బైడ్ రహిత మామిడి పండ్లు కొనుగోలు చేయగలరని జిల్లా ఉద్యాన అధికారి ఎం.వి.మధుసూదన్ తెలిపారు.



# దళారులను నమ్మి రైతులు మోసపోవద్దు

- ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే రైతుకు మద్దతు ధర
- కొనుగోలు చేసిన ధాన్యాన్ని 24 గంటల్లోపే మిల్లులకు తరలించండి
- జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్

మల్లాపూర్ మే01, ప్రజాజ్యోతి:
దళారులను నమ్మి రైతులు మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోని రైతులు దాన్యన్ని విక్రయించాలని జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ పేర్కొన్నారు. ఈ మేరకు మల్లాపూర్ మండలంలోని రాఘవపేట గ్రామంలో సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతులు మద్దతు ధర పొందాలంటే ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించాలని కోరారు. కొనుగోలు కేంద్రాల నిర్వహకులు రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని ధాన్యం





కొనుగోలు ప్రక్రియ సాఫీగా సాగేలా అధికారులు ప్రతిరోజు పర్యవేక్షణ చేయాలని సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఎలాంటి అవకతవకలు జరగకుండా చూడాలని సీరియల్ రిజిస్టర్ ప్రకారం ధాన్య మ్యాచింగ్ చేయాలని సిబ్బందిని ఆదేశించారు. నాణ్యతా ప్రమాణాలకు లోబడిన ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు చేయాలన్నారు. కొనుగోలు చేసిన ప్రతి ధాన్యపు గింజను 24 గంటల లోపే మిల్లులకు తరలించాలని, అలాగే ట్యాబ్ డేటా ఎంట్రీ నమోదు,లారీ ట్రక్ షీట్, తప్పనిసరిగా ఎంట్రీ చేయాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో తప్పనిసరిగా ప్యాడి క్లీనర్ ఉంచాలని,రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని, నీటి సదుపాయం, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని సూచించారు. ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని హమాలీలు ఉదయం,సాయంత్రం సమయంలోనే పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మెట్పల్లి ఆర్డీవో శ్రీనివాస్ డిఆర్డిఓ రఘువరన్ మండల తహసిల్దార్ వీర్ సింగ్,డిప్యూటీ తహసిల్దార్ శ్రీనివాస్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ కార్మికుల సేవలను ప్రభుత్వం గుర్తించాలి

**విద్యుత్ కార్మికులను సన్మానించిన మిట్టపల్లి ప్రవీణ్ కుమార్**

సుల్తానాబాద్ మే 1 (ప్రజా జ్యోతి)
విద్యుత్ కార్మికుల సమస్యలను ప్రభుత్వం గుర్తించాలని మిట్టపల్లి ప్రవీణ్ కుమార్ అన్నారు అంతర్జాతీయ కార్మికుల దినోత్సవం సందర్భంగా సుల్తానాబాద్ మున్సిపాలిటీ






లోని విద్యుత్ కార్మికులు కాంపెల్లి సుధాకర్ లైన్ ఇన్స్పెక్టర్,కొంగుల లక్ష్మణ్ లైన్మెన్,కొలడినేష్ అసిస్టెంట్ లైన్మెన్,ఒడ్నాల రమేష్ ,నాంపల్లి సదానందం లను మిట్టపల్లి ప్రవీణ్ గనంగా సన్మానించి బహుమతి అందజేశారు, విద్యుత్ కార్మికులు ఉండే ఫ్యూజ్ ఆఫ్ కాల్ ఆఫీస్ సందర్శించిన మిట్టపల్లి ప్రవీణ్ అక్కడి రేకుల షెడ్ లోని వేడిని చూసి చెలించి వెంటనే సీలింగ్ ఫ్యాన్ ఫిట్ చేయించినారు. ఈ సందర్భంగా మిట్టపల్లి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ విద్యుత్ అంతరాయం కలగకుండా రాత్రి పగలు అనే తేడా లేకుండా సరఫరాకు కృషి చేస్తున్న విద్యుత్ శాఖ సిబ్బందికి ప్రభుత్వం మెరుగైన సదుపాయాలను అందజేయాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఇరికిల్ల శ్రీనివాస్,సర్వర్ పాషా పాల్గొన్నారు.

## వివాహ వేడుకకు హాజరైన చల్మెడ

కోనరావుపేట, మే2(ప్రజా జ్యోతి):
మండల కేంద్రంలోని నిమ్మపల్లి గ్రామానికి చెందిన తుమ్మల మహేశ్-సరోజన గారి కుమార్తె శృతి వివాహం స్వామితో గురువారం జరగగా ఈ వేడుకకు బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. వారి వెంట సింగిల్ విండో ఛైర్మన్ బండ నర్సయ్య, రామ్మోహన్ రావు, రాఘవరెడ్డి, చంద్రయ్య గౌడ్, కదిరే శ్రీనివాస్, ప్రతాప రెడ్డి, బిట్ల బాబు, తిరుపతి, ప్రవీణ్, రాములు నాయక్, శివతేజ తదితరులు ఉన్నారు.

## తెలుగులో రాసిన వారికి మార్కులెలా కేటాయించారు

మొదటిపేజీ తరువాయి..




గురువారం మరోమారు హైకోర్టు విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా న్యాయమూర్తి జస్టిస్ నామవరపు నాగేశ్వరరావు మాట్లాడుతూ.. తమిళనాడులో ప్రజలకు ఎన్ని భాషలు వచ్చినా తమిళంలోనే మాట్లాడతారని, ఇక్కడమాత్రం ఆంగ్లంలో మాట్లాడిన వారికే ఎక్కువ మర్యాద ఇస్తారని అన్నారు. 'ఇది నా స్వీయ అనుభవం కూడా. తెలుగులో గ్రూప్-1 పరీక్ష రాసిన వారికి తక్కువ మార్కులు వచ్చాయన్నది ప్రధాన ఆరోపణ. దీనికి కారణమేమిటో స్పష్టత ఇవ్వాలన్నారు. మెయిన్స్ మూల్యాంకనంలో అనుసరించే ప్రాతిపదిక, మార్కుల కేటాయింపు విధానంపై వివరణ ఇవ్వాలని టీ-జీపీఎస్సీని ఆదేశించారు. టీజీపీఎస్సీ నిర్వహించిన గ్రూప్-1 మెయిన్స్ పరీక్షల్లో అవకతవకలు చోటు చేసుకున్నాయంటూ పలువురు అభ్యర్థులు దాఖలుచేసిన పిటిషన్లపై గురువారం హైకోర్టు మరోసారి విచారణ చేపట్టింది. మెయిన్స్ మూల్యాంకనంలో అక్రమాలు చోటు చేసుకున్నాయంటూ పిటిషనర్ల తరపు న్యాయవాది వాదించారు. పరీక్షా కేంద్రాల కేటాయింపులోనూ నిబంధనలు పాటించలేదని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. మరోసారి మూల్యాంకనం చేసేలా టీజీపీఎస్సీని ఆదేశించాలని కోర్టుకు విజ్ఞప్తి చేశారు. టీ-జీపీఎస్సీ తరపు న్యాయవాది తన వాదనలు వినిపిస్తూ.. కొంతమంది అభ్యర్థులు మెయిన్స్ ఫలితాలపై అపోహపడుతున్నారని కోర్టుకు తెలిపారు. నిపుణుల పర్యవేక్షణలోనే మూల్యాంకనం జరిగిందని వివరించారు.

# కార్మికులకు అండ ఐఎన్ టీ యుసి జెండా

- కార్మికుల సంక్షేమానికి ఐఎన్ టియుసి కృషి చేస్తుంది
- పిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి
- ఐఎన్ టి యుసి ప్రాంతీయ అధ్యక్షులు పార సీతయ్య
- ప్రపంచ కార్మికుల దినోత్సవం మేడే కు కదం తొక్కిన ఐఎన్ టీ యుసి కార్మిక సంఘాలు
- వేలాది మందితో కోదాడ పట్టణంలో ఐ ఎన్ టి యు సి జెండాలతో భారీ ర్యాలీ
- ఐఎన్ టీ యుసి కోదాడ ప్రాంతీయ అధ్యక్షులు పార సీతయ్య ఆధ్వర్యంలో ఘనంగా మేడే

కోదాడ టౌన్, మే 01 (ప్రజా జ్యోతి):
కార్మికులకు అండ ఐ ఎన్ టి యు సి జండా అని టీపీసీసీ డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి,ఐ ఎన్ టి యు సి కోదాడ ప్రాంతీయ అధ్యక్షులు మాజీ సర్పంచ్ పార సీతయ్య అన్నారు. గురువారం కోదాడ పట్టణంలో వేలాదిమంది కార్మికులతో ఐఎన్ టీయూసీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ ని హుజూర్నగర్ రోడ్డులో జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం కోదాడ పబ్లిక్ క్లబ్ ఆడిటోరియంలో నిర్వహించిన భారీ మహాసభలో పారా సీతయ్య ముఖ్యఅతిథిగా పాల్గొని




మాట్లాడారు. కార్మికుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. కార్మికులకు ప్రమాద బీమా సౌకర్యం పని గంటలు శ్రమకు తగిన వేతనం ఐ ఎన్ టి యు సి కృషితో అమలు చేసిందన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక హక్కులను కాలరాస్తుందని కార్మికులు ఐక్యంగా ఉండి ఐఎన్ టియు సి నాయకత్వంలో పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి ల సహకారంతో కోదాడ డివిజన్ లో ఐ ఎన్ టి యు సి అనుబంద కార్మిక యూనియన్లకు కార్యాలయ భవనాలతో పాటు, సంక్షేమ పథకాలన్నీ వర్తింప చేస్తామన్నారు. కాగా పట్టణంలో ఐ ఎన్ టి యు సి జండాలతో వందలాది మంది కార్మికులతో నిర్వహించిన ర్యాలీ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో




కాంగ్రెస్ పార్టీ నాయకులు చింతలపాటి శ్రీనివాసరావు, ఈదుల కృష్ణయ్య, వంటి పులి వెంకటేష్, లారీ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు రామినేని శ్రీనివాసరావు , పాలూరి సత్యనారాయణ, సైదా నాయక్, గరినే శ్రీధర్, షఫీ, బచ్చు అశోక్, పంది తిరపయ్య, బాజన్ ఐఎన్టియూసీ నాయకులు శ్రీను, మిల్లు డ్రైవర్ లు, పెయింటర్లు, బైక్ మెకానిక్ లు , గుమస్తా లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ కార్మికులారా ఏకంకండి

**సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ మండల కార్యదర్శి వై ప్రకాష్.**

కారేపల్లి, మే 1, ప్రజా జ్యోతి:
సింగరేణి మండలంలో ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో గురువారం139 వ మే డే సందర్భంగా కారేపల్లి, పేరుపల్లి, మాదారం గ్రామపంచాయతీ గ్రామాలలో ఘనంగా మేడే జెండాలను ఎగురవేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి వై. ప్రకాష్, కోయిల శ్రీనివాస్, ఐ ఎఫ్ టి యు నాయకులు ఎర్రయ్య మాట్లాడుతూ 1886 లో అమెరికా దేశంలోని చికాగో నగరంలో వేలాదిమంది కార్మికులు 8 గంటల పని దినాలు ఉద్యోగ భద్రతకై పెట్టుబడిదారీ వర్గం మీద తిరుగుబాటు చేసి ఆరుగురు కార్మికులు మూతి చెందారు. ఏడుగురు ఉరిశిక్షలకు గురి అయ్యినారు. ఫాసిస్టు పోలీస్ ప్రభుత్వం జరిపిన కాల్పుల్లో వేలాదిమంది గాయాలపాలై చరిత్రకెక్కిన సందర్భంగా అంతర్జాతీయ శ్రామిక వర్గ దినోత్సవం గా మేడేను ప్రకటించింది. నాటి అమరత్వం పోరాటాల సందర్భంగా భారత కార్మిక వర్గం 8 గంటల పరిధినాలను ఉద్యోగ భద్రతను హక్కులను చట్టాలను కార్మిక వర్గంసాధించుకుంది. ఎన్నో త్యాగాలతో సాధించుకున్న వివిధ కార్మిక రైతాంగ చట్టాలను మతోన్మాద బిజెపి మోడీ ప్రభుత్వం 44 కోడులుగా ఉన్న కార్మిక చట్టాలను నాలుగు కోడులుగా మార్చి 8 గంటల పని దినాలను మార్చి 12 గంటల పని దినాల అమలుకు పూనుకున్నది, దేశంలో ఉన్న ప్రభుత్వ రంగ




పరిశ్రమలను ప్రైవేటు వ్యక్తులకు సంస్థలకు బహుళజాతి కంపెనీలకు భూములతో సహా ఆదాని అంబానీలకు తాకట్టు పెట్టింది. నిరుద్యోగాన్ని పేదరికాన్ని పెంచి పోషిస్తుందని కనీస వేతన చట్టాన్ని కూడా అమలు చేయడం లేదు గతంలో సాధించుకున్న వన్ ఆఫ్ సెవెంటీ, వీసా 2006 అటవీ హక్కుల చట్టాలను అమలు చేయకపోగా 2022 నూతన అటవీ సంరక్షణ నియమావళి చట్టాన్ని తీసుకువచ్చి పై వాటి రద్దుకు పూనుకుంది. ఢిల్లీ రైతాంగానికి ఇచ్చిన హామీలను మూడు నల్ల చట్టాలను నాలుగు లేబర్ కోడలు రద్దు చేస్తానని ఇచ్చిన హామీలను అమలు చేయకపోగా తిరిగి వాటి అమలుకు పూనుకున్నది. దేశంలో రాష్ట్రంలో మతోన్మాదాన్ని పెంచి పోషిస్తూ కవులు కళాకారులు అభ్యుదయవాదులపై ముస్లిం మైనార్టీ క్రిస్టియన్ లపై దాడులకు హత్యలకు పూనుకొని ప్రశ్నించే గొంతులను నొక్కువేస్తుంది. ఆపరేషన్ కఘార్ పేరుతో మధ్య భారతదేశంలో ఛత్తీస్గఢ్ తెలంగాణ సరిహద్దు కర్రెగుట్ట ప్రాంతంలో 20 లక్షల లక్షల పోలీస్ బలగాలను దింపి వందలాదిమంది అమాయక ఆదివాసి గిరిజన పేద ప్రజలపై గ్రామాలపై దాడులు హత్యాకాండను నిర్బంధాలను కొనసాగిస్తున్నది. నక్సలిజం 2006 వరకు నిర్మూలన పేరుతో అమిత్ షా మోడీ 500 మంది అమాయకులను ఆదివాసులను బలి తీసుకున్నది ఎన్కౌంటర్లను కొనసాగిస్తున్న వీటన్నిటికీ వ్యతిరేకంగా అన్ని వర్గాల ప్రజలు ఈ చర్యలను ఖండించి ఐక్యమై సాధించుకున్న హక్కులకై మేడే స్ఫూర్తితో ముందు బాగాన నిలబడి పోరాటాలలో భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఐ ఎఫ్ టి యు మండల నాయకులు కంచర్ల శ్రీనివాస్ రెడ్డి, అలెన్ గురవయ్య, కావేటి నాగేశ్వరరావు, వై. జానకి, కుర్ర శ్రీనివాస్, గడ్డం వెంకన్న, దానసరి రామ్మూర్తి, బైరుమల లక్ష్మయ్య, నాగేశ్వరరావు, నరసింహారావు, నరేష్, సతీష్, అలం చంద్రయ్య, సుగుణ, మంగమ్మ ,స్వరూప ,మల్క వెంకన్న ,హరీష్ ,పుల్లన్న, పాయం శ్రీను, గణేష్ ,ఉపేందర్, బక్కులు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## రాజ్‌నాథ్‌తో అమెరికా రక్షణమంత్రి సంభాషణ

మొదటిపేజీ తరువాయి..

తనను తాను రక్షించుకునే హక్కుకు అమెరికా ఎప్పుడూ మద్దతు ఇస్తుందని కార్యదర్శి హెగ్సేత్ అన్నారు. ఉగ్రవాదంపై భారతదేశం చేస్తున్న పోరాటంలో అమెరికా ప్రభుత్వం యొక్క సంపూర్ణ మద్దతును ఆయన



పునరుద్ఘాటించారు. ఈ సందర్భంగా రాజ్ నాథ్ సింగ్.. పాకిస్థాన్ ఎంతో కాలంగా చేస్తున్న అకృత్యాలని పీట్ హెగ్సేత్ కు వివరించారు. పాకిస్తాన్ ఉగ్రవాద సంస్థలకు మద్దతు ఇవ్వడం, శిక్షణ ఇవ్వడం, నిధులు సమకూర్చే చరిత్రను కలిగి ఉందని రాజ్ నాథ్ వివరించారు. ప్రపంచ సమాజం ఇలాంటి దారుణమైన ఉగ్రవాద చర్యలను స్పష్టంగా, నిస్సందేహంగా ఖండించడం పిలుపునివ్వడం చాలా ముఖ్యమని ఆయన అన్నారు.

## భూభారతిపై విస్తృత అవగాహన

మొదటిపేజీ తరువాయి..


సదస్సులు పూర్తి చేశాం.. భూ సమస్యలపై ఇప్పటి వరకు 11, 630 దరఖాస్తులను స్వీకరించాం.. ఈ నెల 5వ తేది నుంచి జిల్లాకు ఒక మండలం చొప్పున 28 మండలాలలో భూ భారతిని అమలు చేస్తాం అన్నారు. మార్పుకు నాంది భూ భారతి పోర్టల్.. అయితే, 20 జిల్లాల్లో 45 సదస్సుల్లో స్వయంగా నేనే పాల్గొన్నాను అని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు.

**ప్రతికూల పరిస్థితులతో రెస్క్యూ ఆపరేషన్**

# నిలిపివేత

మొదటిపేజీ తరువాయి..

సత్వర చర్యలకు కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేస్తున్నాం.. పాలమూరు జిల్లా గత బీఆర్ఎస్ పాలనలో నిర్లక్ష్యానికి గురైందని ఆరోపించారు. టీఆర్ఎస్ హయాంలో కృష్ణా నది జలాల కేటాయింపులో పాలమూరు, నల్లగొండకు తీరని అన్యాయం జరిగింది అన్నారు. 819 టీ-ఎంసీల కృష్ణ జలాలను ఆంధ్రకు కేటాయిస్తుంటే.. కేసీఆర్ సర్కార్ చోద్యం చూసిందన్నారు. 299 టీఎంసీలు మాత్రమే తెలంగాణకు వాటా దక్కింది.. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం కోసం లక్ష కోట్ల ప్రజాధనం గోదావరి పాలు చేశారు.. పాలమూరు- రంగారెడ్డి ప్రాజెక్టు మరో రెండు ఏళ్లలో పూర్తి చేస్తామని ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు.



# కులగణనను ఏనాడూ పట్టించుకోని కాంగ్రెస్

మొదటిపేజీ తరువాయి..

జనగణనలో కులగణన చేర్చాలని సుష్మాస్వరాజ్ ఆనాటి ప్రధానికి లేఖ రాశారు. దేశంలో కులగణన జరిగితే బీసీలకు సామాజిక, ఆర్థిక ప్రయోజనాలు కలుగుతాయి. ఏ సామాజిక వర్గం వెనకబడి ఉందో గుర్తించవచ్చు. వెనకబడిన వర్గాల వారికి ప్రత్యేక పథకాలు రూపొందించేందుకు ఉపయోగ పడుతుంది. కులగణన నిర్ణయం తమ విజయంగా కాంగ్రెస్ పార్టీ గొప్పలు చెప్పుకొంటోంది. అలాంటప్పుడు కాంగ్రెస్ గత 60 ఏళ్లలో ఎందుకు చేయలేదు. ఇది రాహుల్ గాంధీ, రేవంత్‌రెడ్డికి భయపడి తీసుకున్న నిర్ణయం కాదు. సామాజిక న్యాయానికి భాజపా కట్టుబడి ఉన్నందున కులగణన నిర్ణయం తీసుకున్నాం. కాంగ్రెస్‌లా.. ముస్లింలను బీసీల జనాభాలో చేర్చి మోసం చేయం. తెలంగాణ, కర్ణాటకలో కులగణనను కాంగ్రెస్ తూతూమంత్రంగా చేసింది. కాంగ్రెస్ ప్రభుత్వం చేసింది నిజమైన కులగణన కాదు' అని కిషన్‌రెడ్డి ఆరోపించారు. ప్రధాని మోడీ నేతృత్వంలో క్యాబినెట్ సమావేశంలో కీలక నిర్ణయం తీసుకుంది అని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. త్వరలో జరగబోయే జనగణనలో కులగణన చేపట్టాలని నిర్ణయం తీసుకున్నారు.. ప్రధానికి హృదయపూర్వక ధన్యవాదాలు.. దేశంలో సానుకూలమైన మార్పుకు, కులగణన.. చరిత్రాత్మకమైన కులగణన, చరిత్ర పుటల్లో నిలిచిపోనుంది అన్నారు. ప్రతిపక్ష పార్టీలు నాటకాలకు తెరలేపుతున్నారు.. కాంగ్రెస్ బీసీ రిజర్వేషన్లకు సంబంధించి, కుట్రలు కుతంత్రాలు చేస్తోందని ఆరోపించారు. అలాగే, ముస్లింలను తీసుకెళ్లి బీసీల్లో చేర్చడం దారుణం.. కాంగ్రెస్ అన్ని తప్పుడు నిర్ణయాలు చేసింది.. కాంగ్రెస్ ఎస్సీ, ఎస్టీ రాష్ట్రపతుల అభ్యర్థిత్వాలను వ్యతిరేకించింది అని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. మోడీ సర్కార్ ఎన్నో ఏళ్ల పెండింగ్ అంశం ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టుకు తమ వైఖరిని స్పష్టం చేశాక.. వర్గీకరణ అంశంపై కోర్టు కీలక తీర్పు ఇచ్చింది అని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. కనీస ఇంగిత జ్ఞానం లేకుండా మోడీని కులం పేరుతో దూషించిన చరిత్ర కాంగ్రెస్ పార్టీది అన్నారు. కాంగ్రెస్ మొదటి నుంచి బీసీల పట్ల మొసలి కన్నీరే కార్చింది.. 2018లో మోడీ ప్రధాని అయ్యాక బీసీ కమిషన్ కు రాజ్యాంగ బద్దంగా చట్టం చేశారు.. అన్ని వర్గాలకు న్యాయం చేయ్యాలని.. ఆర్థికంగా వెనకబడిన వర్గాల కోసం విప్లవాత్మక నిర్ణయం తీసుకుంది మోడీ ప్రభుత్వం అని కిషన్ రెడ్డి అన్నారు. కాగా, మహిళల సాధికారిత కోసం 35 శాతం రిజర్వేషన్లు కల్పించామని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. ముస్లిం




మహిళల కోసం ట్రిపుల్ తలాక్ రద్దు చేసి.. వాళ్లకు న్యాయం చేసింది మోడీ సర్కార్.. 1981 నుంచి 1931 వరకు కులగణన జరిగింది.. ఆ తర్వాత కులగణ జరక్కుండా కాంగ్రెస్ వ్యవహరించింది.. కులగణనకు కాంగ్రెస్ వ్యతిరేకం అని మండిపడ్డారు. మండలి కమిషన్ నివేదికను రాజీవ్ గాంధీ వ్యతిరేకించారు.. 2010లోనే సుష్మాస్వరాజ్ కులగణన అంశాన్ని లేవనెత్తారు.. సామాజికంగా అన్ని వర్గాలకు లబ్ధి జరగాలి అని డిమాండ్ చేశారు. బీజేపీ ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకున్నా.. దేశ హితం కోసమేనన్నారు. న్యాయ స్థానాలకు తీర్పుకు వ్యతిరేకంగా కాంగ్రెస్ వ్యవహరిస్తోంది.. మేం చేసే కులగణనలో మతం ప్రాతిపదికన ఏ మతాలను బీసీల్లో చేర్చేది లేదు అని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తేల్చి చెప్పారు.

## ఉగ్రవాదులను వెంటాడి వేటాడి పట్టుకుంటాం

మొదటిపేజీ తరువాయి..

షా స్పందించారు. కాశ్మీర్ ఉగ్రవాద చర్యకు గట్టి సమాధానం



ఇస్తున్నామని అన్నారు. ఉగ్రవాదులకు సీరియస్ వార్నింగ్ ఇచ్చారు. జమ్మూకాశ్మీర్, పహల్గామ్‌లోని బైసరన్ లోయలో చోటుచేసుకున్న ఉగ్రదాడిపై కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా తొలిసారి స్పందించారు. ఉగ్రవాదులకు



సీరియస్ వార్నింగ్ ఇచ్చారు. ఉగ్రవాదాన్ని అంతం చేస్తామని స్పష్టం చేశారు. ఉగ్రవాదాన్ని అంతం చేసేంత వరకు మా పోరాటం కొనసాగుతూనే ఉంటుంది. ఉగ్రవాదులకు సరైన సమాధానం చెప్పడం ఖాయం. ఉగ్రవాదులు ఎక్కడున్నా వెతికి పట్టు-కొని శిక్షిస్తాం. కాశ్మీర్ ఉగ్రవాద చర్యకు గట్టి సమాధానం ఇస్తున్నాం. దాడి చేసి విజయం సాధించామని అనుకుంటే అది పొరపాటే. ఇది మోదీ సర్కార్. మోదీ సర్కార్ ఎవరినీ వదిలి పెట్టదు. వెంటాడి వెంటాడి అంతం చేస్తుంది. పహల్గామ్‌లో అమాయకుల చావులకు కారణమైన ప్రతి ఒక్కరూ మూల్యం చెల్లించుకోవాల్సిందేనని అన్నారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industria
Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967